RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం




Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

సంపుటి : 13 || సంచిక : 50 || ఆదిలాబాద్ || ఆదివారం,జూన్ 22, 2025 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12



బాధ్యతలు స్వీకరించిన మంత్రి అడ్లూరి లక్ష్మన్

రాష్ట్ర సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖా మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అడ్లూరి లక్షణ్ కుమార్ కు శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్కమార్క

## విద్యుత్ రంగంలో తెలంగాణ దేశానికి

# దిక్సూచి కావాలి

- భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనేందుకు సిబ్బంది సిద్ధంగా ఉండాలి
- ప్రభుత్వం, విద్యుత్ సిబ్బంది ఒక ఆదర్శ కుటుంబం
- విద్యుత్ ఉద్యోగులు, పెన్షనర్లకు రెండు శాతం డీఏ పెంపు
- 71,417 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రయోజనం
- పెంచిన డిఏ ఈ సంవత్సరం జనవరి నుంచి అమల్లోకి
- డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు

హైదరాబాద్ : విద్యుత్ రంగంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి దిక్సూచిగా నిలవాలని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ ప్రణాళికలతో ముందుకు వెళుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన ప్రజాభవన్లో విద్యుత్ ఉద్యోగులకు డి ఎ ప్రకటించి ప్రసంగించారు. ఉద్యోగుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయం ఇందులో భాగంగా విద్యుత్ ఉద్యోగులు, పెన్షనర్లకు 1.944 శాతానికి DA నీ పెంచి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గొప్ప మనసుతో తీసుకున్న నిర్ణయం ఫలితంగా రాష్ట్రంలోని 71,417 ఇది ఉద్యోగులు, పెన్షనర్లకు



ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ పెంచిన డిఏ విద్యుత్ ఉద్యోగులు, పెన్షనర్ల తోపాటు ఆర్టిజన్స్ కు వర్తిస్తుందని అన్నారు. గతంలో 14.074% గా ఉన్న DA ను 16.018% శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. పెంచిన డిఏ ఈ సంవత్సరం జనవరి నుంచి అమల్లోకి వస్తుందని తెలిపారు. పెంచిన డీఏతో విద్యుత్ సంస్థపై ప్రతి నెల 11.193 కోట్ల రూపాయల భారం పడుతుందని తెలిపారు. అయినా ఉద్యోగుల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. మనిషి జీవించడానికి గాలి ఎంత అవసరమో పోటీ ప్రపంచంలో ప్రతి ఉత్పత్తికి విద్యుత్తు అనివార్యం అయ్యింది అన్నారు. గత ప్రభుత్వ కాలంలో 2023 మార్చిలో 15 వేల మెగావాట్ల పీక్ డిమాండ్ రాగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 2025 మార్చిలో 17,162 మెగావాట్ల పీక్ డిమాండ్ వచ్చింది, గత ప్రభుత్వ కాలంతో పోలిస్తే అదనంగా 2000 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ వచ్చింది. అయినప్పటికీ ప్రభుత్వం, విద్యుత్ ఉద్యోగులు ఓ కుటుంబం మాదిరిగా శ్రమించి విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా, నాణ్యమైన విద్యుత్ సరఫరాను చేశామని తెలిపారు. రాబోయే రోజుల్లో విద్యుత్ డిమాండ్ తీవ్రంగా పెరగనుంది రాష్ట్రంలో 2029-30 నాటికి 26,299 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఏర్పడనుంది, 2034-35 నాటికి 33, 773 మెగావాట్ల డిమాండ్ ఏర్పడుతుందని కేంద్ర ప్రభుత్వ సంస్థ నివేదిక ఇచ్చిందని వివరించారు. భవిష్యత్తు డిమాండ్ కు పెట్టిపు విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటినుంచే రాష్ట్ర ప్రభుత్వం అంచనాలు సిద్ధం చేసుకుని ముందుకు పోతుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత న్యూ గ్రీన్ ఎనర్జీ పాలసీ-2025 తీసుకువచ్చి 2029-30 నాటికి 20వేల మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని తెలిపారు.

భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనేందుకు సిబ్బంది సంసిద్ధంగా ఉండాలని, ప్రభుత్వం, విద్యుత్ ఉద్యోగులు ఒక ఆదర్శ కుటుంబం అని డిప్యూటీ సీఎం అభివర్ణించారు. కార్యక్రమంలో ట్రాన్స్కో సీఎండీ కృష్ణ భాస్కర్, పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు రత్నాకర్, ఎలక్ట్రికల్ ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు శివాజీ, 1104 యూనియన్ నేత సాయిబాబా, 327 యూనియన్ నాయకులు శ్రీధర్ , పవర్ డిప్లమా ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకుడు బేసిరెడ్డి, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ నాయకుడు శ్యామ్ మనోహర్, 1535 యూనియన్ నాయకులు వజీర్, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకుడు సత్యనారాయణ, TRVKS యూనియన్ నాయకులు కరెంటు రావుతదితరులు పాల్గొన్నారు.

## దశాబ్దకాలం భ్రష్టుపట్టిన రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన

### రాష్ట్రంలో ముగిసిన రెవెన్యూ సదస్సులు
### మూడు విడతల్లో 10వేల రెవెన్యూ సదస్సులు, 8.58 లక్షల దరఖాస్తులు స్వీకరణ



హైదరాబాద్: దశాబ్దకాలం పాటు బి.ఆర్.ఎస్ పాలనలో విధ్వంసమైన రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. స్వరాష్ట్రంలో ఏళ్ల తరబడి తెలంగాణ ప్రజానీకం ఎదుర్కొన్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న ఆశయంతో తీసుకువచ్చిన భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని రెవెన్యూ వ్యవస్థలో భూ భారతికి ముందు భూ భారతి తర్వాత స్పష్టమైన మార్పు కనిపిస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు ముగిసిన నేపథ్యంలో మంత్రి శనివారం అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆనాటి ప్రభుత్వం ఎంతో గొప్పగా 2020లో తీసుకువచ్చిన ఆర్వోఆర్ చట్టాన్ని తిరగరాసి పారదర్శక పాలనకు పెద్దపీట వేస్తూ రైతులు కష్టాలు తీర్చడమే ధ్యేయంగా భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామన్నారు. పదేళ్లలో రైతులు పడ్డ కష్టాలు బాధలు వారు ఏవిధమైన సమస్యలను ఎదుర్కొన్నారో చెప్పడానికి ఇటీవల నిర్వహించిన రెవెన్యూ సదస్సులే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనమన్నారు. మూడు దశల్లో దాదాపు 10లక్షలకు పైగా భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయన్నారు. ఏప్రిల్ 14న భూభారతి చట్టాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించుకోవడం జరిగిందని ఆరోజు నుంచే రెవెన్యూ వ్యవస్థలో నూతన శకం ప్రారంభమైందన్నారు. ఈ చట్టాన్ని దశల వారీగా అమలులోకి తీసుకురావడం జరిగిందని మొదటి దశలో ఏప్రిల్ 17 నుంచి 30వ తేదీ వరకు 4మండలాల్లో నిర్వహించిన 72 రెవెన్యూ సదస్సుల్లో 12వేల దరఖాస్తులు , తర్వాత రెండవ దశలో మే 5వ తేదీ నుంచి 28 మండలాల్లో నిర్వహించిన 414 సదస్సుల్లో 46 వేల దరఖాస్తులు రాగా సాదాబైనామాల అంశం మినహా సుమారు 60 శాతంపైగా సమస్యలకు పరిష్కారం చూపడం జరిగిందన్నారు. ఈనెల 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 561 మండలాల్లో 10,239 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించామని ఈ సదస్సుల్లో భూ సమస్యలకు సంబంధించి 8 లక్షల దరఖాస్తులు వచ్చాయని మొత్తంగా మూడు విడతల్లో 593 మండలాల్లో 10,725 రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, ఇందులో 8.58 లక్షల దరఖాస్తులు వచ్చాయని వివరించారు. అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 67వేలు, భద్రాద్రి కొత్తగూడెం 61వేలు, వరంగల్ 54 వేలు, జయశంకర్ భూపాలపల్లి 48వేలు, నల్గొండ 42 వేల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. రెవెన్యూ సదస్సులకు ముందురోజే ఆయా గ్రామాల్లో రైతులకు ఉచితంగా దరఖాస్తులను ఇవ్వడం జరిగిందని ఎమ్మార్వో ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని రెవెన్యూ అధికారులే ప్రజల వద్దకు వచ్చి ఎలాంటి రుసుము లేకుండా దరఖాస్తులను స్వీకరించారని తెలిపారు. స్వీకరించిన వాటికి రశీదులను అందజేయడం జరిగిందన్నారు. వచ్చిన దరఖాస్తుల్లో ఇప్పటివరకు 3.27 లక్షల దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేయడం జరిగిందని, మిగిలిన వాటిని కూడా త్వరితగతిన నమోదు చేయాలని అధికారులకు సూచించారు.

## ఆరోగ్యకరమైన జీవితానికి

# యోగా అసలైన సాధనం

- జీవన శైలిలో మార్పులతో సంతోషం రెట్టింపు
- అంతర్జాతీయ యోగా దినోత్సవంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ





హైదరాబాద్ : సమాజంలో ఆరోగ్యవంతమైన జీవనం గడిపేందుకు అనారోగ్యం బారిన పడకుండా ముందు జాగ్రత్తగా ఆరోగ్య జీవనశైలిని అలవర్చుకోవాలని గౌరవ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ తెలిపారు. శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గచ్చిబౌలిలోని బాలయోగి స్టేడియంలో ఆరోగ్యం కుటుంబ సంక్షేమ మరియు ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావులతో కలిసి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ యోగాకు నిత్యజీవితంలో ఉన్న ప్రాధాన్యతను ప్రతి ఒక్కరు గమనించాలని, ఆధ్యాత్మిక, శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో అద్భుతమైన సాధన యోగా అని అన్నారు.

యోగా అనేది శరీర వ్యాయమమే కాకుండా జీవన విధానంలో భాగమని, ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా యోగా చేసి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆనందంగా ఉండాలని గవర్నర్ అన్నారు.

రాష్ట్ర ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ మాట్లాడుతూ యోగా ప్రపంచానికి భారతదేశం ఇచ్చిన బహుమతి అని, “యోగా కేవలం వ్యాయామం కాదు, ఇది శరీరం, మనస్సు మరియు ఆత్మను ఏకం చేస్తుందని, ఆరోగ్య సమస్యలకు ఇది ఉత్తమ పరిష్కారం” అని అన్నారు. యోగా చేయడానికి దృఢ సంకల్పం మరియు మంచి గురువు అవసరమని, యోగ సాధన ద్వారా తమ ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవడం తోపాటు ప్రతి ఒక్కరు దినచర్యలో భాగంగా యోగాను అలవాటు చేసుకోవాలని అన్నారు.

విద్యార్థులలో యోగాభ్యాసం ద్వారా ఒత్తిడిని నివారిస్తుందని ఏకాగ్రతను పెంపొందిస్తుందని, ప్రతి పాఠశాలలో యోగా తరగతులు నిర్వహించాలని ఈ యోగ సాధన ద్వారా విద్యార్థులకు మానసిక స్పష్టత, శారీరక బలం మరియు ఏకాగ్రతను బలోపేతం చేయడానికి సహాయపడుతుందని ఆయన అన్నారు. యోగ ధ్యానం అనేది ఆరోగ్యంగా ఉండటానికి దోహదపడు సాధనమని ప్రపంచ సమాజానికి యోగా అనే గొప్ప వరాన్ని అందించిన మహర్షి పతాంజలి చిరస్మరణీయులను అన్నారు. క్రీడలు మరియు పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు యోగాను పరిచయం చేసిన గడ్డ మన దేశమని, యోగాను అన్ని దేశాలకు చాటి చెప్పి వైద్యులకు పని లేకుండా ఆరోగ్యవంతులను కాపాడే సాధనమని అన్నారు. ప్రతిరోజు యోగ చేయడం ద్వారా మానసిక ఉల్లాసంతోపాటు చురుకుగా పని చేస్తారని, అదేవిధంగా యోగ ఎలాంటి వ్యాధులనైన నయం చేసే సాధనమని అన్నారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ఎంతో ప్రాముఖ్యత అలవర్చుకోవాలని అన్నారు. జబ్బు వస్తే ఎంతో ఖర్చు పెడతారని దానికి ముందే ఆరోగ్యంగా ఉండడానికి యోగా లాంటి అలవాట్లను పాటించినట్లయితే అందరూ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి, ఆరోగ్యశాఖ సెక్రటరీ క్రిస్టినాజో చొంగత్, స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి, ఆయుష్ డైరెక్టర్ శ్రీకాంత్ బాబు, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్. వి. కర్ణన్, యువతి యువకులు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# గాంధేయ వాదానికి ప్రతీక..

- రాజ్యాంగ విలువలకు ప్రతిరూపం ఎన్.ఎస్ బోసు రాజు
- ఆత్మ కథ చైతన్య సాగర పుస్తక ఆవిష్కరణ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- గాంధేయ వాదానికి ప్రతీక..



హైదరాబాద్ : రాజ్యాంగ విలువలకు ప్రతిరూపం ఎన్.ఎస్ బోసు రాజు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కర్ణాటకలోని రాయచూర్ లో శనివారం బోస్ రాజు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.. ఆయన ఆత్మకథ చైతన్య సాగర పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. భారత జాతీయ కాంగ్రెస్ సిద్ధాంతాలను, విలువలకు కట్టుబడి బోసు రాజు జీవించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు తీసుకెళ్లడంలో బోసు రాజు ఎప్పుడు ముందుంటారని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. జిల్లా అధ్యక్ష స్థాయి నుంచి ఏఐసీసీ కార్యదర్శి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, మంత్రి స్థాయికి ఎదిగిన నాయకుడు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ విధానాలను పునికిపుచ్చుకున్న వ్యక్తి బోసు రాజు.. కాంగ్రెస్ పార్టీ విధానాలను విస్తరించేందుకు, పార్టీని బలోపేతం చేసేందుకు.. ఆయన జీవితం మొత్తం కష్టపడ్డారు. పార్టీ ఎక్కడ కష్టంలో ఉంటే అక్కడకు ఏఐసీసీ ఆదేశాలతో వెళ్లి పార్టీకోసం పనిచేసిన నిబద్ధతగల నాయకుడు అని చెప్పారు. తెలంగాణలో సైతం పార్టీ అధికారంలోకి రావడానికి ఎంతో కృషి చేశారని అన్నారు. ధైర్యంగా సంస్కరణల కోసం పోరాడటం, శాస్త్రీయ దృష్టికోణాన్ని ప్రోత్సహించటం, జాతీయ మరియు ప్రాథమిక విధులను పాటించటం ఇవన్నీ ఆయన వ్యక్తిత్వంలో నిత్యంగా ప్రతిఫలించాయి.తాను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా, ప్రచార కమిటీ చైర్మన్ గా, సీఎల్పీ నాయకుడిగా పనిచేసిన సమయంలో బోసురాజు ఏఐసీసీ కార్యదర్శిగా ఉన్నారని గత అనుభవాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుర్తు చేసుకున్నారు. తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి బోసు రాజు కృషి కీలకమైంది అన్నారు.

## ఫిజిక్స్ వాలా తో చేసుకున్న ఒప్పందాన్ని వెనక్కి తీసుకోవాలి

### – ప్రభుత్వమే నాణ్యమైన ఉచిత కోచింగ్ ఇప్పించాలి.

హైదరాబాద్: ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, మోడల్ స్కూల్ , కస్తూర్బా గాంధీ బాలికలు విద్యాసంస్థలలో విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా జెఈఈ, నీట్ , క్లాట్ కోచింగ్ ఇవ్వాలనీ నిర్ణయించటం హర్షించదగ్గ విషయం . కానీ ఈ కోచింగ్ ను కార్పోరేట్ ఎడ్యు టెక్ సంస్థ “ ఫిజిక్స్ వాలా” తో తెలంగాణ అచివర్స్ 2025 కోసం చేసిన ఒప్పందాన్ని వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వమే ఉచిత కోచింగ్ ను అందించే చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ ప్రభుత్వాన్ని కోరుతుంది. వ్యాపార దృక్పథంతో పనిచేస్తున్న “ఫిజిక్స్ వాలా” వంటి సంస్థలతో కాకుండా ప్రత్వమే ఉచితంగా నాణ్యమైన కోచింగ్ ఇప్పించాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ కోరుతుంది.

# సంపాదకీయం

## యుద్ధం.. దేశాధినేతల వైఫల్యాలకు అద్దం

యుద్ధాలు ఆగాలి, మనుషులు గెలవాలి, ప్రతి మరణం వెనుక ఒక కుటుంబం ఉంటుందన్న జ్ఞానం మన నేతలకు తెలియదా? యుద్ధోన్మాదం ఎన్నో ఆశలను ఆశయాలను చిదిమేస్తున్నా, యుద్ధం పరిష్కరించిన సమస్య లేదని తెలిసినా నిత్యం రెచ్చగొట్టడమే పనిగా పెట్టుకున్నారు దేశాధినేతలు. యుద్ధం ప్రభావాలు విస్తృతంగా వ్యాపించి ఉంటాయి, దీర్ఘకాలికంగా లేదా స్వల్పకాలికంగా ఉండవచ్చు. సైనికులు యుద్ధాన్ని పౌరుల కంటే భిన్నంగా అనుభవిస్తారు. యుద్ధ సమయాల్లో ఇద్దరూ బాధపడుతున్నప్పటికీ, ముఖ్యంగా మహిళలు, పిల్లలు దారుణాలకు గురవుతున్నారు.గత దశాబ్దంలో సాయుధ పోరాటాలలో మరణించిన వారిలో రెండు మిలియన్ల మంది వరకు పిల్లలే. యుద్ధాలు విస్తృతమైన భావోద్వేగ మానసిక ఒత్తిడిని సృష్టిస్తాయి. ప్రతి ప్రాణం వెనుక ఒక తల్లి ప్రసవ వేదన ఉంది. జూన్ 2025లో ఇరానియన్ అణు కేంద్రాలపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు, ఇరాన్ ప్రతీకార క్షిపణి దాడులతో తీవ్రతరం అయిన ఇరాన్- ఇజ్రాయెల్ యుద్ధం వినాశనానికి దారితీసింది. ఇరాన్‌లో 263 మంది పౌరులు, ఇజ్రాయెల్‌లో 24 మందితోసహా 657 మందికి పైగా మరణించారు. వేలాదిమంది గాయపడ్డారు, స్థానభ్రంశం చెందారు. జి7 శిఖరాగ్ర సమావేశంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో సహా శాంతి కోసం ప్రపంచవ్యాప్తంగా పిలుపునిచ్చినప్పటికీ సంఘర్షణ కొనసాగుతోంది. ఇరాన్-ఇజ్రాయెల్ వివాదం స్పష్టమైన కేస్ స్టడీగా ఉండటంతో, లోతైన అపనమ్మకం, సంకుచిత ప్రయోజనాలు, దేశీయ రాజకీయాలు, వ్యవస్థాగత వైఫల్యాలలో సమాధానం ఉంది. ఇజ్రాయెల్, ఇరాన్ అణు ఆశయాలను అస్తిత్వముప్పుగా భావిస్తోంది, నటాంజ్, ఫోర్డోలను లక్ష్యంగా చేసుకున్న 'ఆపరేషన్ రైజింగ్ లయన్' వంటి ముందస్తు దాడులను సమర్థిస్తోంది. ప్రతిగా ఇరాన్ ఈ దాడులను సార్వభౌమాధికార ఉల్లంఘనలుగా భావిస్తోంది.

టెల్ అవీవ్, హైఫా వంటి ఇజ్రాయెల్ నగరాలపై క్షిపణి దాడులను ప్రేరేపించింది. ఇరాన్ అణుబాంబును నిర్మిస్తున్నట్లు యుఎస్ నిఘా వర్గాలకు ఎటువంటి ఆధారాలు లభించలేదు. అయినప్పటికీ హిజ్బుల్లా వంటి ప్రాక్సీలకు ఇరాన్ మద్దతు ఇవ్వడం ద్వారా ఇజ్రాయెల్ భయాలు తీవ్రతను పెంచాయి. దశాబ్దాల శత్రుత్వంలో పాతుకుపోయిన ఈ పరస్పర చర్య రెండు వైపులా దౌత్యంపై సందేహాస్పదంగా ఉంది. ఎందుకంటే ప్రతి ఒక్కరూ రాయితీలను బలహీనతగా భావిస్తారు. కఠినమైన దేశీయవర్గాలు తరచుగా రాజకీయ లాభం కోసం యుద్ధాన్ని కొనసాగిస్తాయి. ఇజ్రాయెల్‌లో అవినీతి ఆరోపణలు, గాజాపై విమర్శలను ఎదుర్కొంటున్న ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహూ సంకీర్ణం, యుద్ధం ద్వారా ప్రజల మద్దతును కూడగట్టింది, దేశాన్ని ఏకంచేసింది. ఇరాన్‌లో కమాండర్ హొస్సేన్ సలామి వంటి నాయకుల హత్య జాతీయవాదులను, పాలన విమర్శకులను కూడా సార్వభౌమాధికారం చుట్టూ తిప్పింది. ఇజ్రాయెల్ దాడులకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మద్దతు ఇవ్వడం, శిఖరాగ్ర సమావేశం నుంచి ముందస్తుగా నిష్క్రమించడంతోపాటు, సమష్టి దౌత్యానికి పరిమిత నిబద్ధతను సూచించింది. యూరోపియన్ నాయకులు గల్ఫ్ మధ్యవర్తుల ద్వారా అణు చర్చలకోసం ఒత్తిడి చేశారు. కానీ అమెరికా పరపతి లేకుండా, వారి ప్రయత్నాలు విఫలమవుతాయి. ఇరాన్‌తో జతకట్టిన రష్యా, చైనా బలమైన జోక్యం కంటే తమ సొంత ప్రయోజనాలకు రష్యాకు ఉక్రెయిన్, చైనాకు చమురు ప్రాధాన్యత ఇస్తారు. ప్రధాన శక్తులు పొత్తులు వ్యూహాత్మక లక్ష్యాలను సమతుల్యం చేస్తున్నందున ఈ విచ్ఛిన్నం ఏకీకృత చర్యను బలహీనపరుస్తుంది. శాంతి ప్రోత్సాహకాల కంటే ఆర్థిక వ్యూహాత్మక ప్రయోజనాలు ఎక్కువగా ఉన్నప్పుడు యుద్ధాలు కొనసాగుతాయి. హోర్ముజ్ జలసంధిపై ఇరాన్ నియంత్రణ, దాని ఇంధన మౌలిక సదుపాయాలపై ఇజ్రాయెల్ దాడులు చమురు ధరలను పెంచాయి. ప్రపంచ మార్కెట్లను బెదిరించాయి. ఇజ్రాయెల్‌తో ఇరాన్ వ్యతిరేక అక్షంలో భాగమైన సౌదీ అరేబియా వంటి గల్ఫ్ దేశాలు వివాదం విస్తృతమైతే ప్రతీకార చర్యలను ఎదుర్కొంటాయి. ప్రధాని మోడీ నేతృత్వంలోని భారతదేశం ఈ సమతుల్య చర్యకు ఉదాహరణగా నిలుస్తుంది. చాబహార్ నౌకాశ్రయం ద్వారా ఇరాన్‌తో ఆర్థిక సంబంధాలను కాపాడుకుంటుంది. మోడీ తటస్థ వైఖరి -యుఎన్ / ఎస్‌సిఒ అమరికలను తప్పించుకుంటూ సంభాషణను కోరడం భారతదేశ ప్రయోజనాలను కాపాడటానికి లెక్కించిన ప్రయత్నాన్ని ప్రతిబింబిస్తుంది. కానీ అది ధైర్యమైన మధ్యవర్తిత్వాన్ని పరిమితం చేస్తుంది. దేశాలు స్వార్థానికి ప్రాధాన్యత ఇస్తాయి, యుద్ధాన్ని ఆపడానికి సమష్టి సంకల్పాన్ని తగ్గిస్తాయి. అంతర్జాతీయ సంస్థల వైఫల్యాలు స్పష్టంగా కనిపిస్తోంది. అంతర్జాతీయ యంత్రాంగాలు తరచుగా శాంతిని అమలు చేయడంలో విఫలమవుతున్నాయి. వీటోల ద్వారా అడ్డుకోబడిన ఐక్యరాజ్య భద్రతా మండలి, బైండింగ్ తీర్మానాలను ఆమోదించడానికి కష్టపడుతుండగా, అణుప్రదేశాలపై దాడులను ఐఎఇఎ ఖండించడం అమలులో లేదు. ఇరాన్‌ను ఖండిస్తూనే ఇజ్రాయెల్ ఆత్మరక్షణకు మద్దతు ఇవ్వడం - జి7 ప్రతిస్పందన దాని తటస్థత, క్షీణింపజేసే పక్షపాతాన్ని వెల్లడిస్తుంది. ఇరాన్‌లోని ఫరాబి హాస్పిటల్ ఇజ్రాయెల్‌లోని సోరోకా మెడికల్ సెంటర్‌పై దాడులు వంటి అంతర్జాతీయ చట్ట ఉల్లంఘనలు అదుపు లేకుండా పోతాయి. నిబంధనలు దెబ్బతీస్తాయి. పౌర రక్షణ పట్ల రెండు వైపులా నిర్లక్ష్యంగా కనిపిస్తుంది. మానవ స్వభావం సైద్ధాంతిక విభజనలో భాగంలో, యుద్ధం మానవ ధోరణి కారణంగా కొనసాగుతుంది.

దేశాధినేతలు సోషల్ మీడియా ధ్రువీకరించబడిన అభిప్రాయాలను ప్రతిబింబిస్తుంది. కొందరు ఇజ్రాయెల్ దాడులు వీరోచితంగా ప్రశంసించారు, మరికొందరు వాటిని ఖండించారు. ప్రచారం ద్వారా విస్తరించబడిన ఈ సరిదిద్దలేని భావజాలాలు రాజీని దూరం చేస్తాయి.

ఇరానియన్లు, ఇజ్రాయెలీయుల కోసం ప్రతిపాదించబడిన సాంస్కృతిక మార్పిడులు, ప్రత్యర్థులను మానవీకరించగలవు. కానీ పాతుకుపోయిన ద్వేషాలు అలాంటి ప్రయత్నాలను అడ్డుకుంటాయి. యుద్ధాన్ని ఆపడానికి ఈ అడ్డంకులను అత్యవసర, బహుముఖ చర్యల ద్వారా అధిగమించాలి. నిజమైన నిబద్ధతతో కూడిన శిఖరాగ్ర సమావేశాలు ఫలవంతమైన పరిష్కారం చూపగలవు. చర్చలు విశ్వాసాన్ని పెంచుతాయి. ఐక్యరాజ్యసమితి లేదా ఖతార్ నేతృత్వంలోని శిఖరాగ్ర సమావేశం పునరుద్ధరించగలదు. తక్షణమే మానవాళికోసం రెండు దేశాలు యుద్ధాన్ని ఆపాలి.

# మాటల మాంత్రికుడు పాత్రో



తెలుగు చిత్ర సీమ లో చెరగని సంతకం గణేష్ పాత్రో. సినిమాలను బట్టి, పాత్రలకు సమయోచితంగా, సందర్భాను సారంగా మాటలు రాయడంలో ఆయనకు ఆయనే సాటి. దర్శకుడి ఆలోచనలను అర్థం చేసుకుని, అందుకు అను గుణంగా సంభాషణలు రాయడం అన్నది మామూలు విషయం కాదు. అంత సులువు కానే కాదు. దర్శకుని మనోభావాలు ప్రతిబింబించేలా రచయిత సంభాషణలు రాస్తేనే సదరు సినిమా ప్రేక్షకుల ఆదరాన్ని చూర గొంటున్నదన్న మాట యదార్థం. కొందరు దర్శకులకు, కొందరు రచయితలతో కలిసి పనిచేయడం చాలా అనుకూలంగా ఉంటుంది. బహుశా, ఈ కారణంగానే చాలామంది రచయితలకు ఎక్కువ మంది దర్శకులతో పనిచేసే అవకాశం దొరకదు. కానీ, గణేష్ పాత్రోకు తన సినీ రంగ కలిసి చేసిన ప్రయాణంలో దర్శకులందరూ వైవిధ్యాన్ని కోరుకునే వారే. వెండితెర మీద తమదైన ముద్ర వేదుకున్న వారే. బాల చందర్ తో పాటు, సింగీతం శ్రీనివాసరావు, క్రాంతికుమార్ వంశీ, కోడి రామకృష్ణ, ఇంకా నేటితరం దర్శకుడు శ్రీకాంత్ అడ్డాల ఎవరి శైలి వాళ్ళది. తెలుగు వెండితెరపై ఎవరి ప్రత్యేకత వారిది. వారు కోరుకున్న విధంగా, వారి అభిరుచులకు అనుగుణంగా సంభాషణలు రాసి మెప్పించిన ఘనత మాత్రం గణేష్ పాత్రోదే. గణేష్ పాత్రో కథలు, నాటికలు సమకాలీన పరిస్థితులకి, మధ్య తరగతి కుటుంబాలలోని మనుషుల అంతరంగాలు, సంఘర్షణలకు ప్రతి బింబాలుగా నిలుస్తాయి. అందుకే దర్శకులు నిర్మాతలు ఆయన రచనలు ఇష్ట పడ్డారు. ప్రేక్షకులు ఆదరించారు. గణేష్ పాత్రో పేరు చెప్పగానే వెంటనే గుర్తుకు వచ్చే మరో పేరు కె. బాలచందర్. పందొమ్మిది వందల డెబ్భై, ఎనభై దశకాల్లో తెలుగు తెరమీద బాలచందర్, పాత్రో కాంబినేషన్ విజయాల పరంపర కొనసాగించు కుంది. బాలచందర్ దర్శకత్వంలో వచ్చిన ప్రతి చిత్రానికి తెలుగులో గణేష్‌పాత్రోనే సంభాషణలు రాశారు. బాల చందర్ తమిళ ఆలోచనలకు అచ్చ తెలుగు మాటలను అద్దిన రచయిత గణేష్ పాత్రో. అందుకే కాబోలు బాలు, స్వప్న, జానీ, సుహాసిని, బుచ్చిబాబు, విద్య, బేబీ.. ఈ పాత్రలేవీ కూడా పరభాషా దర్శకుడు సృష్టించినవన్న భావన కలగదు. సినిమాకు స్థానికత అద్దడంలో సంభాషణలది కీలక పాత్ర. బాలచందర్ దర్శకత్వం వహించిన మరో చరిత్ర, గుప్పెడు మనసు, ఆకలి రాజ్యం, రుద్ర వీణ, ఇది కథకాదు లాంటి పలు చిత్రాలు గణేష్ పాత్రోకు మంచి పేరు తెచ్చి పెట్టాయి. దర్శకుడు కే.బాల చందర్‌తో గణేష్‌పాత్రో అనుబంధం విడదీయ రానిది. అందుకేనేమో బాలచందర్ మరణించిన రెండు వారాలకు గణేష్ పాత్రో ఆయనను అనుసరించి వెళ్లడం గమనార్హం. సీనియర్ దర్శకుడు కోడి రామకృష్ణ, గణేష్ పాత్రోల కలయికలో 40 చిత్రాలు తెరకెక్కడం విశేషం. ముఖ్యంగా భార్గవ ఆర్ట్స్ పిక్చర్స్ అధినేత దివంగత ఎస్ గోపాల్ రెడ్డికి ఆస్థాన రచయితగా గణేష్ పాత్రో వ్యవహరించారు. అలాగే, ప్రముఖ దర్శకుడు క్రాంతికుమార్‌తో కలసి పలు చిత్రాలకు పనిచేశారు. గణేష్‌పాత్రో స్వాతి చిత్రానికి 1983లో, రుద్రవీణ చిత్రానికి గాను 1988లో ఉత్తమ నంది అవార్డులను అందుకున్నారు. మయూరి చిత్రానికి గాను ఉత్తమ స్క్రీన్ ప్లే రచయితగా నంది అవార్డును దక్కించు కున్నారు. 2009లో ఆయన అభిమానంగా ప్రేమించే అక్కినేని నాగేశ్వరరావు పురస్కారాన్ని, 2013లో మనసు కవి ఆత్రేయ బిరుదును అందుకున్నారు. గణేష్ పాత్రో విజయ నగరం జిల్లా పార్వతీ పురంలో 1945 జూన్ 22న ఆది లక్ష్మీనారాయణ పాత్రో, సూర్యకాంతం దంపతులకు జన్మించారు. గణేష్ పాత్రో తండ్రి, పార్వతీపురం దగ్గర ఒక చిన్న గ్రామానికి కరణంగా పనిచేసేవారు. గణేష్ ప్రాథమిక విద్య అక్కడే సాగింది. పార్వతీ పురంలో ఉన్నత చదువులు చదువుతూ, నాటకాలలో నటించడం ప్రారంభించారు. పాఠశాల పుస్తకాలతో పాటు సాహిత్యాన్ని కూడా చదవటం ప్రారంభించారు. పీ.యూ.సి పూర్తయిన తర్వాత పై చదువులకు ఆంధ్ర విశ్వ విద్యాలయంలో చేరారు. అక్కడ విశ్వ విద్యాలయ సాంస్కృతిక సంఘానికి జాయింట్ సెక్రటరీగా నాటకాలు వ్రాయటం, వాటిని రంగస్థలంపై ప్రదర్శించడం ప్రారంభించారు. చిన్నప్పటి నుంచే నాటకాలు రాయడం, నటనపై గణేశ్ పాత్రో ఆసక్తి పెంచుకున్నారు. 'పావలా', 'కొడుకు పుట్టాల', 'ఆలోచించండి' వంటి పలు నాటకాలతో రచయితగా ప్రాచుర్యం పొందారు. ఇందులో 'కొడుకు పుట్టాల' నాటకానికి అంతర్జాతీయ పురస్కారం లభిం చింది. ఈ నాటకం పలు భాషల్లో అనువాదం కావడంతో పాటు ఆకాశవాణి, దూరదర్శన్ లలో ప్రసారమై, పాత్రో కు గుర్తింపు తెచ్చాయి. 1970 ప్రాంతంలో రచన ప్రారంభించిన గణేష్ పాత్రో అయిదేళ్ళ కాలంలో ప్రథమ శ్రేణి నాటక కర్తగా పేరు తెచ్చుకున్నారు. రచనలు చాలా తక్కువే అయినా, వ్రాసిన ప్రతి నాటిక, నాటకము రంగస్థలం మీద రక్తి కట్టి రసజ్ఞుల మెప్పు పొందింది. కథా వస్తువును పరి గ్రహించడంలో, కథనంలో, పాత్ర చిత్రణలో, సన్నివేశాల మేళవింపులో, మాటల కూర్పులో నిత్య నూతన పరిమళాన్ని వెదజల్లిన ప్రతిభాశాలి గణేష్ పాత్రో. సంఘటనల ద్వారా సమస్యను శక్తివంతంగా ఆవిష్కరించటం అయన రచనా విధానంలో ప్రత్యేకత. మృత్యుం జయుడు, తెరచి రాజు, తరంగాలు, అసుర సంధ్య నాటకాలూ, కొడుకు పుట్టాల, పావలా, లాభం, త్రివేణి, ఆగండి! కొంచెం ఆలోచించండి మొదలైన నాటికలు తెలుగు ప్రేక్షకుల అభిమానాన్ని దోచుకున్న ఉత్తమ రచనలు. 1970 నుండి 1990ల వరకు అనేక సినిమాలకు సంభాషణలు, కథను సమ కూర్చారు. 125కు పైగా చిత్రాలకు కథలు, మాటలను అందించారు. పదిహేనేళ్ళ విరామానంతరం సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాకు సంభాషణలు సమకూర్చారు. "హలో గురూ ప్రేమ కోసమేరా ఈ జీవితం"... నిర్ణయం సినిమాలో పాట రాశారు. అదే ఆయన సంభాషణలు రాసిన చివరి చిత్రం. ఆయన సినీ సంభాషణలు సమకూర్చిన చిత్రాల్లో సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, నిర్ణయం, సీతారామయ్య గారి మనవరాలు, రుద్రవీణ, తలంబ్రాలు, ప్రేమించు పెళ్ళాడు, మయూరి, మనిషికో చరిత్ర, గుప్పెడు మనసు, ఇది కథ కాదు, మాపల్లెలో గోపాలుడు ఇలా పలు హిట్ చిత్రాలు ఉన్నాయి.

# రాయలసీమకు నామకరణం చేసిన తాత్వికుడు చిలుకూరి



దాదాపు 130 సంవత్సరాలు దత్తమండలాలు , సీడెడ్ జిల్లాలు అంటూ అవమాన కరంగా పిలుచుకునే ప్రాంతానికి రాయలసీమ అని గౌరవ ప్రదంగా పిలుచుకునే నామకరణం చేసింది చిలుకూరి నారాయణ రావు. 1946లో ఒక రేడియో ప్రసంగంలో చిలుకూరి నారాయణరావు తాను రాయలసీమ అన్న పేరును సూచించినందుకు గర్వపడు తున్నానని చెప్పుకోవటాన్ని ఎవరూ ఖండించలేదు. కాబట్టి ఈ పేరును చిలుకూరి నారాయణ రావే పునరుద్ధరించి ఉంటాడని భావిస్తున్నారు. 1800 సంవత్సరంలో నిజాం నవాబు ఎలుబడిలో ఉన్న నేటి సీమ ప్రాంతం సైనిక ఒప్పందంలో భాగంగా ఆంగ్లేయులకు నిజాము వదిలి వేయించు కున్నారు. అందుకే నాటి నుంచి సీడెడ్ జిల్లాలు అని పిలిచే వారు. సీడెడ్ అంటే అర్థం వదిలివేయించు కోవడం ఈ పేరు అవమానకరంగా ఉన్నదన్న పేరుతో ఆంగ్లేయులు దత్త మండలాలు అని కూడా పిలిచారు. ఇలా 1928 వరకు సాగింది. ఉత్తరాంధ్రకు చెందిన చిలుకూరి నారాయణరావు తెలుగు అధ్యాపకుడిగా అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో చేరారు. ఈ ప్రాంతంలోని గొప్పతనాన్ని పరిశీలించి, ఇంత గొప్ప చారిత్రక నేపథ్యం ఉన్న ప్రాంతానికి అవమాన కరంగా సీడెడ్ , దత్తమండలాలు అని పిలవడం సరికాదని భావించారు. 1928 నవంబరులో ఆంధ్ర మహాసభలు నంద్యాలలో జరిగాయి. ఆ సభలలో సీమ నేతల కోరిక మేరకు 17,18 తేదీన దత్తమండలాల ప్రథమ మహాసభ కడప కోటి రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సభలో చిలుకూరి నారాయణ రావు, ఘన చరిత్ర కలిగిన ఆ ప్రాంతానికి దత్త మండలం , సీడెడ్ జిల్లాలు అని పిలవడం సరికాదని శ్రీకృష్ణ దేవరాయలు ఏలిన ప్రాంతం కనుక రాయలసీమ అని పేరు పెట్టాలని ప్రతిపాదించారు. ఆ సభలో పాల్గొన్న పప్పూరి రామాచార్యులు , నీలం సంజీవరెడ్డిలు బల పరచడంతో సభ ఆమోదించింది. నాటి నుంచి రాయలసీమగా మారింది. డా. చిలుకూరి నారాయణరావు (ఆగష్టు 9, 1889 - జూన్ 22, 1951) భాషావేత్త, చరిత్ర కారులు, సంస్కృతాంధ్ర పండితులు. మద్రాసు విశ్వ విద్యాలయంలో తొలిసారిగా తెలుగు సాహిత్యంలో పి.హెచ్.డి. చేసిన ఘనత ఆయనకే దక్కుతుంది. ఖురాన్ గ్రంథాన్ని అనువదించిన తొలివ్యక్తి చిలుకూరి నారాయణ రావు కావడం గమనార్హం. ఆయన విశాఖపట్నం జిల్లా, పొందూరు సమీపంలోని ఆనంద పురంలో 1889, ఆగష్టు 9 న జన్మించారు. తండ్రి భీమాచారి. తల్లి లక్ష్మమ్మ. మాతృభాష కన్నడం. ఆయన శ్రీకాకుళం మునిసిపల్ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేసి, పర్లాకిమిడి, విజయనగరం లోని మహారాజా కళాశాలలో చదివి పట్టభద్రులయ్యారు. మద్రాసు విశ్వ విద్యాలయం నుండి తెలుగు, కన్నడం భాషలలో ఎం.ఏ. పట్టా పొందారు. పదకొండవ శతాబ్దం నాటి ఆంధ్ర భాష గురించి పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా పొందారు. ఉత్తర సర్కారు జిల్లాలలో ఇంగ్లీషు బోధన విధానం ప్రచారం చేయటానికి కొంతకాలం పాఠశాల పరీక్షకులుగా పనిచేశారు. తరువాత అనంతపురం దత్త మండల కళాశాల (తరువాతి కాలంలో గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజీ)లో ఆంధ్రోపన్యాసకులుగా చాలాకాలం పని చేశారు. ఆయన ఆంధ్ర విశ్వకళా పరిషత్తు చే 'కళాప్రపూర్ణ' బిరుదును, కాశీ సంస్కృత విద్యాపీఠంచే 'మహోపాధ్యాయ' బిరుదును పొందారు. 'ఆంధ్ర బెర్నార్డ్ షా' అనే బిరుదుకూడ ఆయనకు దక్కింది. చిలుకూరి నారాయణరావు గిడుగు రామ్మూర్తితో పాటు వ్యావహారిక భాషా ఉద్యమ ప్రచారానికి విశేష కృషి చేశారు. 1933 లో జరిగిన అభినవాంధ్ర కవిపండిత మహాసభ, నారాయణరావు అధ్యక్షతన ఆధునిక వ్యవహారిక భాషనే బోధన భాషగా ఉపయోగించాలని తీర్మానించింది. ఆలంకారికులు, వైయాకరణుల మధ్యలో తెలుగు కవులు నలిగి పోయారని భావించారు. అందుకే 1937లో వెలువరించిన ఆంధ్ర భాషా చరిత్రను అప్పట్లోనే వాడుక భాషలో రాశారు. మద్రాసు విశ్వ విద్యాలయంలో 1930 ఫిబ్రవరి ఆరోతేదీన తొలి సారిగా తెలుగు సాహిత్యంలో పిహెచ్.డి. చేసిన పండితుడు ఆయనే. ఆయన 240 గ్రంథాలు వ్రాశారు. ఒకలక్షా యాభైవేల తెలుగు సామెతలు సేకరించారని చెపుతారు. నవ్య సాహిత్య పరిషత్తు తొలి అధ్యక్షునిగా పని చేశారు. శ్రీకృష్ణదేవరాయ విద్యా పరిషత్తు వ్యవస్థాపక అధ్యక్షులుగా, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషలు ద్రావిడ భాషలని కాల్డ్ వెల్ పండితుని సిద్ధాంతంతో చిలుకూరి విభేదించారు. తమిళ, మలయాళ భాషలకు సన్నిహిత సంబంధం ఉంది, తెలుగు భాషకు తక్కిన ద్రావిడ భాషలతో సంబంధం లేదు, స్వతంత్రమైన స్థానం ఉందన్న గ్రియర్‌సన్ వాదనతో చిలుకూరి ఏకీభవించారు. తెలుగు లోకి ఖురాన్ గ్రంథాన్ని అనువ దించిన తొలివ్యక్తి చిలుకూరి నారాయణ రావు. మొదటి "తెలుగు కురాను" (1925), రెండవ ముద్రణ 1938 పీఠికలో ఆయన ఇలా అన్నాడు "ఎన్నియో సమయములందు హిందువులకు, ముస్లిములకు కలిగిన కలహముల వలన ఆపద రానున్నపుడు ఈ యాంధ్రానువాదము ఈ రెండు మతముల వారికిని సామరస్యమును కుదిరించినది. ఇదియే గ్రంథకర్తకును, గ్రంథ ప్రకాశకులకును బహుమానము". అని పేర్కొన్నారు. ఉమర్ ఖయ్యామ్ వ్రాసిన రుబాయత్‌లను ముత్యాల సరములు అనే పేరుతో తెలుగులో వ్రాశారు. ఆయన1951, జూన్ 22 న పుట్ట కురుపు వ్యాధి వలన చెన్నైలో పరమ పదించారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# జీవ వైవిధ్య నెలవులు వర్షారణ్యాలు

హరిత వృక్షాలకు నెలవులు, జీవకోటి తావులు, పర్యావరణహిత సేవలు చేస్తున్న వర్షారణ్యాలు లేదా రెయిన్ ఫారెస్టులు ప్రపంచ మానవాళి మనుగడకు అమూల్య సేవలు అందిస్తున్నాయి. నేలలో తేమ పునాదులుగా నిత్యం పచ్చని పందిరిలను పరుస్తున్న వర్షారణ్యాలు వివిధ వృక్ష జంతు చిరునామాలుగా నిలుస్తున్నాయి. కార్చిచ్చులకు తావులేని వర్షారణ్యాలు తరతరాలుగా మానవ జీవితాలకు నీడగా నిలుస్తూ, భూమాతను కాలుష్యం నుంచి కాపాడుతూ ఎనలేని సేవలను చేస్తున్నాయి. వర్షారణ్యాల ప్రాధాన్యాన్ని గుర్తించిన అంతర్జాతీయ పౌర సమాజం ప్రతి ఏట 22 జూన్ రోజున "ప్రపంచ వర్షారణ్యాల దినోత్సవం (వరల్డ్ రెయిన్‌ఫారెస్ట్ డే)"ను పాటించడం ఆనవాయితీగా మారింది. వర్షారణ్యాలను కాపాడుకోవడం, రక్షణ గొడుగులు పట్టడం మన కనీస కర్తవ్యం కావాలి.



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

వర్షారణ్యాల బహుళ ప్రయోజనాలు:

భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకర వాతావరణం, జీవ వైవిధ్యం అందించడానికి నేడే కార్యాచరణకు పూనుకోవాలి. అడవుల నరికివేతను నిషేధించడం, అక్రమ మైనింగ్‌కు అడ్డుకట్ట వేయడం, సుస్థిర ప్రణాళికలు అమలు చేయడం విధిగా జరగాలి. వర్షారణ్యాల్లో అపార పక్షులజాతులు, వైవిధ్య జంతు జాతులు, విలువైన వృక్ష సంపద దాగి ఉంటాయి. మానవాళికి సురక్షిత తాగునీరు అందించే నెలవులుగా వర్షారణ్యాలు పని చేస్తున్నాయి. గాలిలో కార్బన్ డై ఆక్సైడ్‌ను తగ్గించడం, భూమాత రక్షణకు చేయూతనివ్వడం, ప్రతికూల వాతావరణ మార్పులను కట్టడి చేయడం, విలువైన ఔషధాలను అందించడం, కలపను అందించడం, మాంసానికి తావులు, పర్యాటకానికి ఊతమివ్వడం, పోషకాహారాన్ని అందించడం, నేల సారాన్ని పెంచడం, సాంస్కృతిక ప్రదేశాలుగా నిలవడం, ఆహార భద్రతకు చేయూతనివ్వడం, జీవ వైవిధ్య పరిరక్షణ, కార్బన్ ఉద్గారాలను తగ్గించడం, మిలియన్ల కుటుంబాలకు జీవనోపాధులను కల్పించడం లాంటి పలు ప్రయోజనాలను వర్షారణ్యాలు కల్పిస్తున్నాయి. 2017లో ప్రారంభమైన ప్రపంచ వర్షారణ్యాల దినోత్సవం వేదికగా మానవాళి ఆరోగ్యానికి ఉపకరిస్తున్న వర్షారణ్యాలను కాపాడుకుంటూనే, జీవకోటి మనుగడకు ఊపిరులూదుతూ పటిష్ట అడుగులు పడాలి. 2025 ప్రపంచ వర్షారణ్యాల దినం ఇతివృత్తంగా "అడవులు - ఆహారం" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. మన చుట్టుపక్కల ఉన్న వర్షారణ్యాలను కాపాడుకుంటూ, వాటితో కలిసి సహజీవనం చేయడం మన జీవనశైలిలా భాగం కావాలి. వర్షారణ్యాలకు వనభోజనాలా లేదా పర్యాటకాలకు ప్రణాళికలు వేద్దాం.

# విప్లవానికి నాంది పలికిన తొలి త్యాగగాధలు

1897 జూన్ 22... భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో ఒక ఘట్టం కాదు, గుండెకు గుబులుతో తాకే జ్ఞాపకం. మహారాష్ట్రలోని పూణే నగరంలో బ్రిటిష్ అధికారులైన డబ్ల్యూ.సి.రాండ్, ఆయెర్స్ట్ హత్యలకు గురైన ఈ రోజు, భారత యువత బ్రిటిష్ పాలనపై సాయుధ నిరసనగా తొలి మంటలను రగిలించిన రోజు. మహారాష్ట్రలోని పూణే నగరంలో బ్రిటిష్ అధికారులు డబ్ల్యూ.సి. రాండ్, ఆయెర్స్ట్ హత్యకు గురైన ఈ సంఘటన, బ్రిటిష్ పాలనపై భారతీయుల అసహనానికి, అణచివేతకు వ్యతిరేకంగా రాజుకున్న అగ్నిపర్వతానికి ప్రతీక. ఈ హత్యల వెనుక ఉన్నవారు ఛాపేకర్ సోదరులు- దామోదర్ హరి, వాసుదేవ హరి, బాలకృష్ణ హరి మరియు మహాదేవ్ వినాయక్ రనడే. వీరిని భారత స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలర్పించిన తొలి విప్లవ కారులుగా చరిత్ర గుర్తిస్తుంది. 1857 తిరుగుబాటు తర్వాత భారతదేశంలో తీవ్రవాద జాతీయవాదం యొక్క మొదటి కేసు ఇది. 19వ శతాబ్దాంతంలో మహారాష్ట్రను ప్లేగు మహమ్మారి పట్టి కుదిపేసింది. ప్రజల మధ్య అపోహలు, అవిశ్వాసం వ్యాపించిన సమయంలో, ప్రజలకు ప్రగాఢంగా తోడుగా నిలవాల్సిన బ్రిటిష్ పాలకులు, దయా ధర్మాలు మరిచి దురాశ, దురాగ్రహాలకు లోనయ్యారు. ప్లేగు నివారణ పేరుతో పూణే నగరంలో స్పెషల్ ప్లేగ్ కమిషన్‌ను ఏర్పాటు చేశారు. కమిషనర్ డబ్ల్యూ.సి. రాండ్ ఆదేశాలపై బ్రిటిష్ సైనికులు స్థానికుల ఇళ్లలో బలవంతంగా చొరబడడం, మహిళల గౌరవాన్ని త్రోసిపుచ్చేలా ప్రవర్తించడం, ఆస్తులను ధ్వంసం చేయడం వంటి దుష్కృత్యాలకు పాల్పడ్డారు. ఈ పరిస్థితులు ప్రజలలో తీవ్ర అసహనాన్ని కలిగించగా, యువతలో ప్రత్యక్షంగా ప్రతీకారం తీర్చుకోవాలనే భావన చెలరేగింది. దామోదర్ హరి చాపేకర్ చిన్ననాటి నుంచే దేశభక్తితో పెరిగారు.

దేశీయ సాంస్కృతిక సంస్థలైన వంగమయ సేవా సమితి వంటి ఉద్యమాల ద్వారా యువతను ఉత్తేజితం చేశారు. వాసుదేవ్, బాలకృష్ణ చాపేకర్ సోదరులు కూడా ఆయుధాల వినియోగంలో ప్రావీణ్యం సంపాదించారు. బ్రిటిష్ అధికారుల దురాచారాన్ని సహించలేని స్థితికి చేరుకున్న వీరు, రాండ్‌ను హత్య చేయాలని నిర్ణయించుకున్నారు. మహాదేవ్ వినాయక్ రనడే అనే యువకుడు కూడా ఈ కుట్రలో వారితో సహకరించాడు. 1897 జూన్ 22న రాణి విక్టోరియా వజ్రోత్సవాల సందర్భంగా డబ్ల్యూ.సి. రాండ్ బగ్గీపై నగరానికి బయలుదేరిన సమయంలో ఛాపేకర్ సోదరులు ఆయన్ను వెంబడించి కాల్పులు జరిపారు. రాండ్ అక్కడికక్కడే మరణించగా, ఆయెర్స్ట్ తీవ్రంగా గాయపడ్డాడు. ఇది భారత స్వాతంత్ర్య పోరాటంలో 'పథకబద్ధమైన తొలిసారిగా జరిపిన హత్య'గా చరిత్రలో నిలిచింది. ఈ సంఘటన తర్వాత పూణేలో కలకలం రేగింది. బ్రిటిష్ ప్రభుత్వం విచారణ చేపట్టి దామోదర్ హరిని అరెస్టు చేసింది. అతి కొద్ది కాలంలోనే వాసుదేవ్, బాలకృష్ణ, రనడే కూడా పట్టుబడ్డారు. చాపేకర్ సోదరుల విచారణ రహస్యంగా కాకుండా బహిరంగంగా జరిగింది. వారు తమ నేరాన్ని దాగకుండా ధైర్యంగా అంగీకరించి, దేశ సేవే తమ ధ్యేయమని?గా ప్రకటించారు. వారి తీర్పు ప్రకారం దామోదర్ హరిని 1898 ఏప్రిల్ 18న, వాసుదేవ్ హరిని 1899 మే 8న, బాలకృష్ణ హరిని 1899 మే 12న ఉరితీశారు. మహాదేవ్ రనడేను కూడా అదే విధంగా ఉరితీశారు. ఈ కుట్రకు సహకరించినట్లు ఆరోపణలపై ఖండో విష్ణు సాథే అనే విద్యార్థికి పదేళ్ల కఠిన శిక్ష విధించారు. చాపేకర్ సోదరులు చేపట్టిన చర్యను హింసాత్మకంగా పేర్కొనటం సామాన్యంగా జరిగే ముద్రవేయడమే కాని, అది బ్రిటిష్ అధికారుల దుర్మార్గ పాలనకు ఎదురుదెబ్బగా, తలెత్తిన సమర శంఖారావంగా భావించాలి. వీరి త్యాగం తదుపరి తరం యువతలో దేశభక్తిని, తిరుగుబాటును రగిలించింది. వీరి ప్రేరణతోనే సావర్కర్, భగత్ సింగ్, నేతాజీ , రాజగురు వంటి అనేక మంది స్వాతంత్ర్య యోధులు తమ తమ మార్గాల్లో పోరాటం చేపట్టారు.

# జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో యోగా కార్యక్రమం.

**మానసిక ప్రశాంతతకు యోగా ఎంతో మేలు ప్రధానోపాధ్యాయులు కాంతారావు.**



నర్సంపేట జూన్ 21(వుదయం (ప్రతినిధి): అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల నర్సంపేట నందు యోగా ఆసనాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని, విద్యార్థులు వివిధ రకాల యోగసనాల బంగీమలు వేయడం. అనంతరం జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోడెం. కాంతారావు మాట్లాడితూ యోగా అనేది ప్రతి మానవుని నిత్య సాధానం గా ఉంటే ఆ వ్యక్తి మానసికంగా, శారీరకంగా దృఢత్వం ఉంటూ తన నిత్య జీవితం లో ఎదురయ్యే అన్ని రకాల సమస్యలను పరిష్కరించు కొని సన్మార్గంలో పయనించే అవకాశం ఉంటుంది. అలాగే యోగా కార్యక్రమం ధనిక, పేద, చిన్న, పెద్ద, కులం, మతం అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు తమ వెసులుబాటు ను నిర్వహించుకోవచ్చు. పై అంశాలను ఆధారంగా 2025 యోగా దినోత్సవాన్ని "ఒక భూమి కోసం యోగా, ఒక ఆరోగ్యం " అనే ఇతి వృత్తము తో నిర్వహించడం జరుగుతుంది. అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మెంటర్ గా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు కందుల స్వామి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో 250 మంది విద్యార్థిని, విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు శ్రీ. బి. రాజేష్, వి. అరుణ కుమారి, యస్. వాణి, కె. శౌరి, అసంతిన, యన్. రవీందర్ రెడ్డి, ఎ. రవి, భాస్కర్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# మానవ ఆనందకర జీవితానికి యోగా ముఖ్యమైనది

**డి.సి.పి. ఎ.భాస్కర్**

మంచిర్యాల జిల్లా జూన్ 21(వుదయం (ప్రతినిధి): మానవ ఆనందకర జీవితంలో యోగా ముఖ్య పాత్ర పోషిస్తుందని డి.సి.పి. ఎ.భాస్కర్ అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. హరీష్ రాజ్, ఎ.సి.పి. ప్రకాష్ లతో కలిసి హాజరై వ్యాయామం, యోగా చేశారు. ఈ సందర్భంగా డి. సి. పి. మాట్లాడుతూ యోగా ద్వారా మానసిక పరిపూర్ణత, శారీరక ఆరోగ్యం కలుగుతుందని, మానవ జీవితంలో ప్రతిరోజు యోగా, వ్యాయామానికి కొంత సమయం కేటాయించుకోవాలని తెలిపారు. యోగా ప్రపంచానికి భారతదేశం అందించిన గొప్ప వరమని, ఒత్తిడి, ఆందోళనలతో సతమతమవుతున్న ప్రస్తుత యువత వారి దినచర్యలలో యోగా ను భాగం చేసుకోవాలని తెలిపారు. ప్రతిరోజు యోగా చేయడం ద్వారా మానసికంగా, శారీరకంగా సమతుల్యం సాధిస్తారని, ఎన్నో సమస్యలకు యోగ పరిష్కారం చూపుతోందని తెలిపారు. యోగాకు ఎలాంటి వివక్షత ఉండదని, ప్రతి ఒక్కరు యోగా చేయాలని తెలిపారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండటంలో మనిషి మానసిక స్థితిని మెరుగుపరుచుకుని దృఢంగా ఉండేందుకు యోగా దోహదపడుతుందని తెలిపారు. ప్రతిరోజు యోగా చేయడం ద్వారా శరీరంలో, జీవనశైలిలో మార్పులు సంభవిస్తాయని, అసంక్రమణ వ్యాధుల నుండి కాపాడుకోవడంలో రోగ నిరోధక శక్తి పెంపొందుతుందని తెలిపారు. ప్రతి దినం యోగా చేయడం పిల్లలకు అలవాటు చేయాలని, జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. జిల్లా అధికారులు, వైద్యాధికారులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, పిల్లలు, ఆయుష్ కార్యక్రమం ఇన్చార్జులు యోగాసనాలు సాధన చేశారు. అనంతరం యోగాలో శిక్షణ పొందిన విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, జిల్లా పౌర సంబంధాల అధికారి యం.కృష్ణమూర్తి, వైద్యాధికారులు డా. పద్మజ, డా. నీరజ, ఆయుష్ వైద్యులు రవికుమార్, డా. ప్రసాద్, డా. అనిత, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో మానసిక ప్రశాంతత హెచ్ఎం స్వరూప






నర్సంపేట జూన్ 21(వుదయం (ప్రతినిధి): యోగాతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని, సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ప్రధానోపాధ్యాయురాలు స్వరూప అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండలంలోని మహేశ్వరం గ్రామంలో గల జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో యోగ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్వరూప మాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే ఒత్తిళ్లను ఎదుర్కొనేందుకు యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. మనసు శాంతంగా ఉంటే ఎన్నో రకాల సమస్యలు తొలగుతాయని అన్నారు. యోగా ఒక జీవన విధానం, మంచి ఆరోగ్యం కోసం ప్రతీ రోజు యోగా చేయాలని తెలిపారు. పాఠశాలలో చిన్నారుల యోగాసనాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమాజంలో ఆరోగ్యవంతమైన జీవనం గడిపేందుకు అనారోగ్యం బారిన పడకుండా ముందు జాగ్రత్తగా ఆరోగ్య జీవనశైలిని అలవర్చుకోవాలని గౌరవ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ తెలిపారు.



రంగారెడ్డి జిల్లా జూన్ 21(వుదయం (ప్రతినిధి): శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంసందర్భంగా గచ్చిబౌలిలోని బాలయోగి స్టేడియంలో ఆరోగ్యం కుటుంబ సంక్షేమమరియు ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గౌరవ రాష్ట్రగవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, రాష్ట్ర మంత్రులు దావోదర్ రాజనర్సింహ, వాకిటిశ్రీహరి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావులతో కలిసిముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ యోగాకునిత్యజీవితంలో ఉన్న ప్రాధాన్యతను ప్రతి ఒక్కరు గమనించాలని, ఆధ్యాత్మిక,శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో అద్భుతమైన సాధన యోగా అనిఅన్నారు. యోగా అనేది శరీర వ్యాయమమే కాకుండా జీవన విధానంలో భాగమని, ప్రతిఒక్కరు క్రమం తప్పకుండా యోగా చేసి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆనందంగాఉండాలని గవర్నర్ అన్నారు. రాష్ట్ర ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమశాఖ మంత్రి దామోదర రాజ నరసింహ మాట్లాడుతూ యోగా ప్రపంచానికి భారతదేశంఇచ్చిన బహుమతి అని, "యోగా కేవలం వ్యాయామం కాదు, ఇది శరీరం, మనస్సు మరియుఆత్మను ఏకం చేస్తుందని, ఆరోగ్య సమస్యలకు ఇది ఉత్తమ పరిష్కారం" అనిఅన్నారు. యోగా చేయడానికి దృఢ సంకల్పం మరియు మంచి గురువు అవసరమని, యోగసాధన ద్వారా తమ ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవడం తోపాటు ప్రతి ఒక్కరుదినచర్యలో భాగంగా యోగాను అలవాటు చేసుకోవాలని అన్నారు. విద్యార్థులలోయోగాభ్యాసం ద్వారా ఒత్తిడిని నివారిస్తుందని ఏకాగ్రతను పెంపొందిస్తుందని,ప్రతి పాఠశాలలో యోగా తరగతులు నిర్వహించాలని ఈ యోగ సాధన ద్వారావిద్యార్థులకు మానసిక స్పష్టత, శారీరక బలం మరియు ఏకాగ్రతను బలోపేతం చేయడానికి సహాయపడుతుందని ఆయన అన్నారు. యోగ ధ్యానం అనేది ఆరోగ్యంగాఉండటానికి దోహదపడు సాధనమని ప్రపంచ సమాజానికి యోగా అనే గొప్ప వరాన్నిఅందించిన మహర్షి పతాంజలి చిరస్మరణీయులను అన్నారు. క్రీడలు మరియు పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటిశ్రీహరి మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు యోగాను పరిచయం చేసిన గడ్డ మన దేశమని,యోగాను అన్ని దేశాలకు చాటి చెప్పి వైద్యులకు పని లేకుండా ఆరోగ్యవంతులనుకాపాడే సాధనమని అన్నారు. ప్రతిరోజు యోగ చేయడం ద్వారా మానసికఉల్లాసంతోపాటు చురుకుగా పని చేస్తారని, అదేవిధంగా యోగ ఎలాంటి వ్యాధులనైననయం చేసే సాధనమని అన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ఎంతో ప్రాముఖ్యతఅలవర్చుకోఎలని అన్నారు. జబ్బు వస్తే ఎంతో ఖర్చు పెడతారని దానికి ముందేఆరోగ్యంగా ఉండడానికి యోగా లాంటి అలవాట్లను పాటించినట్లయితే అందరూఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి, ఆరోగ్యశాఖ సెక్రటరీ క్రిస్టినాజో చొంగత్, స్పోర్ట్స్ చైర్మన్శివసేనారెడ్డి, ఆయుష్ డైరెక్టర్ శ్రీకాంత్ బాబు, జిల్లా కలెక్టర్సి.నారాయణ రెడ్డి, జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డిజిహెచ్ఎంసి కమిషనర్ ఆర్. వి. కర్ణన్, యువతి యువకులు, విద్యార్థినీవిద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమానికి వ్యూహకర్తయైన ప్రొఫెసర్ జయశంకర్ కు ఘన నివాళులు



పెద్దపల్లి జిల్లా, జూన్ 21 (వుదయం), ప్రతినిధి: శనివారం రోజునతెలంగాణ ఉద్యమానికి దిశానిర్దేశం చేసిన ఆచార్య జయశంకర్ వర్ధంతి సందర్భంగా పలు ప్రాంతాల్లో నివాళుల కార్యక్రమం నిర్వహించారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

జీవిత విశేషాలు:1934 ఆగస్టు 6న వరంగల్ జిల్లా అక్కంపేట గ్రామంలో జన్మించిన జయశంకర్ బాల్యం నుంచే ప్రాంతీయ అన్యాయాల పట్ల చురుకైన స్పందన కనబరిచాడు. 1952లో "ముల్కీలు కావాలి విదేశీ నాయకులు వద్దు" అనే నినాదంతో ఉద్యమ జీవితాన్ని ప్రారంభించాడు.

**విద్యార్హతలు:**

బి.ఏ (ఆర్థికశాస్త్రం) వివేకవర్ధిని కళాశాల, హైదరాబాదు

ఎం.ఏ (ఆర్థికశాస్త్రం) ఓస్మానియా విశ్వవిద్యాలయం

పీహెచ్.డి తెలంగాణ ఆర్థిక అసమానతలపై పరిశోధన

తెలంగాణ ఉద్యమంలో పాత్ర:1969లో ప్రారంభమైన ఉద్యమానికి శాస్త్రీయ మద్దతుగా గణాంకాలు, నివేదికలు అందించి ప్రజల్లో చైతన్యం రగిలించారు. విద్యా వేదికలపై ఉద్యమ భావజాలాన్ని వ్యాప్తి చేశారు. 2000 తర్వాత తెలంగాణ జేఏసీ ఏర్పాటులో కీలకంగా వ్యవహరించారు. 2011 జూన్ 21న ఆయన మరణించినప్పటికీ, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావానికి ఆయన చరిత్రాత్మకంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ మాదాసు సతీష్, మాజీ ఎంపీటీసీ బంగారు లావణ్య, రమేష్, కాంగ్రెస్ మండల యువ నాయకుడు శివరామకృష్ణ గీస రాజయ్య, తాండ్ర సురేష్, మోటం రాజశేఖర్, గోవర్ధన్, రాకేష్, శ్రీధర్, నరేష్ తదితర కాంగ్రెస్ , కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరిసరాల పరి శుభ్రతపై అవగాహన



లక్షెట్టిపేట, జూన్ 21 (వుదయం ప్రతినిధి): మున్సిపాలిటీలోని ఐదవ వార్డులో మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ ఆదేశాల మేరకు శనివారం పరిసరాల పరిశుభ్రతపై మున్సిపల్ అధికారులు అవగాహన కల్పించారు. 100 డేస్ యాక్షన్ ప్లాన్లో భాగంగా ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ కట్ల రాకేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రశాంత్, జూనియర్ అసిస్టెంట్స్, వార్డ్ ఆఫీసర్లు ఐదవ వార్డ్ ఇంచార్జ్ బాల్క నరేష్ పర్యటించారు. మున్సిపల్ సిబ్బంది వార్డు ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రజలకు వ్యాధులు ప్రబలకుండా ఉండాలంటే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. తడి చెత్త, పొడి చెత్తను వేరుచేసి సిబ్బందికి ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐదవ వార్డు అధ్యక్షులు నవాబ్ ఖాన్, శబ్బు, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా జూన్ 21(వుదయం (ప్రతినిధి): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరుగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా హైకోర్టు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ మరియు సెషన్ జడ్జి S.N . శ్రీదేవిని జిల్లా కలెక్టరు మరియు మేజిస్ట్రేట్ మిక్కిలినేని మను చౌదరి మర్యాదపూర్వకంగా కలిసారు. శనివారం అల్వాల్ లోని లయోలా కాలేజీలో సెషన్ జడ్జితోపాటు ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి బి. తిరుపతి, 3వ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి ఎం .వెంకటేశ్వరరావు లను కూడా కలిసారు.

# వికాస తరంగిణి ఆధ్వర్యంలో మాంటిసోరి హైస్కూల్లో యోగా డే.

**యోగ తో ఒత్తిడి జయించవచ్చు రామాచార్య పిలుపు.**

**యోగాతో మనసును మన శరీరాన్ని మన ఆధీనంలో కి తీసుకోవచ్చు. యోగా గురువు మలుక ఐలయ్య.**





నర్సంపేట జూన్ 21(వుదయం (ప్రతినిధి): నర్సంపేట పట్టణంలోని మాంటిస్సోరి హైస్కూల్ నందుశ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి మంగళాశాసనములతో అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని మాంటిసోరి హై స్కూల్ కరస్పాండెంట్ ఎర్ర జగన్మోహన్ రెడ్డి వికాస తరంగిణి శాఖ సభ్యుల సమన్వయంతో మాంటిసోరి హైస్కూల్లోయోగ పై అవగాహన మరియు విశిష్టత సదస్సును యోగ గురువు ములుక ఐలయ్య (గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు) యోగ యొక్క విశిష్టత వి టి సభ్యులకు మరియు విద్యార్థులకు యోగా విశిష్టతను తెలియజేశారు. ఆసనములు నేర్పిస్తూ ఆసనములు వేయడం ద్వారా ఆరోగ్యం బాగుంటుందని తెలియజేశారు. మనిషికి యోగా అత్యవసరమని వెంకటేశ్వర ఆలయ అర్చకులు రామాచార్య తెలిపారు. ఆరోగ్య యోగా ఆసనములు యోగ విశిష్టతను ఎర్ర. జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతు వయస్సుతో సంబంధం లేకుండా పిల్లలు పెద్దలు అనే తేడా లేకుండా అందరూ యోగ చేయాలన్నారు. పాఠశాలలోని విద్యార్థులకు ఒక సిలబస్ రూపేణా విద్యార్థులకు వారం లో రెండు యోగ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తామని తెలిపారు. వికాస్ తరంగిణి శాఖ నర్సంపేట చీఫ్ కో ఆర్డినేటర్ రంగనాథ స్వామి మాట్లాడుతు అతి ప్రాచిన మైన ఇట్టి యోగ నిత్య నూతనమైనదని భూమి పై నివసించే ప్రతి ఒక్కరూ యోగ కార్యక్రమం చేపట్టాలని మీ ఆరోగ్యాలు మందులు వాడకుండా యోగా ద్వారా కాపాడుకోవాలన్నారు. మల్యాల. వినయ్ కుమార్ గుప్తా మాట్లాడుతు యోగ ధ్యానం దైవ పూజలో ఒక బాగమని భారతీయ సంప్రదాయం సనాతన ధర్మంలో యోగ విశిష్టత గురించి తెలియజేస్తూ పతాంజలి మహర్షి ఎన్నో మృగాల ముందే మానవాళికి యోగ విశిష్టత గురించి తెలిపారు అన్నారు. మళ్లీ ఇన్ని సంవత్సరాలకు యోగ విశిష్టతను భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచానికి పరిచయం చేశారని వారికి పాదాభివందనాలు తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ఖర్చు లేకుండా ఆరోగ్యాన్ని కాపాడుకునే ఏకైక మార్గం యోగ తోటే సాధ్యమవుతుందని మీ జీవన విధానం ప్రశాంతంగా కొనసాగాలంటే ప్రతి ఒక్కరు రోజులో కొంత సమయాన్ని యోగా కోసం ఖర్చు చేసి మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అన్నారు. సభ్యులు జయశ్రీ మాట్లాడుతు ధరణి భూమతను గౌరవి%శీ%ఛాలంని వృక్ష సంపదను పెంచాలని రేడియో వాడకం ముక్యకమని టీవీ మొబైల్ వాడకం తగ్గించాలని విద్యార్థులకు సూచించారు. బండారి కవిత మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఈరోజు మనం జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులకు, కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు, వి టి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు, వికాస తరంగిణి బాధ్యులు వెంశెట్టి శ్రీనివాస్, లక్ష్మీ, శ్రీవిద్య, రేణుక, శిరీష స్వరూప కల్పన, స్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఏటిలో యోగా దినోత్సవ వేడుకలు





మధిర జూన్ 21(వుదయం (ప్రతినిధి): మధిర శివాలయం ఏటి దగ్గర మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జలయోగ అంగరంగ వైభవంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి, తూములూరి రాజా, వెలివేల శ్రీధర్, శీలం నరసింహారావు, కొలగాని ప్రసాద్, గండూరి రాంబాబు తదితరులు మాట్లాడుతూ మధిరలో జలయోగ నిర్వహించడం మధిర స్విమ్మింగ్ అసోసియేషన్ సభ్యులందరూ కలిసి నిర్వహించడం అంతర్జాతీయ యోగా రోజుని పండుగలా వినూత్నంగా నీళ్లలో జలయోగాని చేయడం మన మధిరకు అత్యంత పేరు ప్రతిష్టలు తీసుకువస్తుందన్నారు. ఈ సందర్భంగా మహిళ స్విమ్మర్ తల్లపురెడ్డి సరస్వతి, అరుణ హనీ చిన్ని పాల్గొన్నారు. చల్లా సత్యనారాయణ దీపాలతో జలయోగ నిర్వహించారు. జలా యోగాలో పాల్గొన్న మధిర స్విమ్మింగ్ సభ్యులు పల్ల పోతు ప్రసాదరావు, కటకం రాంబాబు, జంగా శ్రీనివాస్ రెడ్డి, కళ్యాణపు పున్నయ్య, ఊటుకూరు భాస్కరరావు, బజాజ్ సాంబిరెడ్డి, తిరుపతి రెడ్డి, ఇన్ స్టైల్ రాము, శీలం శ్రీనివాసరెడ్డి, కంచిపోగు ఆధాం, ఆలా ప్రసాద్ సముద్రాల ఉపేందర్, శుకూర్ లింగంపల్లి అప్పారావు, రంగిశెట్టి శ్రీనివాసరావు, మాచర్ల శ్రీనివాసరావు, కస్తాల సతీష్, వందనపు శ్రీనివాసరావు నంబూరి మురళి తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ సర్వీసెస్ బ్యాచ్ లో ప్రవేశం కొరకు దరఖాస్తుల స్వీకరణ

**జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు రాజేశ్వరి**

మంచిర్యాల జిల్లా జూన్ 21(వుదయం (ప్రతినిధి): యు.పి.ఎస్.సి. సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్, మెయిన్స్) బ్యాచ్ లో ప్రవేశం కొరకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 3 లక్షల రూపాయల లోపు ఉండి, ఏదైనా గ్రాడ్యుయేషన్/ ప్రొఫెషనల్ డిగ్రీ కలిగిన షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు (బి.సి.ఇ, దివ్యాంగులు కలుపుకొని) నిరుద్యోగ అభ్యర్థులు జూలై 7, 2025 లోగా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు 2025 – 26 సంవత్సరానికి గాను తెలంగాణ ఎస్. సి., ఎస్. టి. స్టడీ సర్కిల్ – హైదరాబాద్ లో 10 నెలల వ్యవధికి ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ అందించడం జరుగుతుందని, జూలై 13 వ తేదీ ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇతర వివరాల కొరకు http://tsstudycircle.co.in లో సంప్రదించాలని, ఈ అవకాశాన్ని అర్హత గల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## రెడ్డి అవెన్యూలో అంతర్జాతీయ యోగ దినోత్సవం...



కుత్బుల్లాపూర్, జూన్ 21,(ఉదయం ప్రతినిధి),ఆదర్శ మహిళా సంక్షేమ సంఘం, రెడ్ ఎక్స్‌ప్రెస్ హైజీన్, రెడ్డీస్ అవెన్యూ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సహకారంతో నిజాంపేట్ లోని రెడ్డి అవెన్యూలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏ డబ్ల్యూ డబ్ల్యూ ఏ వ్యవస్థాపక అధ్యక్షురాలు చలసాని భారతి మాట్లాడుతూ యోగా ఆరోగ్యానికి మంచి వ్యాయామమే కాకుండా రోజు ప్రారంభానికి మంచి శక్తిని కూడా ఇస్తుందని, నేటి జీవనశైలిలో పని ఒత్తిడి నుండి ఉపశమనం పొందాలంటే యోగా చాలా ముఖ్యం అని, మనమందరం ప్రతిరోజూ కనీసం 45 నిమిషాలు యోగా సాధన చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతి, గూడూరు శ్రీలత (జనరల్ సెక్రటరీ), పద్మకాంతి (జాయింట్ సెక్రటరీ), ఈసీ సభ్యులు సుజాత, నాగలక్ష్మి, ఫణి, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పట్టణ కార్యాలయంలో యోగ డే మరియు మండల వికసిత్ భారత్ మండల సంకల్ప సభ.

### డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి.

నర్సంపేట జూన్ 21(ఉదయం ప్రతినిధి): నర్సంపేట పట్టణంలో ని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పడి దేశ ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాల సేవా సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా బిజెపి ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మకమైన నిర్ణయాలను మరియు ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేసేలా నర్సంపేట పట్టణం మరియు నర్సంపేట మండలం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ నర్సంపేట మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ ల అధ్యక్షతన నిర్వహించిన రచ్చబండ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా బీజేపీ వరంగల్ జిల్లా ప్రధానకార్యదర్శి, నర్సంపేట నియోజకవర్గ నాయకులు డాఎ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని వారు మాట్లడుతూ ముందుగా అందరికీ యోగా డే శుభాకాంక్షలు తెలియజేసి నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ అధికారం చేపట్టి 11 సంవత్సరాలు వికసిత్ భారత్ అమృతకాలం సేవా పరిపాలన, సుపరిపాలన సందర్భంగా దేశ ప్రధాని తీసుకున్నటువంటి చారిత్రాత్మకమైన నిర్ణయాలను మరియు పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా రచ్చబండ కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు విస్తృత ప్రచారం చేస్తూ అదేవిధంగా రాబోయే స్థానిక ఎలక్షన్లకు సిద్ధంగా ఉండాలని ప్రతి బూత్ అధ్యక్షులు ఒక సైనికుడి గా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో మోడీ ప్రభుత్వం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మోడీ ప్రభుత్వం డిజిటల్ ట్రాన్సాక్షన్ లో 100 శాతం



అధిగమించి భారత ప్రభుత్వం 40శాతం సంకల్పం సాధించిందని చెప్పారు. మోడీ ప్రభుత్వం 80 శాతం ప్రజలకు ప్రతి వ్యక్తికి 5 కేజీల బియ్యం చొప్పున ఆహార భద్రత కార్డు కలిగిన ప్రజలందరికీ ఉచితంగా అందిస్తుందన్నారు. 370 ఆర్టికల్ భారతదేశంలో అంతర్భాగం అని దీనిని ఎవరు విడదీయరన్నారు. అయోధ్య రామ మందిరం పూర్తి చేయడంలో ప్రధానమంత్రి మోడీ కృషి అమోఘం అన్నారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా ఉగ్రవాదాన్ని నలిపివేశారని ఇది మోడీ ప్రభుత్వం ఘనత అన్నారు. 2014 నుండి 2024 వరకు రైతులకు బిజెపి ప్రభుత్వం చేపట్టి న ఎంఎస్పి ద్వారా రైతులు రెట్టింపు ఆదాయం పొందారని పేర్కొన్నారు. పిఎం కిసాన్ ద్వారా దేశంలో 12 కోట్ల రైతులకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నర్సింహ రాములు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, మాజీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ మల్యాల వినయ్ కుమార్ గుప్తా, జిల్లా ఎస్సీ మోర్చా కో కన్వీనర్ కునమల్లా పృథ్వీ, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్లా రామ్ చందర్, కుంభం కోమల్ రెడ్డి, శీలం సత్యనారాయణ, పట్టణ మండల కమిటీ సభ్యులు బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్న కె ఎస్ ఆర్...



కుత్బుల్లాపూర్, జూన్ 21,(ఉదయం ప్రతినిధి),అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా ఆరోగ్యమే మహాభాగ్యం కార్యక్రమాన్ని గత ఐదు సంవత్సరాలుగా పతాంజలి యోగ వారు నిర్వహించడం జరుగుతుంది. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రిటైర్డ్ జడ్జ్ జనార్దన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగ దినోత్సవంలో ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా
కె ఎస్ ఆర్ మాట్లాడుతూ యోగా అనేది మన ఆరోగ్యానికి ఎంతో మంచిదని యోగ చాలా రోగాలను నిరోధిస్తుందని ప్రతి ఒక్కరు రోజు 1 గంట సేపు యోగా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొలన్ లక్ష్మారెడ్డి, మల్లికార్జున్, ఏనుగుల సత్తిరెడ్డి, నరసింహారెడ్డి, శ్రీలక్ష్మి, యాదయ్య, కోటయ్య, గిరిబాబు, అనిల్ కుమార్, మనీల్, రఘు వంశీ, పతాంజలి యోగ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసాలో 1 లక్షా 44 వేల 307 మంది రైతుల ఖాతాలలో నగదు జమ

### జిల్లా వ్యవసాయ అధికారి కల్పన



మంచిర్యాల జిల్లా జూన్ 21(ఉదయం ప్రతినిధి): రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన రైతుభరోసా పథకంలో భాగంగా 1 లక్షా 44 వేల 307 రైతుల ఖాతాలలో 165 కోట్ల 53 లక్షల 14 వేల 87 రూపాయలు జమ చేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 18 మండలాలలోని 419 గ్రామాలలో 1 లక్షా 71 వేల 307 మంది రైతులకు 205 కోట్ల రూపాయల రైతు భరోసా అందించవలసి ఉండగా 1 లక్షా 48 వేల 890 మంది రైతులకు సంబంధించిన 189 కోట్ల 70 లక్షల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు పంపించడం జరిగిందని,

1 లక్షా 44 వేల 307 రైతుల ఖాతాలలో 165 కోట్ల 53 లక్షల 14 వేల 87 రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు.

## పాల్వంచలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

భద్రాచలం, జూన్ 21(ఉదయం ప్రతినిధి): శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పాల్వంచ కేటీపీఎస్ ఏ కాలనీలోని యోగా ధ్యాన విజ్ఞాన కేంద్రంలో వేడుకలు ఘనంగా జరిగాయి. కేటీపీఎస్ 7వ దశ చీఫ్ ఇంజినీర్ శ్రీనివాస్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని.. యోగా ప్రాముఖ్యతను, శారీరక, మానసిక ప్రయోజనాలను వివరించారు. యోగా సాధకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వివిధ యోగాసనాలు, శ్వాస వ్యాయామాలు, ధ్యానం చేశారు.

## లంచం అడిగాడు ఏసీబీకి దొరికాడు...

- ఇకనైనా లంచం తీసుకోవడం మానేయండి సారు...
- బూర్గంపహడ్ తహసిల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడి...
- రేషన్ కార్డు మంజూరికై లంచం డిమాండ్....
- 2,500 తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా దొరికిన టైపిస్టు....



పినపాక నియోజకవర్గం జూన్ 21(ఉదయం ప్రతినిధి): జోరుగాఇటీవల కాలంలో మధ్య దళారుల హవా బూర్గంపాడు తాసిల్దార్ కార్యాలయంలో... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహడ్ తహసిల్దార్ కార్యాలయంలో అవినీతిపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు దాడి నిర్వహించారు.
ఈ దాడిలో టైపిస్ట్, కంప్యూటర్ ఆపరేటర్ అయిన సిహెచ్. నవక్రాంత్ 2,500 లంచం తీసుకుంటుండగా ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.
బాధితుల సమాచారం మేరకు, రేషన్ కార్డ్ అప్లోడ్ చేసి ప్రాసెస్ చేయడానికి రూ. 4,000 లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. బాధితులు దీనిపై ఏసీబీకి ఫిర్యాదు చేయడంతో, అధికారుల తక్షణ స్పందనతో పక్కా వ్యూహం ప్రకారం తనిఖీ చేపట్టారు. ఈరోజు నవక్రాంత్ బాధితుల నుండి రూ. 2,500 లంచం తీసుకుంటుండగా, ఏసీబీ డిఎస్పి వై. రమేష్ ఆధ్వర్యంలో జరిపిన దాడిలో నేరానికి పాల్పడుతూ పట్టుబడ్డారు. అనంతరం నవక్రాంత్‌ను అదుపులోకి తీసుకొని మరింత విచారణ ప్రారంభించారు.
ఎవరైనా అధికారులు ప్రజలకు తమ పనులు చేయాలంటే డబ్బులు డిమాండ్ చేస్తే తప్పకుండా ఏసీబీని సంప్రదించాలని మీ యొక్క సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామని తెలియజేసిన ఏసీబీ డి.ఎస్. వై.రమేష్. నిందితుడి నీ అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టిన ఏసీబీ అధికారులు.

## రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో యోగ డే.

### యోగ మీరు చేస్తే సర్వరోగాలను మీకు దూరం చేస్తుంది. తాత ఐలోని.

నర్సంపేట జూన్ 21(ఉదయం ప్రతినిధి): నర్సంపేట పట్టణం లోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో ఉదయం యోగ డే ని పురస్కరించుకొని ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో యోగ డే జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సేవ ప్రముఖు తాత ఐలోని మాట్లాడుతూ యోగా అనేది 5000 సంవత్సరాలకు పూర్వం మన ఋషులు మునులు సంపాదించినటువంటి ఒక గొప్ప జ్ఞానం దాన్ని మన భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రస్తుత కాలమాన స్థితులలో మెకానిజం లైఫ్ నుంచి లైఫ్ ఒత్తిడి నుంచి దూరం తగ్గించుకోవడానికి ప్రపంచ దేశాలకు యోగాను పరిచయం చేసే పరిచయం చేయాలని ముఖ్య ఉద్దేశంతో ఐక్యరాజ్యసమితిలో యోగ యొక్క గొప్పతనాన్ని గురించి చెప్పడం జరిగింది. దీనిని ప్రపంచ దేశాలు జరుపుకోవాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. అందుకుగాను ఐక్యరాజ్యసమితి 2014 డిసెంబర్



నెలలో యోగాను ఇంటర్నేషనల్ యోగ డేగ జరుపుకోవాలని 175 దేశాలు ఆమోదించడం జరిగింది యోగా డేను సంవత్సర కాలంలో అత్యంత పగటివేల ఎక్కువగా ఉన్నటువంటి జూన్ 21 యోగ డేగ జరుపుకోవాలని నరేంద్ర మోడీ ప్రతిపాదించడం జరిగింది. అందుకు 175 దేశాలు ఒప్పుకోవడం జరిగింది సో ప్రతి సంవత్సరం మనము జూన్ 21న యోగాడే జరుపుకుంటున్నాము అని చెప్పడం జరిగింది. అలాగే ప్రభుత్వ బాలుర హై స్కూల్ యందు ప్రతిరోజు ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమాలు జరుగునని ఆసక్తి ఉన్నవారు పాల్గొనవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖండ బౌద్ధిక్ ప్రముఖు మరియు పుర ప్రముఖులు రాము, వినయ్ కుమార్ గుప్తా, రజిని మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

## లక్షెట్టిపేట కోర్టులో యోగా దినోత్సవ వేడుకలు

చెన్నూరు, జూన్ 21(ఉదయం ప్రతినిధి): 11వ ప్రపంచ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని వన్డే కౌంట్ డౌన్ కార్యక్రమంలో భాగంగా లక్షట్టిపేట కోర్టు ఆవరణలో యోగా దినోత్సవం శనివారం ఘనంగా జరుపుకున్నారు. జడ్జి కానమల్ల సాయికిరణ్ మాట్లాడుతూ ప్రపంచ యోగ దినోత్సవం రోజు భారతదేశంలో లక్షల మంది యోగా దినోత్సవం నిర్వహించి రికార్డు సృష్టించారని తెలిపారు. ఈ ఒక్కరోజు కాకుండా ప్రతిరోజు కనీసం 30 నిమిషాలు యోగా చేయాలని సూచించారు.

## హిందూ వైకుంఠధామానికి ప్రభుత్వ స్థలం కేటాయించండి...

### : ప్రజానాయకుడు ఆకుల సతీష్



కుత్బుల్లాపూర్, జూన్ 21,(ఉదయం ప్రతినిధి),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో హిందువుల కోసం గతంలో కలెక్టర్ ఇచ్చిన ఉత్తర్వులు ప్రకారం 10 ఎకరాలు వైకుంఠధామం కోసం సర్వే నెంబర్ 186లో, క్రీడలు, శారీరిక దృఢత్వం కోసం 5 ఎకరాల స్థలం మినీ స్టేడియం కోసం సర్వేనెంబర్ 334 లో కేటాయించాలని ఎమ్మార్వో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ కి ఫిర్యాదు చేసారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ నీజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో మూడు లక్షల హిందూ జనాభా గలిగిన నిజాంపేట్ కార్పొరేషన్ లో నిజాంపేట్, బాచుపల్లి, ప్రగతి నగర్ మూడు గ్రామాలకు కలిపి వైకుంఠధామం కోసం 10 ఎకరాల స్థలం కేటాయిస్తూ 2017లో అప్పటి కలెక్టర్ ఎం.వి.రెడ్డి కేటాయించడం జరిగింది. ఇందులో కేటాయించిన 10 ఎకరాల వైకుంఠధామ స్థలంలో ముస్లిం (3.ఎకరాలు) క్రిస్టియన్(3.20 ఎకరాలు) హిందువులకు (3.20ఎకరాలు) కేటాయిస్తూ ఆర్డిఓ మల్లయ్య 2020లో ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. కానీ ఇప్పటివరకు హిందువులకు వైకుంఠధామం కోసం ఒక ఎకరం కూడా కేటాయించలేదని హిందువుల వైకుంఠధామం కోసం 2020 ఆర్డిఓ ఉత్తర్వుల ప్రకారం 3.20 ఎకరాలు స్థలం వైకుంఠధామం కోసం సర్వే నెంబర్ 186 లో తక్షణమే కేటాయించాలనీ, ఐదు లక్షల జనాభా గలిగిన నిజాంపేట్ కార్పొరేషన్ లో పిల్లలు పెద్దలు ఆడుకోవడానికి క్రీడల అభివృద్ధి కోసం సర్వే నెంబర్ 334లో గాని 5 ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయించాలని కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం తక్షణమే హిందూ వైకుంఠధామం, మినీ స్టేడియం కోసం క్షేత్రస్థాయిలో మండల రెవెన్యూ అధికారులు ప్రభుత్వ స్థలం కేటాయించడానికి తగిన ఉత్తర్వులు తయారుచేసి, కేటాయింపులు చేయాలని రెవెన్యూ అధికారులకి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, ఎల్ల స్వామి, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుల ధ్రువీకరణ పత్రాలు అందక విద్యార్థులు నష్టపోతే బాధ్యత ఎవరిది.?



జయశంకర్ భూపాలపల్లి జూన్ 21(ఉదయం ప్రతినిధి) కుల ధ్రువీకరణ పత్రాలు అందక విద్యలో విద్యార్థులు నష్టపోతే బాధ్యత ఎవరిదో అధికారులే చెప్పాలని ఎమ్మార్పీఎస్ మహదేవపూర్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ ప్రశ్నిస్తూ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఎస్సీ రిజర్వేషన్ల వారీగా వెంటనే సర్టిఫికెట్లు జారీ చేయాలని డిమాండ్ చేశారు ఎస్సీ వర్గీకరణ అమలైనప్పటికీ మహాదేవపూర్ తాసిల్దార్ కార్యాలయం రిజర్వేషన్ వారిగా సర్టిఫికెట్లు జారీ కావడంలేదని ఆరోపించారు ఎస్సీ వర్గీకరణకు సంబంధించి ఇప్పటివరకు సర్కులేషన్ జీవో అమలు చేయకపోవడం ఎస్సీ కులాల వారికి విద్యార్థిని విద్యార్థులు చదువులో ఇబ్బంది పడే అవకాశాలు ఉన్నాయని రిజర్వేషన్ల వారీగా గ్రూపులుగా ఏర్పాటు చేసి విద్యార్థులు నష్టపోకుండా సర్టిఫికెట్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసినప్పటికీ అధికారికంగా ఇప్పటివరకు తహసిల్దార్ కార్యాలయంలో గ్రూప్ వారీగా ఎస్సీలకు సర్టిఫికెట్లు ఎందుకు జారీ చేయడం లేదు అనే విషయాన్ని అధికారులు చెప్పాల్సిన బాధ్యత ఉందని ఈ విద్యా సంవత్సరం లో విద్యార్థులు నష్టపోయే విధంగా ఉన్నాయని తక్షణమే జీవోను ఇంప్లిమెంట్ చేయాలని గ్రూప్ ల వారీగా ఎస్సీ వర్గీకరణ చట్టం ను అధికారులు పాటించి సర్టిఫికెట్లు మంజూరు చేయాలని చేశారు లేనిపక్షంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు

## సింగరేణి సీఎండీని కలిసిన సిర్పూర్ ఎమ్మెల్యే

సిర్పూర్, జూన్ 21(ఉదయం ప్రతినిధి): సింగరేణి సిఎండి బలరాంను సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు మర్యాద పూర్వకంగా కలిశారు. శనివారం హైదరాబాద్ నగరంలోని సింగరేణి భవన్లో సింగరేణి సిఎండి బలరాంను ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిసారు.
ఈ సందర్భంగా సింగరేణి సంస్థకు సంబంధించిన పలు అభివృద్ధి అంశాలపై చర్చించడం జరిగింది..

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకలు.

ఖానాపురం జూన్ 21(ఉదయం ప్రతినిధి): మండల కేంద్రంలోని ఎన్ హెచ్ 365 జాతీయ రహదారిపై తెలంగాణ ఉద్యమ సిద్ధాంత కర్త ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షుడు కోరే సుధాకర్, గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్ గౌడ్, బంధారపు శ్రీనివాస్ గౌడ్, సొసైటీ పర్సన్ నెంబర్ ఆబోతు అశోక్ యాదవ్, నాయకులు బుస అశోక్ యాదవ్, గుల్లపల్లి విజయ్, కోరే రాము, విజయ్, రాజ్ కుమార్, బోడ వీరు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడమే మోదీ ప్రభుత్వ లక్ష్యం

**వికసిత్ భారత్ సంకల్ప సభలో పాల్గొన్న బీజేపీ సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్**



హుస్నాబాద్ జూన్ 21(వుదయం ప్రతినిధి): హుస్నాబాద్ పట్టణంలోని గోదాం గడ్డ సుభాష్ నగర్లో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 11 సంవత్సరాల సుపరిపాలన పూర్తి అయిన సందర్భంగా బీజేపీ వికసిత్ భారత్ సంకల్ప సభ బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ హాజరై, ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ గత 11 సంవత్సరాలలో సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమ మార్గంలో ప్రధాని నరేంద్ర మోదీ అద్భుత నాయకత్వంతో భారత్ ప్రతి సవాల్ను ధైర్యంగా ఎదుర్కొంది. మన సైనికుల సాహసంతో సరిహద్దులు సురక్షితంగా ఉన్నాయన్నారు. ప్రపంచంలో అనిశ్చిత పరిస్థితుల్లో ఉన్నప్పటికీ భారత్ అభివృద్ధి చెందుతున్న గ్లోబల్ ఆర్థిక శక్తిగా ఎదుగోతుందని తెలిపారు. సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా ప్రయాస్, సబ్ కా విశ్వాస్ అనే మంత్రంతో ప్రతి పౌరుడిని అభివృద్ధి బాటలోకి తీసుకువచ్చారని పేర్కొన్నారు. దేశం మొత్తం వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకునే దిశగా ఏకతాటిపై ముందుకు సాగుతోంది. అంత్యోదయ తత్వంతో ప్రభుత్వం మోదీ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. పీఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద 81 కోట్ల మందికి ఉచిత బియ్యం, స్వచ్ఛ భారత్ ద్వారా 12 కోట్లకు పైగా మరుగుదొడ్ల నిర్మించడం ద్వారా ఆరోగ్యం, గౌరవం పెరిగిందని, ముద్ర యోజన, పీఎం స్వనిధి ద్వారా అట్టడుగు వర్గాల వారికి పెద్దయెత్తున ఆర్థిక సహాయం మోదీ ప్రభుత్వం అందజేసిందని తెలిపారు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి, మాట్లాడుతూ ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో భారత రక్షణ ఎగుమతులు 34 రెట్లు పెరిగి 23,622 కోట్లకు చేరాయని, ప్రచండ హెలికాప్టర్,

ఆకాశ్ క్షిపణి వ్యవస్థ, బ్రహ్మోస్ వంటి స్వదేశీ అభివృద్ధి చేసిన ఆయుధాలను సైనికులు విజయవంతంగా వినియోగించారన్నారు. ఇటీవల ఆపరేషన్ సింధూర్ తో భారత సైనిక దళాలు పాక్ ఆక్రమిత కాశ్మీర్ మరియు పాకిస్తాన్ ప్రాంతంలో 9 ఉగ్రవాద శిబిరాలు, 11 ఎయిర్ బేస్ లను ధ్వంసం చేసి, దేశ సైనికులు ధీరత్వాన్ని చూపారని, భారతీయలతో యుద్ధం చేయలేకా పాకిస్థాన్ తోక ముడిచిదన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దేశ భద్రతపై దృఢమైన మార్పు వచ్చిందని, సైనికులకు మా ప్రభుత్వం పూర్తి స్వేచ్ఛ ఇచ్చి, శత్రు దేశాన్ని గడగడ వణికించిందన్నారు,

ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోళ్లపెల్లి వీరాచారి, బీజేపీ సీనియర్ నాయకులు బొనగిరి రవి, వెల్దండి సంతోష్,కాదాసు నర్సయ్య, దీపికా, బోడిగే వెంకటేష్, ఆశాడపు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గాదాసు రాంప్రసాద్, కార్యదర్శి వేల్పుల నాగార్జున్, కోశాధికారి అకోజు అరుణ్ కుమార్, అధికార ప్రతినిధి నారోజు నరేష్, అక్కన్నపేట మండల కార్యదర్శి రాకేష్ రెడ్డి, బానోతు అనిల్ నాయక్,బీజేవైయం పట్టణ అధ్యక్షుడు పోలోజు రాజేందర్ చారీ, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు రైనా నాయక్, బీజేవైయం ఉపాధ్యక్షులు బొప్పిశెట్టి సాయికుమార్, కాంసాని లక్ష్మణ్, బూత్ అధ్యక్షులు పోగుల శేఖర్, బుర్ర రాజు, మల్లం ప్రశాంత్, ఎర్రబెల్లి ప్రశాంత్, జేరుపోతుల ఎల్లయ్య, నాయకులు దొంతరబోయిన సంతోష్, దాసరి లక్ష్మీ నారాయణ, వొద్దుల అశోక్, బీసా శ్రీకాంత్, నంగునూరి బాలయ్య, నాయకులు, ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు ముందే బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించాలి

**యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి**




వరంగల్ జూన్ 21 ( వుదయం ప్రతినిధి ) : బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన తరువాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి డిమాండ్ చేశారు. యంసిపిఐ(యు) వరంగల్ జిల్లా కమిటీ సమావేశం వరంగల్ ఓంకార్ భవన్ లో ఎగ్గని మల్లికార్జున్ అధ్యక్షతన జరిగింది. తొలుత ఇటీవల అనారోగ్యంతో మరణించిన పార్టీ కేరళ రాష్ట్ర కమిటీ సభ్యులు టి యన్ నారాయణన్ కి, నర్సంపేట పార్టీ డివిజన్ కమిటీ కుక్కల యాకయ్య కి, ప్రపంచంలో యుద్ధ దాడుల్లో మరణించిన ప్రజలకు, ప్రకృతి వైపరీత్యాల వలన మరణించిన వారందరికీ సమావేశం 2 నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా చేస్తున్న జనగణనలో కులగణన ఖచ్చితంగా చేయాలని, దీని వలన దేశంలో సామాజిక, ఆర్థిక, పరిస్థితులు స్పష్టంగా బట్ట బయలు అవుతాయని అందుకే జనగణన ఖచ్చితంగా చేయాలని అన్నారు. దేశంలో మధ్య భారతంను కేంద్రంగా చేసుకుని ఆదివాసీలను తుది ముట్టించెందుకు ఆపరేషన్ కగార్ పేరుతో జరుగుతున్న దాడులను నిలిపివేయాలన్నారు. అటవీ సంపదను కార్పోరేట్ శక్తులకు దారాదత్తం చేసే కుట్రతో మావొయిస్టుల పేరుతో ఆదివాసీలను అడవులను ఖాళీ చేసి టైగర్ జోన్ల పేరుతో ఆదివాసీల చట్టాలు అయిన పీసా చట్టం, 1/70 యాక్ట్, అటవీ హక్కుల చట్టాలను నిర్వీర్యం చేసే హక్కు కేంద్ర ప్రభుత్వంనకు లేకున్నా రాజ్యాంగ ఉల్లంఘనకు కేంద్ర ప్రభుత్వంవే పాల్పడి చట్టాలను నియంతృత్వ%శీ%గా తమ చేతుల్లోకి తీసుకొని ప్రజలపై యుద్ధం చేస్తూ కేంద్ర ప్రభుత్వం దిగ జారుతున్న తీరు బాధాకరం అని అన్నారు. ఇప్పటికైనా నక్సలిజం లేదా మావొయిస్టు సమస్య కానీ దేశంలో ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడుతున్న ఎర్రజెండా కమ్యూనిస్టు పార్టీ లను తుదముట్టించటం ప్రపంచంలో ఏ శక్తితో సాధ్యం కాదన్నారు. గతంలో 300 లకు పై పార్లమెంటు స్థానాలు గెలిచిన బిజెపి 2024 ఎన్నికల్లో బిజెపి కి 240 స్థానాల్లో గెలుపొందిన తీరు బిజెపి గుత్తాధిపత్యం దెబ్బ తినటం జరిగిందన్నారు. ప్రజాస్వామిక పార్లమెంటరీ ఎన్నికల ద్వారా అధికారంలోకి వచ్చిన బిజెపి, పార్లమెంటు, ప్రజాస్వామిక వ్యవస్థ ను దెబ్బ తీయుటకు పెద్ద కుట్ర చేస్తున్నది అని అదే విధానం బిజెపి ఇంకా కొనసాగిస్తే బస్మాసుర హస్తం అవుతుంది అని హెచ్చరించారు. ఇప్పటికైనా బిజెపి ఆపరేషన్ కగార్ ను ఆపివేయాలని, మావొయిస్టులతో శాంతి చర్చలు జరుపాలని అందుకోసం, రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చుటకు తక్షణమే అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి శాంతి చర్చల కు తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. యంసిపిఐ(యు)పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ పౌర హక్కుల పరిరక్షణ ఓంకార్ పాత్ర అనే అంశంపై ఈనెల 27న అన్ని వామపక్ష సామాజిక శక్తులతో కలిపి వరంగల్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించాలని, ఈనెల 28న స్థానిక సమస్యలు పరిష్కరించాలని ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మండల డివిజన్ కేంద్రాల్లో ఆందోళన చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కన్న%శీ% వెంకన్న కుసుంబ బాబురావు నాగెల్లి కొమురయ్య వంగల రాగసుధ కనకం సంధ్య నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ జిల్లా కమిటీ సభ్యులు మహమ్మద్ ఇస్మాయిల్ ఐతం నాగేష్ కలకోట్ల యాదగిరి మాలి ప్రభాకర్ అప్పన్నపురి నరసయ్య ఘటికే జమున తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం...

**సంపూర్ణ ఆరోగ్యంతోనే విధుల నిర్వహణ సక్రమం...**
**జగిత్యాల జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**
**జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో యోగా డే...**






జగిత్యాల జూన్ 21 (వుదయం ప్రతినిధి) ప్రాచీన కాల చరిత్ర కలిగిన యోగా తోనే సంపూర్ణ ఆరోగ్యం దాగివుందని ఇటీవలే ప్రపంచ దేశాలే గుర్తించడం తోనే అంతర్జాతీయ యోగా దినోత్సవంగా కీర్తించబడుతోందని జగిత్యాల జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ అన్నారు శనివారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన యోగ కార్యక్రమంలో జిల్లా ఎస్పి పోలీస్ అదికారులు సిబ్బంది పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యోగా విద్య ఒక అద్భుతమైన ప్రక్రియగా అభివర్ణిస్తూ మన భారతావని ప్రపంచానికి అందించిన ఆరోగ్య ఫలం యోగ అని పేర్కొన్నారు శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నిత్యం బిజీ బిజీ గా ఉండే అధికారులు సిబ్బంది నిత్యం యోగా సాధనతో తమ ఆరోగ్యంపై పట్టు సాధించవచ్చునన్నారు నిత్య జీవితంలో యోగాను భాగంగా చేసుకోవడం వలన సంపూర్ణ ఆరోగ్యంతో జీవించవచ్చునన్నారు ఇందులో ఎటువంటి సందేహం లేదని స్పష్టం చేశారు యోగాతో మనదేశానికి ప్రపంచంలో ఒక మంచి గుర్తింపు వచ్చిందని ఇది ప్రతీ భారతీయుడు గర్వపడే అంశం అని కొనియాడారు యోగతో జరిగే లాభాలను గుర్తించి అనుసరించాలన్నారు అధికారులు సిబ్బంది నిత్యం విధినిర్వహణలో ఉండటంతో తమ ఆరోగ్యం పట్టించుకోకపోవడంతో ఎన్నో రకాల అనారోగ్యాలకు గురవుతున్నారని ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు సమర్థవంతంగా సేవలందించగలమన్నారు మిగతా వ్యాయామాల లాగా కాకుండా ఎక్కడైనా ఎలాంటి వ్యాయామ పరికరాలు అవసరం లేకుండా ఆరోగ్యాన్ని మానసిక సమతుల్యత లభించే ఏకైక మార్గం యోగ తోనే సాధ్యం అని అన్నారు యోగా ద్వారా మెరుగైన జీవనం అద్భుతమైన శారీరక మానసిక ఆధ్యాత్మిక ఆరోగ్యం ఉత్తమ ఆలోచనలు కలుగుతాయన్నారు అధికారులు సిబ్బంది యోగాను దైనందిన జీవితంలో ఒక భాగంగా మార్చుకోవడం ద్వారా ఆనందకర జీవితాన్ని పొందగలరని అన్నారు ప్రతి ఒక్కరూ ప్రతి రోజూ అరగంట పాటు యోగా చేస్తే చాలా వరకూ లైఫ్ స్టైయిల్ అనారోగ్యం పాలుకాకుండా ఉండవచ్చునన్నారు ఈకార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు డిఎస్పీలు రఘు చందర్ రాములు ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ ఆరిఫ్ అలీ ఖాన్ శ్రీధర్ రామ్ నరసింహా రెడ్డి అనిల్ కుమార్ సుధాకర్ కరుణాకర్ రవి సురేష్ రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్ వేణు సైదులు ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# పోడు వ్యవసాయం ఆదివాసీల హక్కు

- పోడు ఉపాధి నుంచి ఆదివాసీలను దూరం చేయొద్దు
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



భద్రాద్రి కొత్తగూడెం జూన్ 21 (వుదయం ప్రతినిధి) : అడవులనే నమ్ముకొని పోడు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న వలస ఆదివాసీల భూములను లాక్కొని వారికి ఉపాధి లేకుండా చేయొద్దని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ప్రభుత్వాన్ని, అటవీశాఖ అధికారులను కోరారు. చుంచుపల్లి మండలం, పెనగడప పంచాయతి అటవీ ప్రాంతంలోని జగ్గారం, పాలవాగు, గడ్డిగుట్ట, జగ్గారం, మర్రిగూడెం ఆదివాసీ గూడేలను శనివారం అయన సందర్శించిన అనంతరం జగ్గారం గ్రామంలో అటవీశాఖ, ఆదివాసీ కుటుంబాలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సాబీర్ మాట్లాడుతూ దశాబ్దాల క్రితం బ్రతుకుదెరువుకోసం ఇతర ప్రాంతాల నుంచి వలసవచ్చిన ఆదివాసీ కుటుంబాలు పెనగడప శివారులో స్థిరనివాసాలు ఏర్పాటు చేసుకొని పోడు వ్యవసాయంపై జీవిస్తున్నారని, వీరికి అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు భూములపై హక్కులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై, జిల్లా అధికార యంత్రంగంపై ఉందన్నారు. చట్టం ప్రకారం ఒక్కో కుటుంబం తొమ్మిది ఎకరాలలోపే పోడు సాగుచేసుకొని జీవిస్తున్నారని, అటవీ శాఖా అధికారులు వీరిని పోడు నుంచి దూరం చేసే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. గతంలో వీరు సాగుచేసుకుంటున్న భూములను స్వాధీనం చేసుకోవడంతో మిగిలిని భూమిని నాలుగు గ్రామాలకు చెందిన 200 ఆదివాసీ కుటుంబాలు సాగుచేసుకొని జీవిస్తున్నారని, ఈ భూమిని సైతం లాక్కునే ప్రయత్నాలు చేయడం సరైంది కాదన్నారు. భూములను లాక్కునే ప్రయత్నాలు మానుకొని స్వేచ్ఛగా వ్యవసాయం చేసుకునే వెసులుబాటు కల్పించాలని, పోడు పట్టాలు మంజూరు చేయాలనీ కోరారు. సమావేశంలో సిపిఐ నాయకులు నీడలా సుధాకర్, మన్నెం వెంకన్న, కట్టా ఉదయ్, తాజుద్దీన్, కుంచం శ్రీనివాసరావు, మూతి శ్రీనివాస్, దస్తగిరి, ఖాసీం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# పటాన్చెరులో అంగరంగ వైభవంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

- హాజరైన వేలాదిమంది విద్యార్థులు, వివిధ వర్గాల ప్రజలు, అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు
- రెండు గంటల పాటు నిర్విరామంగా యోగా విన్యాసాలు.
- యోగా విశిష్టతను తెలిపేలా యోగా భంగిమలు.
- యోగా దినచర్యలో భాగం కావాలి
- ఆరోగ్యకరమైన జీవనశైలికి యోగా సువర్ణ అవకాశం
- పటాన్చెరు చరిత్రలోనే అతిపెద్ద యోగా డే వేడుకలు
- సమాజం నుండి డ్రగ్స్ ను వెలివేయాలి..
- పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి





సంగారెడ్డి, పటాన్చెరు జూన్ 21(వుదయం ప్రతినిధి): అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని మైత్రి మైదానంలో నిర్వహించిన యోగా దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. పటాన్చెరు చరిత్రలోనే మొట్ట మొదటిసారి వేలాదిమందితో కలిసి సామూహిక యోగా కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 6:30 నుండి 09:00 గంటల వరకు పతాంజలి యోగ సమితి శిక్షకుల సౌజన్యంతో రెండున్నర గంటల పాటు వివిధ రకాల యోగా భంగిమలు ప్రదర్శిస్తూ.. ప్రతి ఒక్కరిని భాగస్వాములు అయ్యేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. యోగ ప్రాముఖ్యతను తమ ఆసనాల ద్వారా వివరిస్తూ సంపూర్ణమైన ఆరోగ్య జీవనశైలికి యోగ ఏ విధంగా ఉపయోగపడుతుందో వివరించారు. ఈ సందర్భంగా పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మనిషి తన ఆరోగ్యం పై దృష్టి పెట్టకపోవడం మూలంగా మానసిక, శారీరక సమస్యలతో నిరంతరం బాధపడుతూ అనారోగ్యకరమైన జీవితాలను కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని నియోజకవర్గంలోని ప్రజలకు యోగ ప్రాముఖ్యతను తెలియజేయాలన్న సమున్నత లక్ష్యంతో.. మైత్రి మైదానంలో యోగ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. మనిషి నిత్యం ఎదుర్కొనే మానసిక, ఆరోగ్య సమస్యలకు సర్వరోగ నివారిని యోగ అని అన్నారు. యోగాకు కులం మతం ప్రాంతం జాతి లేదని, ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగమని తెలిపారు. యావత్తు ప్రపంచానికి భారతదేశం అందించిన మహోన్నత సాధనం యోగ అని అన్నారు. ఈ సందర్భంగా పటాన్చెరు సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన వారోత్సవాలను ఎమ్మెల్యే జిఎంఆర్ లాంచనంగా ప్రారంభించారు. విద్యార్థి దశనుండే మత్తు పదార్థాల వినియోగం, వాటి దుష్ఫలితాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రస్తుత సమాజంలో డ్రగ్స్ కల్చర్ ఎక్కువగా కొనసాగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి పౌరుడు తన బాధ్యతగా డ్రగ్స్ కి వ్యతిరేకంగా పోరాటం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎక్కడైనా ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్..

తొలిమలి దశ తెలంగాణ పోరాటంలో కీలకపాత్ర పోషించడంతోపాటు.. ప్రత్యేక తెలంగాణ సాధనకు తన జీవితాన్ని త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకొని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన యోగా దినోత్సవ వేడుకల్లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో పటాన్చెరు డిఎస్పి ప్రభాకర్, భారత్ స్వాభిమాన్ అధ్యక్షులు శ్రీధర్ రావు, పతంజలి యోగాసమితి రాష్ట్ర అధ్యక్షులు పస్పురి శివుడు, యోగ గురువు శివకుమార్, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర పథకాలు

**డీటీడీవో సౌజన్య**



వరంగల్ జూన్ 21( వుదయం ప్రతినిధి ) : గిరిజన గ్రామాలలో సామాజిక మౌళిక సదుపాయాలు ఆరోగ్యం, విద్య ,గిరిజనుల జీవన నాణ్యతను మెరుగు పరచడం లక్ష్యంగా ధర్తి ఆబాజం జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకంను కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందని వరంగల్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి , ఖానాపురం మండల ప్రత్యేక అధికారి సౌజన్య తెలిపారు. ఖానాపురం మండలంలోని భద్రుతండా , బోటీమీదితండాలలో ధర్తి ఆబాజం జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకం ,ప్రధానమంత్రి జన జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ పై అవగాహన సదస్సు జరిగింది. ఈసందర్భంగా సౌజన్య మాట్లాడుతూ భారత దేశ సామాజీక ఆర్థిక ప్రధాన స్రవంతిలోకి అనుసంధానించడానికి, గిరిజనుల ఆదాయ ఉత్పత్తి ,ఆర్థిక సాధికారత కోసం ప్రధానమంత్రి నరేంద్రమోడి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని విమర్శించారు. గిరిజనుల సంక్షేమం కోసం కేంద్రం అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించడానికే గిరిజన గ్రామాలలో సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జన జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ కింద ఆధార్ కార్డు నమోదు ,రేషన్ కార్డు ,నివాస ,కుల దృవీకరణ పత్రాలు ,పిఎం మాతృవందనయోజన ,మిషన్ ఇంద్రధనుష్ ,ముద్రయోజన ,కిసాన్ క్రెడిట్ కార్డు ,ఆయుష్మాన్ భారత్ ,టిబి ముక్త అభియాన్ ,పిఎం జన్ ధన్ యోజన ,పీఎం విశ్వకర్మ యోజన, పిఎం కిసాన్ తదితర అంశాలపై గిరిజనులకు అవగాహన కల్పించారు. ఈసమావేశానికి ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు కె.శ్యామల ,ఏ.రవి అధ్యక్షతన వహించగా ,ఖానాపురం తహశీల్దార్ నంగునూరు రమేష్ , ఎంపీడీవో సునీల్ కుమార్ , మెడికల్ ఆఫీసర్ జ్యోతి ,పశు వైద్య అధికారి శ్రీలక్ష్మి , వింధ్య , డిటిడీఓ ఎస్ ఆర్ పి తెజావత్ గంగయ్య ,వ్యవసాయ అధికారి శ్రీనివాస్ , ఐసిడిఎస్ అధికారులు, బ్యాంకు అధికారులు,మాజీ సర్పంచ్ లు ,మాజీ ఎంపిటీసీలు , గిరిజన ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల ఎజెండాగా స్థానిక సంస్థల్లో పోటీకి సిద్ధం : మడుపల్లి గోపాలరావు సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి,



మధిర జూన్ 21 (వృదయం ప్రతినిధి) మధిర బోడేపూడి భవన్ నందు సిపిఎం పార్టీ మధిర మండల కమిటీ సమావేశం పార్టీ సీనియర్ నాయకులు ఓట్ల శంకర్రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి మడుపల్లి గోపాలరావు ముఖ్యఅతిథిగా హాజరై నిత్యం ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్వహించే సిపిఎం పార్టీ ప్రజా సమస్యల పరిష్కారం కొరకు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా సమస్యలే రాజకీయ ఎజెండాగా పోటీ చేయాలని నిర్ణయించినట్లు తెలియజేశారు. డబ్బు మద్యం తప్పుడు హామీలు అధికారం బలంతో బూర్జువా పార్టీలు పోటీ చేస్తున్నప్పటికీ మధిర నియోజకవర్గంలో నీతివంతమైన పరిపాలన అందించడం కమ్యూనిస్టులకే సాధ్యమవుతుందని అందుకే కమ్యూనిస్టులను అధిక స్థానాల్లో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండల కార్యదర్శి మందా సైదులు మాట్లాడుతూ మండలంలో సిపిఎం పార్టీ శక్తి మేరకు పోటీలో ఉ ంటుందని అన్నారు అందుకు పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ మండల నాయకులు మందరపు ఉపేంద్ర రావు, నాయుడు శ్రీరాములు, ఉద్దండ సాహెబ్,వడ్రానపు మధు, చేగుండి వెంకాయమ్మ, గౌరాజ్ ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పర్వతగిరి విద్యార్థుల్లో న్యాయ విజ్ఞాన అవగాహన

**-మెజిస్ట్రేట్ శ్రీమతి బి. వెంకట చంద్ర ప్రసన్న.**





పర్వతగిరి,జూన్ 21 ( వృదయం ప్రతినిధి ) :పర్వతగిరి మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో ప్రిన్సిపల్ పి. అపర్ణ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి వరంగల్ అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ బి. వెంకట చంద్ర ప్రసన్న ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ... విద్యార్థులను తమ ప్రసంగంతో ఎంతో ప్రేరేపించారు. విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్న ఆమె ఉద్దేశ్యపూరిత ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది.ఆమె భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 39 ప్రకారం ఉచిత న్యాయ సలహాల ప్రాధాన్యతను వివరించగా, పిల్లలు అత్యంత ఆసక్తితో విన్నారు. అలాగే పోక్సో చట్టం గురించి విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించారు. చీఫ్ లీగల్ అడ్వైజర్ సురేష్ , పర్వతగిరి సీఐ బి. రాజగోపాల్ , ఎస్సై ప్రవీణ్ కుమార్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.విద్యార్థుల చురుకుదనాన్ని చూసి సీఐ మెచ్చుకుని అన్ని రంగాలలో రాణించాలని ఉ త్సాహపరిచారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు మెజిస్ట్రేట్ సమక్షాన్ని గర్వంగా భావిస్తూ, ఆమె మాటలతో ఎంతో ప్రేరణ పొందారు. ప్రిన్సిపల్ అపర్ణ విద్యార్థుల్లో న్యాయపరమైన అవగాహన పెంపొందించాలన్న దృక్పథంతో ఈ తరహా కార్యక్రమాలను నిర్వహించటం ఎంతో అభినందనీయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాలలో నేడు ప్రిన్సిపల్ పి.అపర్ణ గారి ఆధ్వర్యంలో తెలంగాణ విద్యాశాఖ రూపొందించిన ధీర ఆంటీ డ్రగ్ అండ్ వెల్నెస్ స్టేట్ లెవెల్ ర్యాలీస్ ప్రోగ్రాం నిర్వహించారు. పాఠశాల కళాశాలకు చెందిన 8 ,9 ,10 మరియు ఇంటర్మీడియట్ తరగతుల విద్యార్థినులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.

## భూమికి సంబంధించి రైతు విశిష్ట సంఖ్యను ఫామ్ రిజిస్ట్రీలో తమ పేరు నమోదు చేయించుకోవాలి.

**-పర్వతగిరి మండల వ్యవసాయ అధికారి ప్రశాంత్ కుమార్.**



పర్వతగిరి,జూన్ 21( వృదయం ప్రతిని : పర్వతగిరి మండల కేంద్రం కేంద్రంలో వ్యవసాయ అధికారి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ... మండల రైతులందరు తమ భూమికి సంబంధించి రైతు విశిష్ట సంఖ్యను ఏర్పాటు చేసుకోవడానికి ఫామ్ రిజిస్ట్రీలో తమ పేరు నమోదు చేయించుకోవాలన్నారు. భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం సంబంధించిన ఏ స్కీం కైనా వర్తించాలి అంటే ఈ నెంబరు ఉండడం చాలా అవసరం కావున రైతులు తమ పంట పట్టా పాస్బుక్, ఆధార్ నెంబరు మరియు ఆధార్కు లింకు అయిన మొబైల్ నెంబరు తీసుకుని రావలెను మీ సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు కలిసి ఎన్రోల్మెంట్ చేయించుకోగలరు దీని కోసము ఆ మొబైల్ నెంబరు ఉన్న సెల్ ఫోన్ తప్పకుండా తీసుకురావాలి ఎందుకంటే నమోదు చేసే ప్రక్రియలో భాగంగా మీకు ఓటీపీలు వస్తాయి ఆ ఓటీపీలు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి ఇచ్చినప్పుడే మీ ప్రక్రియ పూర్తవుతుంది కావున రాబోయే శుక్రవారం లోపే ఈ ప్రక్రియ పూర్తి చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ప్రశాంత్ కుమార్ తెలియజేసారు.

## యోగాలో నాగూర్ రావు తాత ఆదర్శం నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి



నారాయణపేట టౌన్ జూన్ 21(వృదయం ప్రతినిధి) యోగాలో నాగురావ్ తాతాను చూసి ఆదర్శంగా తీసుకొని తాను కూడా యోగా నేర్చుకుంటానని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని అభినందన గార్డెన్ లో శనివారం ఏర్పాటు చేసిన యోగ శిబిరంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యోగ ఆసనాలు అనంతరం నాగు రావు నామాజీ శీర్షాసనం వేయడంతో దానిని చూసి అందరూ ఆశ్చర్యపోయారు. కానీ నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి మాత్రం ఆయన వేసిన శీర్షాసనం చూసి నాగురావ్ తాతను ఆదర్శంగా తీసుకొని తాను కూడా యోగా నేర్చుకుంటానని తాత వయసులో ఉన్న ఆయన ఇలాంటి ఆసనాలు వేయడం చాలా గొప్ప విషయమని ఇక్కడ ఎవరు వేయాలని శీర్షాసనం ఆయన వేసినందుకు చాలా ఆనందంగా ఉంది అని అన్నారు. నేటి నుండి తాతను ఆదర్శంగా తీసుకొని యోగా నేర్చుకునేందుకు తాను సైతం ప్రయత్నిస్తానని ఆమె అన్నారు. అంతేకాక చిన్ననాటి నుండే యోగ నేర్చుకునేందుకు ప్రతి ఒక్క విద్యార్థి కృషి చేయాలని ఇందుకుగాను వారి తల్లిదండ్రులు పిల్లలకు సహకరించాలని ఆమె కోరారు. కాగా ఎలాంటి మందులు లేకుండా రోగం రాని ఆసనాలు అంటే ఒక యోగాలోనే ఉన్నాయని అలాంటి యోగాను ప్రతి ఒక్కరు నేర్చుకోవాలని ఆమె ఈ సందర్భంగా సభాముఖంగా అందరిని కోరారు. తాను డాక్టర్ అయినా కూడా ఆసనాల గురించి వివరిస్తున్నాను అంటే యోగాకు అంతటి గొప్పతనం ఉందని ఇలాంటి యోగాను ప్రతి ఒక్కరు నేర్చుకోవాలని అందుకు సంబంధించిన తగిన స్థలాన్ని జిల్లా కేంద్రంలో కేటాయించేందుకు తాను ప్రయత్నిస్తానని ఆమె ఈ సందర్భంగా పతాంజలి యోగ సమితి సభ్యులకు తెలిపారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ ఉత్సవాలు



మరికల్ మండల జూన్ 21 (వృదయం ప్రతినిధి) కేంద్రంలోని శనివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మరికల్ ఎస్సై రాములు హాజరయ్యారు ఆయనతోపాటు అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు ఆయన ఈ సమావేశంలో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చిన్న పెద్ద తేడా లేకుండా విద్యార్థులు అందరూ యోగ చేసుకోవాలని యోగ వల్ల మనసు ప్రశాంతత ఆరోగ్యంగా ఉంటామని ఆయన అన్నారు ప్రతి ఒక్కరు యోగ చేయడం వల్ల రోగాల బాధ నుండి కాపాడుకోవచ్చన ప్రతి ఒక్కరు ఉదయం లేవగానే కనీసం 20 నిమిషాలు యోగ చేయాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించండి

ధన్వాడ మండలం జూన్ 21 (వృదయం ప్రతినిధి) కేంద్ర పరిధిలోని కిష్టాపూర్ గ్రామానికి నారాయణపేట డిపో నుండి బస్సు సౌకర్యం కల్పించాలని శనివారం భీష్మ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె రాజ్ కుమార్ రెడ్డి నారాయణపేట డిపో మేనేజర్ లావణ్య కు వినతిపత్రం అందజేశారు ఆయన ఈ సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో చదివే విద్యార్థులకు ఉదయం సాయంత్రం టైములలో బస్సు సౌకర్యం లేక సరిగా స్కూళ్లకు కాలేజీకి అటెండ్ కావడానికి ఇబ్బంది గురవుతున్నారని ఆయన అన్నారు వెంటనే అధికారులు స్పందించి నారాయణపేట నుండి కిష్టాపూర్ వరకు బస్సులు నడపాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు

## అంగన్వాడి పిల్లలకు దుస్తుల పంపిణీ



మధిర జూన్ 21 (వృదయం ప్రతినిధి) మడుపల్లి హరిజనవాడ పాఠశాల ఆవరణములో గల అంగన్వాడీ 1వ సెంటరు పిల్లలకు ప్రభుత్వం ద్వారా ఇవ్వబడిన దుస్తులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంగనవాడి టీచర్,హెల్త్ నాగేశ్వరావుచే అందజేయడము జరిగింది.ఈ కార్యక్రమం ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగంపల్లి అప్పారావు మాట్లాడుతూ మొట్టమొదటిసారి ప్రస్తుత ప్రభుత్వ హయాంలోనే అంగనవాడిలోని చిన్నారులకు ఏకరూప దుస్తులు ఇవ్వడం ఎంతో హృదయానందాన్ని కలిగించిందని పౌష్టిక ఆహారంతో పాటు ఆట వస్తువులు,ఆహ్లాదకరమైన రంగురంగుల భవనమును, ఇట్టి విధానాన్ని ప్రతి ప్రభుత్వం కొనసాగిస్తే బాగుంటుందని అలాగే సరిపడ సిబ్బందినినియమించాలని కాంక్షించారు. మడుపల్లి హేబిటేషన్లోని ఎక్కువమంది పిల్లలు గల అంగన్వాడిగా ఉన్న ఈ కేంద్రమును అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమములో అంగన్వాడి ఉపాధ్యాయుని ముత్యాల లక్ష్మి, ఆయా పాఠశాల స్వచ్ఛంద విద్యా వాలంటీర్ అశోక్ కుమార్, ఆదూరి విజయ, ఏడవ వార్డు ఆశా వర్కర్ అరుణ అధిక సంఖ్యలో పిల్లల తల్లిదండ్రులు హాజరవడం జరిగింది.

## పేటలో ఘనంగా ప్రపంచ సంగీత దినోత్సవం



నారాయణపేట టౌన్ జూన్ 21(వృదయం ప్రతినిధి) కనుమరుగవుతున్న భారతీయ సాంప్రదాయకళలకు జీవం పోస్తున్నది బాలు అభిమాన సంఘమని సంగీతంలో మహొత్తరశక్తి దాగిఉందని చదువుతోపాటు చిన్నారులు తమకు నచ్చిన కళలు నేర్చుకోవాలని మాజీ మున్సిపల్ వైస్ చేర్మెన్, లయన్స్ క్లబ్ పాస్ట్ గవర్నర్ హరి నారాయణ్ బట్టడ్ జిల్లా సేవా బారతి ప్రతినిధి డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి అన్నారు. శనివారం బాలకేంద్రంలో బాలు అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహి పాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రపంచ సంగీత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు వినాయక నటరాజ సరస్వతి మాత చిత్రపటాలతో పాటు సంగీత వాయిధ్య పరికరాలకు పూజలు నిర్వహించి ప్రముఖ కూచిపూడి నృత్య కళా కారిణి డాక్టర్ దిపిక ప్రసాద్ శెట్టి, సీనియర్ గాయకులు చంద్రశేఖర్ హార్మోని వాయి ద్యకారుడు వసంత్ కుమార్ లను ఘనంగా సత్కారించారు.అనంతరం విద్యార్థులకు నోట్ పుస్తకాలు పండ్లు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు గీత విశ్వనాధ్,డాక్టర్ ప్రసాద్ శెట్టి, ఎంవి,నాగరాజు,సంగ నర్సింహులు, వసంత్ కుమార్, జ్ఞానా మృత తదితరులు పాల్గొన్నారు.

## యోగ సాధన తో పెంపు నా ఆరోగ్యం సాధ్యం యోగాతో శారీరక దృఢత్వం మానసిక ప్రశాంతత లభిస్తుంది

**-మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి.**





పర్వతగిరి,జూన్ 21( వృదయం ప్రతినిధి): పర్వతగిరి మండలం లో మండలంలో ఇంటర్నేషనల్ యోగా డే సందర్భాన్ని పురస్కరించుకొని ఏనుగల్లు ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు లింగారెడ్డి అధ్యక్షతన విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు యోగాసనాలలో పాల్గొన్నారు. వ్యాయామఉపాధ్యాయురాలు విద్యార్థులచేత వివిద యోగాసనాలు వేయించడం జరిగినది. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతు.... యోగాసనాలు మన పూర్వికులు మనకు అందించిన ఒక వరం. ప్రతీ రోజు యోగా చేయడం వలన శారీరక మరియు మానసిక వికాసాన్ని పొందవచ్చునని తెలిపారు. మనిషి ఆరోగ్యంగా ఉన్నట్లయితే అనేక విధాలుగా అభివృద్ధి పొందవచ్చుని తెలిపారు.ఈ సందర్భంగా వ్యాయామఉపాధ్యాయురాలు విజయలక్ష్మి ని సన్మానించడం జరిగినది . ఇట్టి కార్యక్రమంలో ఇన్ చార్జి ప్రధాన ఉపాధ్యాయులు నరసింహ రావు, ఉపాధ్యాయులు ఆనంద్ కుమార్, సదయ్య, భూక్య రాములు, రమేశ్ బాబు,మజ్హార్, కేశవులు, విజయలక్ష్మి మరియు మారి సంస్థ కోర్డినేటర్ రమాదేవి ,విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగ మన జీవితంలో ఒక భాగం కావాలి నారాయణపేట ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్



నారాయణపేట టౌన్ జూన్ 21(వృదయం ప్రతినిధి) అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పతాంజలి యోగా సమితి- భారత స్వాభిమాన్ ట్రస్టు ఆధ్వర్యంలో నారాయణపేట పట్టణంలోని అభినందన్ గార్డెన్స్ లో శనివారం ఉదయం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం-2025 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎమ్మెల్యే పర్ణికరెడ్డి, స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, బిజెపి రాష్ట్ర నేత నాగురావు నామాజీ, భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు తదితరులు హాజరై యోగాసనాలు వేశారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తన సందేశంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా అందరికీ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఐక్యరాజ్యసమితి యోగా ప్రాముఖ్యాన్ని గుర్తించి ప్రతి సంవత్సరం జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించిందన్నారు. నేడు ఎన్నో దేశాలలో యోగా దినోత్సవం జరపడం ద్వారా యోగా కు నిత్య జీవితంలో ఉన్న ప్రాధాన్యత తెలియజేస్తుందన్నారు. ప్రతి పాఠశాలలోనూ విద్యార్థులకు చదువుతో పాటు యోగా కూడా చేయించాలన్నారు. యోగా అనేది శారీరక వ్యాయామమే కాదు, ఒక జీవన విధానం అన్నారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా యోగా చేసి ఆరోగ్యంగా ఆనందంగా ఉ ండేలా చూసుకోవాల్సిన బాధ్యత మన అందరిదని చెప్పారు. మన ఆధ్యాత్మిక,శారీరక,మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఒక అద్భుతమైన సాధనం యోగ. నిత్యం యోగ సాధన ద్వారా మన జీవనశైలిని మెరుగుపరచుకుందాం అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ పర్నికా రెడ్డి మాట్లాడుతూ యోగ జీవన విధానంలో మన ఆరోగ్యానికి ఎంతో ఉ పయోగపడుతుందని తెలిపారు. యోగాను ప్రతిరోజు ఉదయం తప్పకుండా ఒక ఉద్యమంలో చేస్తే అందరి ఆరోగ్యం కూడా బాగుంటుందన్నారు. యోగా వల్ల కలిగే శారీరక, మానసిక, ఆధ్యాత్మిక, ఆరోగ్య ప్రయోజనాల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, అలాగే ఆచరించాలన్నారు.

## యోగాసనాలు మన పూర్వీకులు మనకు అందించిన ఒక వరం.

**-విద్యార్థి దశ నుండి యోగా చేయడం వలన జీవితంలో మనిషి దృఢంగా ఉ ండును.**
**-పర్వతగిరి జెడ్పిహెచ్ఎస్. హెడ్మాస్టర్ పాక రమేష్ బాబు..**



పర్వతగిరి,జూన్ 21 ( వృదయం ప్రతినిధి ) :ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని జడ్.పి.హెచ్.ఎస్ పర్వతగిరి పాఠశాలలో పర్వతగిరి గ్రామపంచాయతీ సిబ్బంది, స్థానిక వైద్యశాల మెడికల్ ఆఫీసర్స్, జడ్.పి.హెచ్.ఎస్ పర్వతగిరి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులతో ప్రపంచ యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు మాట్లాడుతూ... ఎర్త్ వన్ హెల్త్ వన్ అనే నినాదంతో ప్రపంచవ్యాప్తంగా మన భారతీయ యోగ ద్వారా ఆరోగ్య ప్రపంచాన్ని సృష్టించాలని అందుకు ప్రపంచంలోని ప్రతి పౌరుడు ప్రతిరోజు యోగా ధ్యానం పాటించాలని కోరారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉదయ్ కుమార్ గారు మాట్లాడుతూ యోగాసనాల వల్ల శారీరక మానసికఆరోగ్యకరమైన సమాజం ఏర్పడుతుందని రోగాల బారిన పడకుండా సంపూర్ణ ఆయుష్మాన్ భారత్ నిర్మించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి రఘు గారు కారోబార్ మేడిశెట్టి కరుణాకర్ వ్యాయామ ఉపాధ్యాయులు పి అనిల్ కుమార్, బి సురేష్ మరియు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మార్చురీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జారె



అశ్వరావుపేట, జూన్ 21 (వృదయం ప్రతినిధి): అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని పెరాయిగూడెం గ్రామంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆవరణంలో నూతనంగా నిర్మించిన మార్చురీ భవనాన్ని స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ అధికారికంగా ప్రారంభించారు ఈ సందర్భంగా అదే ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులను స్వయంగా పరిశీలించారు పనుల పురోగతిని ఇంజినీరింగ్ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పలుశాఖల అధికారులు మండల మాజీ అధ్యక్షులు తుమ్మా రాంబాబు , మండల నాయకులు జూపల్లి రమేష్ ,మొగళ్లపు చెన్నకేశవరావు , జేష్ఠ సత్యనారాయణ , మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# క్షేత్రస్థాయిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు పటిష్టంగా అమలు కావాలి

**-ప్రభుత్వ పథకాల అమలుతోనే అభివృద్ధి, సంక్షేమం**
**-వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**
**-హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ)సమావేశం**
**-సమావేశం లో పాల్గొన్న మండల వైస్ ఛైర్మన్ బండా ప్రకాష్, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కలెక్టర్ స్నేహ శబరీష్, జిల్లా అధికారులు**





హనుమకొండ, జూన్ 21(వుదయం జిల్లా ప్రతినిధి) : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలు చేయాలని జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ)ఛైర్మన్, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ)సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్ వ్యవసాయానికి సంబంధించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించగా వీటిపై వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న రైతు భరోసా పథకంతో పాటు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న కృషి సమ్మాన్ నిధి, కృషి సించయ్ యోజన పథకాలు రైతులకు అందే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలోని వివిధ మండలాల్లో పామాయిల్ సాగుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని, జిల్లాలో ఎక్కువ మంది రైతులు ఎక్కువమంది రైతులు సాగు చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ సబ్సిడీ ఎక్కువగా ఉన్న పామాయిల్ సాగులో రైతులను ప్రోత్సహించే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు.పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ నకిలీ విత్తనాలు, ఎరువులను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య వైద్య ఆరోగ్యశాఖ అంశాలు సంబంధించి వివరాలను వెల్లడించగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎక్కువ సంఖ్యలో డెలివరీలు పెరిగే విధంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలన్నారు. వీఎంఆర్ఎఫ్ ఎంతమంది తీసుకుంటున్నారనే వివరాలను, క్యాన్సర్ స్క్రీనింగ్ ద్వారా గుర్తించిన వారి వివరాలను, వారికందిస్తున్న వైద్య సేవలు, కోలుకున్న వారి వివరాలను వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అందజేయాలన్నారు. వచ్చే దిశ మీటింగ్ నాటికి క్షేత్రస్థాయిలో పరిశీలించిన అంశాలు, శాఖలకు సంబంధించిన అన్ని వివరాలు ఉండేలా అధికారులు చూసుకోవాలని అన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన ప్రసూతి సేవలను అందించాలన్నారు. పల్లె, బస్తీ దావఖానాల ద్వారా నాణ్యమైన వైద్య సేవలను అందించాలన్నారు. శాసన మండలి వైస్ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ కార్డుల వినియోగించుకుంటున్న వారి సంఖ్యను ఎంత అన్నది గుర్తించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఎక్కువ శాతం డెలివరీలు అయ్యే విధంగా గ్రామాలలో ఆశా కార్యకర్తల ద్వారా విస్తృత అవగాహన కల్పించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. జిల్లా సంక్షేమ అధికారి జయంతి మహిళా శిశు సంక్షేమ శాఖ సంబంధించిన వివరాలను వివరించగా దీనిపై ఎంపీ కడియం కావ్య స్పందిస్తూ బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో మరిన్ని అదనపు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆరోగ్యం అంటే శారీరక, మానసిక పరిస్థితులు బాగుండే విధంగా అవగాహన కల్పించాలన్నారు. కడియం శ్రీహరి మాట్లాడుతూ గర్భిణీలు ఆరోగ్యవంతంగా ఉండేలా, ఆరోగ్యవంతమైన పిల్లలకు జన్మనిచ్చేలా వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్ అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్ ఐసిడిఎస్ ద్వారా బరువు తక్కువగా ఉన్న పిల్లలకు సరైన పోషకాహారాన్ని అందించి సాధారణ స్థితికి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. గర్భిణీలు, బాలింతల సంఖ్యలో వ్యత్యాసం ఉందని, వాటిని సరిచూసుకోవాలని సూచించారు. సఖి కేంద్రం పరిధిలో ఇప్పటివరకు మహిళలు శిశువులకు అందించిన సేవల గురించిన వివరాలుతోపాటు బాధిత మహిళలు, శిశువులకు సంబంధించిన కేసుల వివరాలను అందజేయాలన్నారు. మహిళా శిశు సంక్షేమ కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని, శాఖ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. బాల్యవివాహాలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి అక్షయ పాత్ర ఫౌండేషన్ ద్వారా అంగన్వాడీ కేంద్రాలకు భోజనం ఎలా అందుతుందని, పర్యవేక్షణ చేస్తున్నారా అని జిల్లా సంక్షేమ అధికారిని అడిగి తెలుసుకున్నారు. పోషణ అభియాన్ లో ఏఏ ఆహార పదార్థాలను ఇస్తున్నారనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రాలపై జిల్లా అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. జిల్లా విద్యాశాఖకు సంబంధించిన అంశాలపై ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పందిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం తక్కువగా ఉందని, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం ఎక్కువగా ఉందని, ఇది సరైంది కాదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండేలా విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జాతీయ విద్యా విధానం ప్రకారం స్టూడెంట్ టీచర్ రేషియో ప్రకారం కూడా లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ స్కూల్స్ ప్రారంభించినట్లయితే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందన్నారు. మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్ మాట్లాడుతూ జిల్లాలో ఎంతమంది ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల నమోదు తక్కువ కావడానికి కారణాలు ఏంటని అడిగారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ, ప్లే స్కూల్స్ ఎక్కువగా ఉండే విధంగా చొరవ తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలతో పోటీపడే విధంగా విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు ఉన్నప్పటికీ విద్యార్థుల నమోదు శాతం తక్కువగా ఉందన్నారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతం తక్కువగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు నమోదు శాఖాన్ని మరింత పెంచే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించిన వివిధ కార్యక్రమాలను గురించి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ వివరించగా దీనిపై కడియం శ్రీహరి స్పందిస్తూ రాంపూర్ మడికొండ ప్రాంతాల మధ్య ఉన్న డంపింగ్ యార్డ్ తో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారం కోసం పరిశీలించి తదుపరి చర్యలు చేపట్టాలని. హుజూరాబాద్ ప్రాంతం వైపు డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు ప్రతిపాదన ఉందని, దీనిపై పరిశీలన చేయాలని కమిషనర్ కు సూచించారు. అమృత్ పథకం గురించి మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్ మాట్లాడుతూ అమృత్ పథకం కింద నిధులు ఉన్నాయని, అదేవిధంగా స్మార్ట్ సిటీ పనులను పూర్తి చేయాలన్నారు. ఎంపీ కడియం కావ్య స్పందిస్తూ అమృత్ 2.0 నిధులు తక్కువగా ఉన్నాయని అన్నారు.
మైనింగ్ శాఖకు సంబంధించి ఏడి రవిశంకర్ వివరాలను వెల్లడించగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మండలి వైస్ ఛైర్మెన్ బండా ప్రకాష్ మాట్లాడారు. వివిధ శాఖల అధికారులతో సమీక్ష అనంతరం దిశ కమిటీ ఛైర్మన్, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా నిధులు వచ్చే అవకాశం ఉన్నందువలన వచ్చే దిశ కమిటీ సమావేశంలో వివిధ శాఖల అధికారులతో పాటు రైల్వే, పర్యాటక, దేవాదాయ, ఆర్కియాలజీ శాఖలు, యూనివర్సిటీ అధికారులు పాల్గొనాలన్నారు. జులై 21న పార్లమెంట్ సమావేశాలు ఉన్నందువలన వివిధ శాఖల అధికారులతో అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సమీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివిధ పథకాల ద్వారా ఇప్పటివరకు వచ్చిన నిధులు, ఇంకా రావాల్సిన వాటిపై అధికారులను పూర్తి సమాచారం అడిగి తెలుసుకుంటున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలు చేసేందుకు కేంద్ర మంత్రులను కూడా కలిసే అవకాశం ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి ఆయా శాఖలు తమకు సమాచారం ఇచ్చినట్లయితే వాటిని పరిశీలించిన తదుపరి అమలు చేసేందుకు ఉపయోగపడుతుందన్నారు. వచ్చే దిశ కమిటీ సమావేశం నాటికి సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, వాటి స్థితిగతులపై పూర్తిస్థాయి నివేదికలతో పాల్గొనాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ఏవేవి ఉన్నాయి, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి తులనాత్మక పరిశీలన చేసి వాటి పూర్తిస్థాయి వివరాలతో సమావేశంలో పాల్గొనాలన్నారు. సమావేశం ముందునాటి రోజు వరకు సంబంధిత శాఖల అధికారులు అన్ని వివరాలతో హాజరుకావాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ దిశ కమిటీ సమావేశానికి సంబంధిత శాఖల అధికారులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలు, అమలు జరుగుతున్న తీరు, వాటి పురోగతి..ఇలా అన్ని వివరాలతో సమావేశానికి హాజరై వెల్లడించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకలు



జయశంకర్ భూపాలపల్లి జూన్ 21(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ మండల టఫ్ ఆధ్వర్యంలో శనివారం ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టఫ్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం ప్రొఫెసర్ జయశంకర్ తన జీవితాన్ని పణంగా పెట్టాడని ప్రొఫెసర్ జయశంకర్ కృషితోనే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తను చేసిన కృషిని వాళ్లు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టఫ్ మండల అధ్యక్షుడు సట్ల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కలికోట దేవేందర్, రాష్ట్ర అధికార ప్రతినిధి అయుబుద్దిన్,టాప్ సీనియర్ నాయకులు అన్కారి ప్రభాకర్,మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, మహాముత్తారం మండల అధ్యక్షుడు ఇంతియాజ్ బేగ్, తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతల తోడ్పాటు అభినందనీయం



యాదాద్రి భువనగిరి / జూన్ 21 వుదయం పతినిధి – మోత్కూర్ లో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు ఏర్పాటుకు దాతలు తోడ్పాటున అందించడం అభినందనీయమని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ జి లక్ష్మి నరసింహ రెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముఖద్వారం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పాఠశాలలో చదువుకున్న ఎందరో పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తూ తోడ్పాటు అందిస్తున్నారని ఈ పాఠశాలలో సుదీర్ఘకాలం ప్రధానోపాధ్యాయులుగా పని చేసిన కీర్తిశేషులు తాడూరు కృపాకర్ రెడ్డి జ్ఞాపకార్థం తాడూరు మనోరంజన్ రెడ్డి దాతగా సుమారు రెండున్నర లక్షలు ఇచ్చి ముఖద్వారం ఏర్పాటు చేశారని అన్నారు. కార్యక్రమంలో ముందుగా నిర్మాణ దాత మనోరంజన్ రెడ్డి ద్వారాన్ని రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీపి రెడ్డి గోపాల్ రెడ్డి అధ్యక్షుతన కార్యక్రమంలో డాక్టర్ రామారావు వివిధ పార్టీల నాయకులు పైళ్ల సోమిరెడ్డి గుండగోని రామచంద్రు మాజీ సర్పంచి బయ్యాని పిచ్చయ్య రెడ్ క్రాస్ ప్రతినిధులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి చేతరాశి అంజయ్య సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల నిర్మాణాలు చేపట్టి ప్రజల ఇబ్బందులు తొలగించండి.

**-తహసిల్ చౌరస్తా నుండి టవర్ రోడ్డు.**
**-టవర్ నుండి గంజి రోడ్డు రోటరీ పార్క్ పక్కన ఉన్న రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి.**
**-నాణ్యత గల ప్రమాణాలతో కూడిన రోడ్ల నిర్మాణాలు చేపట్టండి.**
**-జిల్లా కలెక్టర్కు లేఖ రాసిన 35వ వార్డు కౌన్సిలర్ హనుమాండ్ల జయశ్రీ**



జగిత్యాల జూన్ 20 (వుదయం ప్రతినిధి) జగిత్యాల మున్సిపాలిటీకి సంబంధించి జగిత్యాల పట్టణ ముఖ్య కూడలి తహసిల్ చౌరస్తా నుండి టవర్ టవర్ నుండి గంజి రోడ్డులలో అనునిత్యం కొన్ని వేల మంది వివిధ గ్రామాల ప్రజలు నడిచే రోడ్డు ఇప్పటివరకు జగిత్యాల మున్సిపాలిటీ నుండి 100 కోట్లు ఖర్చుపెట్టి అభివృద్ధి చేస్తున్న ముఖ్యంగా ప్రజలకు అవసరమైన రోడ్లను వదిలి మిగతా పట్టణమంతా అభివృద్ధి చేస్తున్నాం గతంలో ఈ రోడ్డుల గురించి గతంలో కలెక్టర్కు దరఖాస్తు కూడా అందజేయడం జరిగింది దరఖాస్తు ఇచ్చిన ఇప్పటి వరకు రోడ్డు వేయలేని పరిస్థితి ఈ రోడ్డు సిసి రోడ్లు రోడ్ల మధ్యన సిసి ల గ్యాప్ లు వచ్చి కొన్ని వందల బండ్ల టైర్లు ఆ గ్యాబ్ లో ఇరుక్కుని పడటం జరుగుతుంది ఎంతోమంది భార్యాభర్తలు బండ్ల మీద నుండి పడి గాయాల పాలయ్యారు మున్సిపల్ అధికారులకు ఈ రోడ్డు కనబడటం లేదా? టెక్నికల్ గా ఎక్కడ రోడ్డు అత్యవసరం అనేది తెలిసి కూడా చూసి చూడనట్లు వివరిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాట పాడటం భావ్యం కాదు ముఖ్యంగా పార్కుపక్క సందులో కొన్ని వేల మంది నడుస్తుంటారు ఎందుకంటే ఆ రోడ్డు కొత్త బస్టాండ్ రోడ్డు నుండి యావ రోడ్డును కలుపుతూ ఉన్న రోడ్డు ఆ రోడ్డు గుప్తాల్ గా ఉండటంతో స్కిట్ అయి పడడం వర్షం పడినప్పుడు గుంతలు ఏర్పడక ఎంతోమంది పడి గాయాల పాలవుతున్నారు ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు వెనువెంటనే ఈ రోడ్లను పరిశీలించి యుద్ధ ప్రాతిపదికగా తీసుకొని రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని తహసిల్ చౌరస్తా నుండి టవర్ టవర్ నుండి గంజి రోడ్డు వరకు ఉన్న సిసి రోడ్లు గతంలో దాదాపు 24 సంవత్సరాల క్రితం వేసిన రోడ్డు కావున ఇప్పుడు వేస్తున్న బీటీ రోడ్డు కేవలం సంవత్సరం లోపలనే పూర్తిగా పాడవుతున్నాయి టవర్ నుండి మంచినీళ్ల బావి వైపు వేసిన బీటీ రోడ్డు ఇందుకు ఉదాహరణ కావున ప్రజల సౌకర్యం కోసం ఎక్కువ సంవత్సరాలు టైప్ ఇచ్చే సిసి రోడ్లు మాత్రమే కావాలి ఇంజనీరింగ్ అధికారులను అడిగితే సిసి రోడ్లమీద బీటి రోడ్లు వేస్తే ఆగవని ఒక దగ్గర చిన్నగా కట్ అయి లేయర్ పోతే మొత్తం రోడ్ అంతా చెడిపోతుందని తెలియజేశారు కావున టెక్నికల్ గా సిసి రోడ్డు మీద సిసి రోడ్డు వేయాలని తహసిల్ చౌరస్తా నుండి టవర్ టవర్ నుండి గజ్జి చౌరస్తా వరకు ఉన్న రోడ్లలో సిసి రోడ్లు వేయాలని పార్కు ప్రక్కన సంధిలో కూడా యుద్ధ ప్రాతిపదికన సిసి రోడ్డు నిర్మాణాలు చేపట్టి ప్రజల ఇబ్బందులను తొలగించాలని పట్టణ ప్రజలందరి పక్షాన కోర్టులు జిల్లా కలెక్టర్ కు లేఖ రాసినట్లు 35వ వార్డు కౌన్సిలర్ హనుమాండ్ల జయశ్రీ తెలిపారు

# అక్రమ సంబంధం అనే అనుమానంతో హత్యకు దారి

**-నిందితుడు రంగస్వామిని అరెస్ట్ చేసి రిమాండ్ తరలింపు**
**-డీఎస్పీ మొగులయ్య**



గద్వాల జూన్ 21 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా కేటీ దొడ్డి మండలం, పాతపాలెం గ్రామంలో ఈనెల 16న జరిగిన బోయ అనిత అనే మహిళ అనుమానస్పద మృతిలో అదే గ్రామానికి చెందిన రంగస్వామి అనే వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసును సంబంధించి డీఎస్పీ మొగులయ్య విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేటిదొడ్డి మండలం పాతపాలెం గ్రామానికి చెందిన అనిత, రంగస్వామి మధ్య గత కొద్దిరోజులుగా అక్రమ సంబంధం నడిచేదని ఈ మధ్య కాలంలో అనిత తీరులో మార్పు గమనించిన రంగస్వామి అనితను అనుమానించి గొంతు నులిమి హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించాడని డిఎస్పీ తెలిపారు. కేటీ దొడ్డి పోలీసులు అనుమానస్పద కేసుగా నమోదు చేసుకుని విచారణ చేపట్టగా రంగస్వామిపై అనుమానం రాగా పోలీసులు రంగస్వామిని విచారించగా అనితను తనే హత్య చేసినట్టు అంగీకరిచ్చినట్టు దీంతో రంగస్వామిని అరెస్ట్ చేసి నేడు రిమాండ్ కు తరలిస్తునట్టు డీఎస్పీ మొగులయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో గద్వాల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ టంగుటూరి శ్రీను, కేటి దొడ్డి ఎస్ఐ బిజ్జ శ్రీనివాసులు వారి సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం.!

**-యోగ వల్ల మానసిక ఒత్తిడి తగ్గి ఏకాగ్రత పెరుగుతుంది**
**-ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి చంద్రమౌళి**






హనుమకొండ, జూన్ 21(వుదయం జిల్లా ప్రతినిధి) : పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ %ఉ% పీజీ కళాశాల (అటానమస్) హనుమకొండలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2,3 , ఫిజికల్ ఎడ్యుకేషన్ ,హెల్త్ క్లబ్ మరియు జువాలజీ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం రోజున అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి చంద్రమౌళి మాట్లాడుతూ యోగా కొన్ని వేల సంవత్సరాల క్రితం భారతీయుల జీవన విధానం అని, నిత్యం యోగా చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని మానసిక ఒత్తిడి తగ్గి ఏకాగ్రత పెరుగుతుందని అన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన యోగా శిక్షకులు అన్నమనేని సునీత మాట్లాడుతూ, యోగా వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం బాగుంటుందని , ఒత్తిడి తగ్గి, నిద్ర మెరుగవుతుందని హార్మోన్ల సమతుల్యత ఏర్పడుతుందని, ప్రాణాయామం వంటి శ్వాస వ్యాయామాలు ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పెంచుతాయని, రోగనిరోధక శక్తిని పెంచుతుందని, జీర్ణక్రియను మెరుగుపరుస్తుందని మరియు గుండె ఆరోగ్యంగా ఉండేలా చేస్తుందని యోగ ప్రాముఖ్యతను, ప్రయోజనాలను వివరించారు. తదనంతరం సూర్య నమస్కారాలు, ఆసనాలు వేయించి, ప్రాణాయామం చేయించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా. జి సుహాసిని, ఐ క్యు ఏసీ కోఆర్డినేటర్ డా. సురేష్ బాబు, అకడమిక్ కోఆర్డినేటర్ డా. ఎం అరుణ ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఈ. కవిత, రామా రత్నమాల, డా. వి. మమత, ఫిజికల్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ జి జ్యోతి, హెల్త్ క్లబ్ కోఆర్డినేటర్ పి. సుభాషిణి, అధ్యాపకులు మధు,డా.లక్ష్మీ కాంతం , డా.సునీత, పి. అరుణ,రాజేశ్వరి, డా. శ్రీనివాస్, డా. జి. రేణుక, బాలరాజు, శ్రీలత,సారంగపాణి,ఉదయశ్రీ, ,రాజిరెడ్డి,రాంరెడ్డి, యుగంధర్, సమత , సుమలత, ప్రతిభ,భారతి,అరుణ మరియు భోధన బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయంతం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతి ప్రధానం చేశారు.

# వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో యోగ దినోత్సవ వేడుకలు



జయశంకర్ భూపాలపల్లి జూన్ 21(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ పలిమేల మండలాల వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శనివారం యోగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బ్రాహ్మణపల్లి, బొమ్మాపూర్ సబ్ సెంటర్ లలో లో డాక్టర్ సుస్మిత ఆధ్వర్యంలో యోగ కార్యక్రమాలు నిర్వహించారు మరోవైపు పలిమేల కేజీబివి పాఠశాలలో డాక్టర్ శరత్, హెచ్ ఎస్ మాషుఖ్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థినిలకు యోగ ఆసనాలను నేర్పించి యోగ ప్రాముఖ్యత గురించి పిల్లలకు వివరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తన జీవన శైలిలో ప్రతి రోజు యోగ చేయటం అలవాటు చేసుకోనినచో వ్యాదులు దరిచేరాకుండా ఉండి మానసిక ప్రశాంతత పొంది ఆరోగ్యాంగా ఉంటారని యోగ ప్రాముఖ్యత గురించి వివరించారు ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ నీరజ, హెల్త్ సూపర్ వైజర్ సమ్మక్క,స్టాఫ్ నర్స్ లు కీర్తి, స్వరూప, హెల్త్ అసిస్టెంట్ అడప రాజరమణయ్య,హెచ్ యం లు రాజేందర్, శ్యామ్,ఏ ఎన్ యం సుశీల, వెంకటమ్మ, రాజమణి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.




# బిజినెస్



## 9 నెలల కనిష్టానికి.. మేలో కీలక రంగాల ఉత్పత్తి మందగింపు

భారత ఆర్థిక వ్యవస్థలో మందగమనం స్పష్టమవుతోంది. ఈ ఏడాది మేలో అత్యంత కీలకమైన ఎనిమిది ప్రధాన పరిశ్రమల రంగాల ఉత్పత్తి పడకేయడమే ఇందుకు నిదర్శనం. గడిచిన నెలలో మౌలిక వసతుల రంగాలు ఉత్పత్తి ఏకంగా 0.7 శాతానికి మందగించినట్టు శుక్రవారం కేంద్ర ప్రభుత్వ గణాంకాలు వెల్లడించాయి. ఇది తొమ్మిది నెలల కనిష్ట స్థాయి కావడం గమనార్హం. సిమెంట్, ముడి చమురు, సహజ వాయువు, ఎరువులు, విద్యుత్, బొగ్గు, స్టీల్, రిఫైనరీ తదితర ప్రధాన రంగాలు గతేడాది ఇదే మేలో ఏకంగా 6.9 శాతం వృద్ధిని కనబర్చాయి. ఇంతక్రితం 2024 ఆగస్టులో అత్యల్పంగా మైనస్ 1.5 శాతం వృద్ధి చోటు చేసుకుంది. ఆ తర్వాత భారీ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. మొత్తం పారిశ్రామిక ఉత్పత్తి సూచీలో వీటి వాటా 40.27 శాతంగా ఉంది. వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ శుక్రవారం విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. ముడి చమురు, సహజ వాయువు, ఎరువులు, విద్యుత్ రంగాల ఉత్పత్తి భారీగా పడిపోయింది. ఈ ఏడాది మేలో సిమెంట్ రంగం 9.2 శాతం వృద్ధిని కనబర్చింది. స్టీల్ ఉత్పత్తి 6.7 శాతంగా పెరిగింది. బొగ్గు, రిఫైనరీ ఉత్పత్తులు వరుసగా 2.8 శాతం, 1.1 శాతం చొప్పున రాణించాయి. ముడి చమురు ఉత్పత్తి 1.8 శాతానికి మందగించింది. సహజ వాయువు 3.6 శాతానికి తగ్గింది. ఎరువుల ఉత్పత్తి 5.9 శాతానికి, విద్యుత్ 5.8 శాతానికి పరిమితమయ్యాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి మే కాలంలో కీలక రంగాల ఉత్పత్తి ఏకంగా 0.8 శాతానికి క్షీణించింది. ఇంతక్రితం ఏడాది ఇదే సమయంలో 6.9 శాతం రికార్డ్ వృద్ధి చోటు చేసుకుంది. అధిక ధరలు, నిరుద్యోగం, ప్రజల ఆదాయాలు తగ్గడం తదితర పరిణామాలు వస్తు డిమాండ్‌ను దెబ్బతీస్తున్నాయి. దీంతో కొనుగోళ్లు తగ్గుతున్నాయి. ఈ ప్రభావం కీలక మౌలిక వసతుల రంగాల ఉత్పత్తిపై ప్రభావం చూపుతుతున్నాయని తెలుస్తోంది. పరిస్థితులు ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో పరిశ్రమలు, ఉపాధి మరింత దెబ్బతినె అవకాశాలున్నాయి.





## ఇక అన్ని ద్విచక్ర వాహనాలకు ఎబిఎస్ సిస్టమ్..

ఎబిఎస్ అమర్చడం వల్ల ద్విచక్ర వాహనాల ధర పెరుగుతుంది. చిన్న బైక్‌లు, స్కూటర్ల ధర రూ. 2,500 నుండి రూ. 5,000 వరకు పెరగవచ్చు. గత సంవత్సరం (2024–25), 92.6 లక్షల మోటార్‌సైకిళ్లు, 68.5 లక్షల స్కూటర్లు అమ్ముడయ్యాయి. భారత ప్రభుత్వం వచ్చే ఏడాది నుండి అన్ని ద్విచక్ర వాహనాలలో (మోటార్ సైకిళ్ళు, స్కూటర్లు) యాంటీ–లాక్ బ్రేకింగ్ సిస్టమ్ ఏర్పాటును తప్పనిసరి చేయబోతోంది. ప్రభుత్వం త్వరలో ఈ విషయంలో నోటిఫికేషన్ జారీ చేయవచ్చు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి, తద్వారా ద్విచక్ర వాహన డ్రైవర్ల భద్రతను పెంచడానికి ఈ నిబంధనను రూపొందిస్తున్నారు. ఇటి నివేదిక ప్రకారం.. ప్రస్తుతం ఈ నియమం 150సిసి కంటే ఎక్కువ సామర్థ్యం ఉన్న బైక్‌లపై మాత్రమే వర్తిస్తుంది. ఇప్పుడు ఇది అన్ని ద్విచక్ర వాహనాలకు, ముఖ్యంగా చిన్న, చౌక మోడళ్లకు కూడా వర్తిస్తుంది. భారతదేశంలో విక్రయించే దాదాపు 75% ద్విచక్ర వాహనాలు చిన్న ఇంజిన్‌లను కలిగి ఉంటాయి (75cc నుండి 125cc). ఎబిఎస్ అనేది ఆకస్మిక బ్రేకింగ్ వేసినప్పుడు చక్రాలు లాక్ అవ్వకుండా నిరోధించే సాంకేతికత. ఇది వాహనం జారిపోకుండా నిరోధిస్తుంది. అలాగే డ్రైవర్ వాహనాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది. వాహనం స్కిడ్ కాకుండా నివారిస్తుంది. ఇది ప్రమాదాల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. 2022 సంవత్సరంలో భారతదేశంలో జరిగిన 1,51,997 రోడ్డు ప్రమాదాలలో దాదాపు 20% ద్విచక్ర వాహనాలకు సంబంధించినవి.

## ఎయిర్ ఇండియాను వెంటాడుతున్న ప్రమాదాలు..

గత కొన్ని రోజులుగా ఎయిర్ ఇండియా విమానాలు వరుస ప్రమాదాలను చవి చూస్తున్నాయి. తాజాగా ఎయిర్ ఇండియా విమానం AI 2470 ఒక పక్షితో ఢీకొట్టింది. దీంతో విమానాన్ని పూణేలో సురక్షితంగా ల్యాండ్ చేశారు. ఆ తర్వాత ఈ విషయం బయటపడింది. ఇందుకు సంబంధించి, జూన్ 20న పూణే నుండి ఢిల్లీకి ఎగురుతున్న ఎఐ 2470 విమానం పక్షి ఢీకొనడం వల్ల రద్దు చేయడం జరిగిందని ఎయిర్ ఇండియా ఒక ప్రకటనలో తెలిపింది. ఇన్‌కమింగ్ విమానం పూణేలో సురక్షితంగా ల్యాండ్ అయిన తర్వాత ఇది బయటపడింది. దర్యాప్తు కోసం విమానాన్ని నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. ప్రయాణీకులను ఢిల్లీకి తీసుకెళ్లడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. మరోవైపు తనిఖీల నేపథ్యంలో ఎయిర్ ఇండియా జూన్ 21 మరియు జూలై 15 మధ్య 16 అంతర్జాతీయ విమాన మార్గాల్లో విమానాలను తగ్గిస్తున్నట్లు తెలిపింది. ఈ సమయంలో, 3 విదేశీ మార్గాల్లో విమానాలు రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. జూన్ 12న అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం తర్వాత, ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎయిర్ ఇండియా పేర్కొంది. ఈ లక్ష్యం ప్రోగ్రామ్ స్థిరత్వాన్ని పునరుద్ధరించడమేనని ఎయిర్‌లైన్ తెలిపింది. అలాగే, ప్రయాణీకులకు కలిగే



అసౌకర్యాన్ని తగ్గించాలని నిర్ణయించింది. శుక్రవారం నాడు ఎయిర్ ఇండియా 8 విమానాలను రద్దు చేసింది. వీటిలో 4 అంతర్జాతీయ, 4 దేశీయ విమానాలు ఉన్నాయి. నిర్వహణ, కార్యాచరణ కారణాల వల్ల విమానాలను రద్దు చేసినట్లు ఎయిర్‌లైన్ పేర్కొంది. ఈ విషయంలో అధికారిక ప్రకటనలో ప్రయాణీకులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నామని పేర్కొంది. వీలైనంత త్వరగా తమ గమ్యస్థానాలకు చేరుకోవడానికి ప్రయాణికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు తెలిపారు. ప్రయాణీకులకు రద్దు, పూర్తి వాపసు లేదా రీషెడ్యూల్ సౌకర్యం కల్పించారు. గతంలో, వైడ్–బాడీ విమానాలతో నడిచే విమానాలను తాత్కాలికంగా 15 శాతం తగ్గిస్తున్నట్లు ఎయిర్‌లైన్ తెలిపింది. ఈ తగ్గింపు జూలై 21 నుండి 15 వరకు కొనసాగుతుంది. ఢిల్లీ–నైరోబి, అమృత్‌సర్–లండన్ (గాట్విక్), గోవా (మోపా)–లండన్ (గాట్విక్) సర్వీసులు జూలై 15 వరకు నిలిపివేయడం జరిగింది. ఉత్తర అమెరికా, యూరప్, ఆస్ట్రేలియా, తూర్పు ప్రాంతాల నగరాలను అనుసంధానించే 16 అంతర్జాతీయ మార్గాల్లో విమానాలు తగ్గించింది.



## ఇక ఇలా చేయకుంటే సిమ్‌కార్డు పొందలేరు..!

భారత ప్రభుత్వం ఇటీవల ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. మొబైల్ నంబర్లు, వ్యాపార కాల్‌లకు కెవైసి ని తప్పనిసరి చేసింది. టెలికాం రంగంలో పారదర్శకత, భద్రత, చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రభుత్వం ప్రకారం, ఇప్పుడు ప్రీపెయిడ్ లేదా పోస్ట్‌పెయిడ్ అయినా అన్ని మొబైల్ నంబర్‌లకు కెవైసి ప్రక్రియ తప్పనిసరి అవుతుంది. గతంలో ప్రీపెయిడ్ వినియోగదారులకు కేవైసీ సౌలభ్యం ఉండేది. ఇక్కడ వారు పూర్తి కేవైసీ లేకుండా కూడా సిమ్ కార్డులను పొందవచ్చు. కానీ ఇప్పుడు అలా కుదరదు. కొత్త మార్గదర్శకాల ప్రకారం, వినియోగదారులు వారి గుర్తింపు, చిరునామా రుజువుతో కేవైసీని పూర్తి చేయాలి. ఈ ప్రక్రియను ఆఫ్‌లైన్‌లో (టెలికాం స్టోర్లలో) లేదా ఆన్‌లైన్‌లో (టెలికాం కంపెనీల వెబ్‌సైట్‌లు లేదా యాప్‌ల ద్వారా) పూర్తి చేయవచ్చు. భద్రత, పారదర్శకతను పెంచే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కేవైసీ లేకుంటే ఉగ్రవాద నిధులు, మనీ లాండరింగ్, మోసం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను అణిచివేస్తుంది. దీనితో పాటు, అన్ని మొబైల్ నంబర్లు నమోదిత వినియోగదారులకు అనుసంధానించబడి ఉన్నాయని నిర్ధారిస్తుంది. దీనివల్ల అత్యవసర సేవలు, ప్రభుత్వ పథకాలను సులభంగా యాక్సెస్ చేయవచ్చు. కొత్త విధానం వల్ల అతిపెద్ద ప్రభావం ప్రీపెయిడ్ వినియోగదారులపై ఉంటుంది. వారు ఇకపై కేవైసీ లేకుండా సిమ్ కార్డులను పొందలేరు. ఈ ప్రక్రియ కొంచెం తక్కువ సౌకర్యవంతంగా ఉంటుంది. కానీ దీర్ఘకాలంలో ఇది భద్రత, నమ్మకాన్ని పెంచుతుంది. ఇప్పటికే కెవైసి పూర్తి చేసిన పోస్ట్‌పెయిడ్ వినియోగదారులకు ఇబ్బంది ఉండదు. అయితే, వారు ఎప్పటికప్పుడు కేవైసీ అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. కెవైసి ఎలా చేయాలి? కేవైసీని పూర్తి చేయడానికి సిమ్ కార్డు దారులు గుర్తింపు రుజువు (ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, ఓటరు ఐడి వంటివి) అందించాల్సి ఉంటుంది.

## అబ్బురపరిచేలా ఎన్ఐఎటి శిక్షణ పొందిన విద్యార్థుల ప్రతిభ

ఇండస్ట్రీ రెడీ శిక్షణ పొందుతున్న ఎన్ఐఎటి ఫస్ట్ ఇయర్ విద్యార్థుల బృందం, జాతీయ స్థాయిలో జరిగిన 'ది మ్యాట్రిక్స్ ప్రోటోకాల్' ఎఐ హ్యాకథాన్ ఫైనల్ రౌండ్ కి ఎంపికైన టాప్–10 టీమ్స్ లో ఒకటిగా నిలిచింది. ఈ 48 గంటల ఫిన్టెక్ ఇన్నోవేషన్ స్ప్రింట్ ను భారతదేశంలోనే అగ్రస్థానంలో ఉన్న పియర్–టు–పియర్ లెండింగ్ ప్లాట్ఫారమ్ లెన్డెన్ఫ్ ఆధ్వర్యంలో అమెజాన్ వెబ్ సర్వీసెస్ సహకారంతో జూన్ 13. నుంచి 15 వరకు ముంబయిలో నిర్వహించారు. ఈ పోటీలో భాగంగా పాల్గొన్నవారు, నిత్య ఆదాయం లేని వ్యక్తులకోసం ఏఐ ఆధారిత క్రెడిట్ స్కోరింగ్ మోడల్స్ రూపొందించాల్సిన ఛాలెంజ్ ఎదురుకున్నారు. ఇది ప్రస్తుత ఫిన్టెక్ రంగంలో ఒక పెద్ద సమస్యగా పరిగణించబడుతోంది. ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్కు



భారతదేశం నలుమూలల నుంచే కాదు, ఆస్ట్రేలియా, బ్రెజిల్, జర్మనీ, నేపాల్, పెరూ, సౌదీ అరేబియా లాంటి దేశాల నుంచి కలిపి మొత్తం 1,800 మందికి పైగా పాల్గొన్నారు. ఆన్లైన్ రౌండ్ చాలా కఠినంగా ఉండటంతో, చివరికి టాప్ 150 సమస్య పరిష్కర్తలకు ముంబయిలో జరిగే ఆఫ్లైన్ ఫైనల్స్కు ఎంపిక చేశారు. వీరిలో ఐఐటీలు, ఎన్ ఐటీ లు, ఐఐఎంలు, ఐఎస్ ఐ లాంటి అగ్ర విద్యాసంస్థల విద్యార్థులతో పాటు, కాగ్నిజెంట్, మోర్గాన్ స్టాన్లీ. మహీంద్రా, ఐడీఎఫ్సీ ఫస్ట్ బ్యాంక్, ఆదిత్య బిర్లా క్యాపిటల్, ఈఎక్సెల్, వొడాఫోన్ ఐడియా, ఒరాకిల్, జేపీ మోర్గాన్ చేస్, ఎంఎల్ ఎక్స్పర్ట్స్ ఏఐ, లాంటి దిగ్గజ సంస్థల టెక్నాలజీ నిపుణులు కూడా ఉన్నారు. ఇండస్ట్రీ రెడీ శిక్షణ పొందుతున్న ఎన్ఐఎటి విద్యార్థులు జాతీయ ఫిన్టెక్ హ్యాకథాన్లో తొలిసారిగా పాల్గొన్నారు. కానీ ఆ మొదటిప్రయత్నమే గొప్ప విజయాన్ని అందించింది. అనుభవజ్ఞులైన ప్రొఫెషనల్స్, ఫ్రీలాన్స్ వలపర్లు, స్టార్టప్ ఫౌండర్ల తో పోటీపడి టాప్–10లో చోటు దక్కించుకున్నారు. ఎన్ఐఎటి ఫ్యాకల్టీ, ఆలుమ్నీ మెంటర్ల మార్గదర్శకత్వంలో విద్యార్థులు స్థిరమైన ఆదాయం లేని వ్యక్తుల కోసం వారి ఆదాయాన్ని అంచనా వేసే ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ మోడల్ తయారు చేశారు. ఇది వారికి రీపేమెంట్ క్రెడిట్ స్కోర్ను జెనరేట్ చేస్తుంది. ఈ సిస్టమ్ ఆధారంగా బ్యాంకులు, సంస్థలు త్వరగా నిర్ణయాలు తీసుకోగలుగుతాయి. "జాతీయ హ్యాకథాన్లో ఫస్ట్ ఇయర్ స్టూడెంట్లకు అసలు అవకాశం ఉంటుందా? అనేదే మాకు మొదట్లో సందేహంగా అనిపించింది. కానీ ఫైనల్ డెమో జరిగే సమయానికి ఇండస్ట్రీ మెంటర్లు మా కోడ్ అడగడం మాకు చాలా చూడాలని కాన్ఫిడెన్స్ ఇచ్చింది," అంటున్నారు ఫస్ట్ ఇయర్ విద్యార్థి వేగా దర్శి.

# జాతీయం – అంతర్జాతీయం

## సామాజిక-ఆర్థిక న్యాయం ఆచరణాత్మక అవసరం



న్యూఢిల్లీ : సమాజంలోని అణగారిన వర్గాలు ఎదుర్కొంటున్న నిర్మాణాత్మక అసమానతలను పరిష్కరించకుండా.. ఏ దేశమూ నిజంగా ప్రగతిశీలమైనదిగా, ప్రజాస్వామ్యముగా చెప్పుకోలేదని భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) బి.ఆర్ గవాయ్ అన్నారు. దీర్ఘకాలిక స్థిరత్వం, సామాజిక ఐక్యత, స్థిరమైన అభివృద్ధిని సాధించటానికి సామాజిక-ఆర్థిక న్యాయం ఒక ఆచరణాత్మక అసవరమని కూడా ఆయన నొక్కి చెప్పారు. మిలన్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. న్యాయమనేది సామాజిక నిర్మాణాలలో, అవకాశాల పంపిణీలో, ప్రజలు నివసించే పరిస్థితుల్లో వేళ్లూనుకోవాలని ఆయన చెప్పారు. "పార్లమెంట్, న్యాయవ్యవస్థ మధ్య ఉద్రిక్తత, ముఖ్యంగా, రాజ్యాంగాన్ని సవరించటానికి పార్లమెంటు అధికార పరిధికి సంబంధించి ఒక ప్రాథమిక ప్రశ్న చుట్టూ తిరుగుతుంది. రాజ్యాంగ సవరణలు ఎంత దూరం వెళ్లగలవు? ఈ ఎపిసోడ్ తరచుగా న్యాయవ్యవస్థ, పార్లమెంటు మధ్య సంస్థాగత పోటీగా గుర్తుంచుకుంటుండగా.. సామాజిక-ఆర్థిక హక్కులను సాకారం చేసుకునే ప్రయత్నాల నేపథ్యంలో ఇది జరిగిందని గుర్తించటం చాలా ముఖ్యం" అని 1973 కేశవానంద భారతి కేసులో మైలురాయి తీర్పు నేపథ్యాన్ని గుర్తు చేసుకుంటూ ఆయన అన్నారు.

## ఆంగ్లం సిగ్గుచేటు కాదు.. ఆయుధం:



ఆంగ్లంలో మాట్లాడడాన్ని భవిష్యత్‌లో సిగ్గుచేటుగా భావిస్తారని హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై విపక్షనేత రాహుల్ గాంధీ సహా పలువురు విరుచుకుపడ్డారు. ఇంగ్లీషు భాష ఆటంకం కాదని.. అదొక వంతెన, మన చేతిలో ఆయుధం లాంటిందని అభిప్రాయపడ్డారు. దేశంలో ప్రతి చిన్నారిని సమాన హక్కులు కల్పించిందేకు బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ బద్ధ వ్యతిరేకులని రాహుల్ మండిపడ్డారు. పేదల సాధికారతను ఒప్పుకోరని, అదే జరిగితే వాళ్లు ప్రశ్నిస్తారని వాళ్ల భయమని దుయ్యబట్టారు. అలాంటప్పుడు బిజెపి మంత్రులు, వాళ్ల పిల్లలు ఇంగ్లాండ్ వెళ్లి గొప్ప గొప్ప యూనివర్శిటీల్లో ఆంగ్లం నేర్చుకుని వస్తున్నారని ప్రశ్నించారు. ఇంగ్లీషు అనేది ఒక ఆయుధం లాంటిందని, ఆ భాషను నేర్చుకుంటే ప్రపంచంలో ఎక్కడికైనా అమెరికా, జపాన్ తదితర దేశాలకు వెళ్లి రాగలమన్నారు. ప్రపంచంలో ఏ కంపెనీలోనైనా ఉపాధి పొందవచ్చునన్నారు. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ నేతలు ఇంగ్లీషు వద్దు హిందీ మాత్రమే నేర్చుకోవాలని గతంలో చేసిన వ్యాఖ్యల వీడియోను ఈ సందర్భంగా రాహుల్ విడుదల చేశారు. పేదలు ఆంగం నేర్చుకోవద్దనే పిలుపుల వెనక పెద్ద కుట్ర దాగి ఉందన్నారు. 'వాళ్లు గొప్ప ఉద్యోగాలు చేయొద్దు, బోర్డు రూమ్‌ల్లోకి ప్రవేశించొద్దు, కోట్లాది రూపాయాలు సంపాదించొద్దు. దళితుల పిల్లలు దళిత హాస్టళ్లకే పరిమితం కావాలి. ఇలాంటి కుట్రలతో మీకు తలుపులు మూసేస్తున్నారు. అందుకే ప్రతి ఒక్కరు ఇంగ్లీషును అభ్యసించి దాన్ని ఆయుధంగా వాడుకోవాలి. అది మిమ్మల్ని ఎక్కడికైనా తీసుకెళ్తుంది' అని రాహుల్ వ్యాఖ్యానించారు. ఆంగ్లంపై అమిత్ షా దుర్మార్గ పూరితంగా మాట్లాడారని కాంగ్రెస్ నేత జైరాం రమేష్ మండిపడ్డారు. కోట్లాది మంది భారతీయులు ఎన్ని భాషలైనా నేర్చుకోవచ్చని, అది రాజ్యాంగం మనకు కల్పిస్తున్న హక్కు అన్నారు. సర్దార్ పటేల్ అభిప్రాయంతో అమిత్ షా విభేదిస్తున్నారా అని ఆయన ప్రశ్నించారు.

## ట్రంప్ కంపెనీతో అంబానీ ఒప్పందం

న్యూఢిల్లీ : వ్యాపారవేత్త రాజకీయ నేతగా మారితే తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకోవాలనే చూస్తాడు. ప్రజల్ని కూడా వినియోగవస్తువులుగా చూస్తూ, ప్రభుత్వ నిర్ణయాలు తీసుకుంటారనడానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రత్యక్ష ఉదాహరణ. భారతదేశంలో తన వ్యాపార సామ్రాజ్య విస్తరణ కోసం ప్రధాని మోడీకి అత్యంత సన్నిహితుడైన ముఖేష్ అంబానీతో రియల్ ఎస్టేట్ వ్యాపార విస్తరణ కోసం ఒప్పందం చేసుకున్నారు.
ఈ విషయం డోనాల్డ్ ట్రంప్ వార్షిక ఆర్థిక నివేదిక ద్వారా వెలుగులోకి వచ్చింది. ఈ నివేదికలో ట్రంప్ ఆర్గనైజేషన్ అందుకున్న విదేశీ లైసెన్సింగ్, అభివృద్ధి రుసుములను వెల్లడించింది. ట్రంప్ రియల్ ఎస్టేట్ సంస్థతో 10 మిలియన్ డాలర్ల (దాదాపు.86 కోట్లు)కు రిలయన్స్ సంస్థకు చెందిన '4ఐఆర్ రియాల్టీ డెవలప్‌మెంట్' సంస్థ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. దీనిలో అంబానీ ముంబయిలో తమ రాబోయే ప్రాజెక్ట్ కోసం 'ట్రంప్' బ్రాండ్ పేరును ఉపయోగించుకుంటారు.

అయితే దీనిపై రిలయన్స్ సంస్థ మాత్రం ఎలాంటి ప్రకటన చేయలేదు. ట్రంప్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన ముఖేష్ అంబానీ, ఆ తర్వాత దోహాలో ఖతార్ ఎమిరేట్ నిర్వహించిన విందులో కూడా పాల్గొన్న విషయం తెలిసిందే.

## గవర్నర్ పాత్ర - రాజ్యాంగ పరిమితులు



తిరువనంతపురం : గవర్నర్ పాత్ర, అధికారాలు , రాజ్యాంగ పరిమితుల గురించి ఉన్నత మాధ్యమిక తరగతుల సిలబస్‌లో చేర్చనున్నట్టు కేరళ విద్యాశాఖ ప్రకటించింది. ముఖ్యంగా రాష్ట్ర గవర్నర్ అధికారిక పాత్ర..నిర్దేశించిన రాజ్యాంగ పరిమితులు సహా దేశ సమాఖ్య రాజకీయాల గురించి తెలియజేసే ప్రజాస్వామ్య, రాజ్యాంగ ప్రక్రియల గురించి విద్యార్థులు తెలుసుకోవడం సామాజికంగా అత్యవసరమని విద్యామంత్రి వి.శివన్‌కుట్టి శుక్రవారం మీడియాకి తెలిపారు. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ముఖ్యమంత్రి, మంత్రి మండలి , అసెంబ్లీ, ప్రజల పట్ల వారి సమిష్టి బాధ్యతల గురించి యువత తెలుసుకోవాల్సివుందని అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ కార్యక్రమాల్లో భారతమాతగా పేర్కొంటూ ప్రదర్శించే సింహంపై కాషాయ జెండాతో ఉన్న మహిళ చిత్రానిన అధికారిక కార్యక్రమంలో గవర్నర్ రాజేంద్ర విశ్వనాధ్ అర్లేకర్ ప్రదర్శించడాన్ని నిరసిస్తూ కేరళ విద్యాశాఖ మంత్రి వి.శివన్‌కుట్టి వాకౌట్ చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర నిధులతో నడిచే యూనివర్సిటీల నిర్వహణలో ఛాన్సలర్‌గా జోక్యం చేసుకోవడం, అసెంబ్లీ తీర్మానించిన బిల్లుల ఆమోదానికి నిరాకరించడం , రాష్ట్రపతి ఆమోదం కోసం రిజర్వ్ చేయడం ద్వారా కీలక బిల్లులను ఆలస్యం చేయడం, రాష్ట్ర కార్యక్రమాల్లో రాజకీయ పార్టీల చిహ్నాలను ప్రదర్శించడాన్ని కేరళ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఆర్‌ఎస్‌ఎస్ సందేశాలకు కేంద్ర ప్రభుత్వం రాజ్‌భవన్‌ను వేదికలా మార్చిందని మండిపడింది.

## 2024 సార్వత్రిక ఎన్నికల ఖర్చులో 45 శాతం బీజేపీదే

న్యూఢిల్లీ : 2024 సార్వత్రిక ఎన్నికల్లో దేశంలోనే అత్యధిక నిధులను బీజేపీ ఖర్చు చేసింది. దేశంలోని అన్ని పార్టీలు చేసిన మొత్తం ఖర్చులో 45 శాతం నిధులను ఆ పార్టీ వ్యయం చేసినట్లు అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) తెలిపింది. ఈ ఎన్నికల కోసం బిజెపి సుమారు రూ.1,494 కోట్లు ఖర్చు చేసిందని, మొత్తం ఎన్నికల వ్యయంలో ఇది 44.56 శాతమని వివరించింది. కాంగ్రెస్ రెండో స్థానంలో నిలిచిందని, ఈ ఎన్నికల కోసం కాంగ్రెస్ రూ.620 కోట్లు ఖర్చు చేయగా, మొత్తం వ్యయంలో 18.5 శాతమని తెలిపింది. 32 జాతీయ, ప్రాంతీయ పార్టీల రికార్డులను విశ్లేషించి ఈ నివేదికను రూపొందించినట్టు వివరించింది. 2024 మార్చి 16 నుంచి జూన్ 6 వరకు నిర్వహించిన లోక్‌సభ ఎన్నికలు, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కింలలో అసెంబ్లీ ఎన్నికల కోసం వివిధ పార్టీలు మొత్తంగా రూ.3,352.81కోట్లు ఖర్చు చేసినట్టు తెలిపింది. ఈ ఖర్చులో జాతీయ పార్టీల వాటా రూ.2,204 కోట్లు (65.75శాతం). మొత్తం నిధులలో.. జాతీయ పార్టీలు రూ.6,930.246 కోట్లు (93.08శాతం) సేకరించగా, ప్రాంతీయ పార్టీలు రూ.515.32 కోట్లు (6.92శాతం) సేకరించాయని నివేదిక పేర్కొంది. సార్వత్రిక ఎన్నికలు జరిగిన 90 రోజుల లోపు, అసెంబ్లీ ఎన్నికలు జరిగిన 75 రోజులలోపు రాజకీయ పార్టీలు ఎన్నికల కమిషన్ (ఈసీ)కి వ్యయ నివేదికలను దాఖలు చేయాల్సి వుంటుంది.
ఈ నివేదికలను విశ్లేషించి నివేదికను రూపొందించినట్టు ఏడీఆర్ తెలిపింది. నివేదిక సమర్పణలో తీవ్రమైన జాప్యం జరిగినట్టు ఏడీఆర్ గుర్తించింది. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) 168 రోజుల ఆలస్యంగా, బీజేపీ 139 రోజుల ఆలస్యంగా నివేదికలను దాఖలు చేసినట్టు తెలిపింది.



## ఇజ్రాయిల్ దూకుడుపై ఆగ్రహం

ఎలాంటి కవ్వింపు చర్యలు లేకుండానే ముందస్తు దాడులకు పాల్పడిన ఇజ్రాయిల్ తీరును ఖండిస్తూ ఇరాన్ వ్యాప్తంగా శుక్రవారం ప్రదర్శనలు జరిగాయి. వందలు వేల సంఖ్యలో ప్రజలు వీధుల్లోకి వచ్చి ఇజ్రాయిల్ పట్ల ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ సంఘీభావాన్ని ప్రదర్శించారు. రాజధాని నగరం టెహరాన్, తబ్రిజ్, గిలాన్, ఇస్ఫాహన్‌లతో సహా దేశవ్యాప్తంగా పలు పెద్ద, చిన్న నగరాల్లో కనివినీ ఎరుగని రీతిలో భారీ ప్రదర్శనలు జరిగాయి. ఇజ్రాయిల్ దాడులు కొనసాగుతున్నా వాటిని లెక్కచేయకుండా ఈ ప్రదర్శనలు జరగడం విశేషం. టెహరాన్ యూనివర్శిటీలో శుక్రవారం ప్రార్థనల అనంతరం పెద్ద సంఖ్యలో ప్రజలు ఇరాన్, పాలస్తీనా, హిజ్బుల్లా పతాకాలు చేబూని నినాదాలు చేయడం కనిపించింది. ఇజ్రాయిల్ దాడులను సమర్థవంతంగా తిప్పి కొడుతూ ఇరాన్ ప్రతీకారంతో జరుపుతున్న దాడులను సమర్థిస్తున్నామని వారు నినాదాలు చేశారు. ఇజ్రాయిల్ దాడుల వేళ దేశ ప్రజలంతా సమైక్యంగా వుండాలంటూ ఇరాన్ సుప్రీం నేత ఖమేనీ పిలుపిచ్చిన నేపథ్యంలో కొంతమంది ఖమేనీ ఫోటోలను కూడా పట్టుకోవడం ప్రదర్శనల్లో కనిపించింది. మరికొంతమంది ఈ దాడుల్లో చనిపోయిన కమాండర్ల ఫోటోలను ప్రదిర్శంచారు. టెహరాన్ ప్రదర్శనల్లో ఇరాన్ చీఫ్ జస్టిస్ గులామ్ హుస్సేన్, ఐఆర్‌జిసి మాజీ కమాండర్ మేజర్ జనరల్ మహ్మద్ అలీ జఫరీ, పలువురు మంత్రులు, పార్లమెంట్ డిప్యూటీస్పీకర్ ప్రభృతులు పాల్గొన్నారు.

## ఆ సత్తా మాకు ఉంది.. ట్రంప్ పర్మిషన్ అవసరం లేదు



ఇరాన్ అణు స్థావరాలను ధ్వంసం చేసే సత్తా ఇజ్రాయెల్‌కు ఉందని ప్రధాని బెంజెమిన్ నెతన్యాహు దీమా వ్యక్తం చేశారు. ఫోర్డ్‌లోని భూగర్భ అణు కేంద్రంతో సహా ఇరాన్ న్యూక్లియర్ స్థావరాలపై దాడి చేయనున్నట్లు వెల్లడించారు. ఇందుకు అమెరికా నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చేవరకు వేచి చూడబోమని స్పష్టంచేశారు. ఇప్పటివరకు జరిపిన దాడులు కూడా అమెరికా ఆదేశాలతో చేయలేదని పేర్కొన్నారు. అయతుల్లా అలీ ఖమేనీ కారణంగా 3,500 సంవత్సరాల యూదు చరిత్ర అంతం కావడానికి ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించబోమని తేల్చి చెప్పారు. ఇరాన్‌ను ఢీకొట్టే సామర్థ్యం ఇజ్రాయెల్‌కు ఉందని పేర్కొన్నారు. కీలకమైన లక్ష్యాలను ఛేదించగల సత్తా ఐడీఎఫ్‌కు ఉందని నెతన్యాహు స్పష్టం చేశారు. అయితే ఆపరేషన్ రైజింగ్ పేరుతో ఇరాన్ అణు స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయిల్ దాడులకు తెగబడింది. తొలి రోజే అణు వ్యవస్థలకు చెందిన కీలక శాస్త్రవేత్తను ఐడీఎఫ్ హతం చేసింది. అంతేకాకుండా ఆదేశానకి చెందిన కీలక నేతలను కూడా మట్టుబెట్టింది. ఈ దాడులతో ఇరాన్ కూడా ప్రతీకార దాడులు చేస్తోంది. ఇజ్రాయిల్ రక్షణ వ్యవస్థ డ్రోమ్ ను చేధించుకొని పలు ప్రాంతాలపై ఇరాన్ క్షిపణుల వర్షం కురిపించింది. వారంరోజులపాటు పరస్పర దాడులతో ఇరుదేశాలకు ఆస్తి, ప్రాణ నష్టం జరుగుతోంది.

## తమిళనాడులో సీపీఐ(ఎం) కార్యకర్తలపై 'సంఘ్' గూండాల దాడి



చెన్నై : తమిళనాడులో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న సీపీఐ(ఎం) కార్యకర్తలపై సంఘ్ పరివార్‌కు చెందిన గూండాలు దాడి చేశారు. దిండిగల్ జిల్లా బర్ధోర్న్ ప్రాంతంలో ఈ దారుణం జరిగింది. పరివార్ గూండాల దాడిలో సీపీఐ(ఎం) దిండిగల్ తాలూకా కార్యదర్శి శరత్‌కుమార్ తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మిగిలిన పార్టీ కార్యకర్తలకు కూడా ఈ దాడిలో గాయాలయ్యాయి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని డీఎంకే ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ తమిళనాడు వ్యాప్తంగా ఈ నెల 11 నుంచి 20 వరకూ సీపీఐ(ఎం) ఆధ్వర్యాన ఆందోళనలు నిర్వహిస్తున్నారు. బర్ధోర్న్‌లో ఆందోళన నిర్వహిస్తున్న సమయంలో సీపీఐ(ఎం) కార్యకర్తలపై ఆర్‌ఎస్‌ఎస్ గూండాలు దాడికి దిగారు. దాడికి పాల్పడిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) నాయకులు జాతీయ రహదారిని దిగ్భంధించారు.

## ఇరాన్ అణు కేంద్రాలపై భీకర దాడులు

.వరుసగా 8వ రోజైన శుక్రవారం కూడా ఇజ్రాయిల్, ఇరాన్ మధ్య దాడులు కొనసాగుతునే వున్నాయి. ఇరాన్‌లోని అణు కేంద్రాలు, సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయిల్ భీకరంగా దాడులకు పాల్పడుతోంది. మరోవైపు ఇజ్రాయిల్‌లోని బీర్షబన్ ప్రాంతంలో ఇరాన్ జరిపిన క్షిపణి దాడుల్లో పలు భవనాలు నేలమట్టమయ్యాయి. అనేక భవంతులు మంటల్లో చిక్కుకున్నాయి. ఏడుగురు తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోంది. ఇరాన్ అణు, మిలటరీ స్థావరాలే లక్ష్యంగా దాడులకు తెగబడాలని ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు తాజాగా ఆదేశాలు జారీ చేశారు. అణు స్థావరాలపై దాడులు చేసేందుకు అమెరికా అనుమతి కోసం ఎదురుచూసే పని లేదని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.
ఇరాన్ ప్రభుత్వ సంస్థలు, కేంద్రాలు, మౌలిక వసతులు, ప్రభుత్వ ఆస్తులే లక్ష్యంగా దాడులను మరింత ఉధృతం చేయాల్సిందిగా ఇప్పటికే ఐడిఎఫ్‌కు ఆదేశాలు వెళ్ళాయి.

## మరో 517మంది భారత్‌కు రాక

ఇజ్రాయిల్ –ఇరాన్ ఘర్షణల నేపథ్యంలో 517 మంది భారతీయులు స్వదేశానికి తిరిగి వచ్చారు. ఆపరేషన్ సిందులో భాగంగా భారతీయుల్ని తరలించినట్లు భారత విదేశాంగ మంత్రిత్వశాఖ శనివారం తెలిపింది. తుర్క్మెనిస్తాన్‌లోని అష్గాబాత్ నుండి ప్రత్యేక విమానంలో భారతీయుల్ని తరలించాం. శనివారం ఉదయం 3 మూడు గంటలకు ఢిల్లీ విమానాశ్రయంలో ఆ విమానం ల్యాండ్ అయింది. వారంతా భారత్‌లోని స్వస్థలాలకు సురక్షితంగా చేరుకోనున్నారు' అని విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. పశ్చిమాసియాలో యుద్ధమేఘాలు కమ్ముకోవడంతో ఇజ్రాయిల్–ఇరాన్ గగనతలాన్ని మూసివేశాయి. దీంతో ఆయా దేశాల గుండా విమాన రాకపోకలు నిలిచిపోయాయి. ఇరాన్ లో ఉన్న భారతీయులను క్షేమంగా ఇండియాకు తరలించడానికి..ఖమేని ప్రభుత్వంతో భారత్ ప్రభుత్వం చర్చలు సాగించింది. ఈక్రమంలో ఇరాన్ తన గగనతలం గుండా భారతీయులను తరలించడానికి అంగీకరించింది. దీంతో భారత్ సర్కార్ ఆపరేషన్ సింధు ద్వారా శుక్రవారం 1000మందిని భారత్ కు తరలించింది. తాజాగా మరో వందల మందిని ఇండియాకు రప్పించారు.

## బ్రిటన్ వైమానిక స్థావరంలోకి చొరబాటు

ఆగేయ లండన్‌లో బ్రిటన్ అతిపెద్ద వైమానిక స్థావరంలోకి పాలస్తీనా అనుకూల కార్యకర్తలు చొచ్చుకువెళ్ళి విధ్వంసానికి దిగారు. ఆక్స్‌ఫర్డ్‌షైర్‌లోని రాయల్ ఎయిర్‌ఫోర్స్(ఆర్ఎఎఫ్)కి చెందిన ఎయిర్‌బేస్‌లోని రెండు విమానాలను ధ్వంసం చేశారంటూ ప్రధాని కెయిర్ స్టార్మర్ ఆ దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఆర్ఎఎఫ్ బ్రిజ్ నోర్టన్‌లో తమ కార్యకర్తలు పాల్పడిన విధ్వంసాన్ని చూపిస్తూ పాలస్తీనా యాక్షన్ కేంపైన్ గ్రూపు ఒక వీడియో పోస్టు పెట్టింది. ఆ స్థావరంలో వున్న విమానంపై రెడ్ పెయింట్‌ను స్ప్రే చేస్తూ, కార్యకర్తలు స్కూటర్లపై ఆ స్థావరమంతా కలియతిరగడం ఆ వీడియోలో కనిపిస్తోంది. గాజాలో జరుగుతున్న యుద్ధంలో బ్రిటన్ పాత్రను నిరసిస్తూ పాలస్తీనా యాక్షన్ గ్రూపు అనేక నిరసన కార్యక్రమాలను చేపడుతోంది. రాయల్ ఎయిర్‌ఫోర్స్ ఆస్తులను ఇలా ధ్వంసం చేయడాన్ని బ్రిటన్ రక్షణమంత్రిత్వ శాఖ తీవ్రంగా ఖండించింది. ఈఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారని తెలిపింది. స్థావరాన్ని పగలగొట్టుకుని లోపలకు వెళ్ళడంపై కేసు నమోదు చేశామని దర్యాప్తు చేస్తున్నామని స్థానిక పోలీసులు తెలిపారు. విదేశాల్లోని ఆపరేషన్లకు మద్దతునిస్తూ, గాల్లో నుండి గాల్లోకి ఇంధనం తిరిగి నింపుకునే కేంద్రం ఇది.

## ట్రంప్ విందు కన్నా జగన్నాథుడి దర్శనమే మిన్న

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విందు ఆహ్వానాన్ని తిరస్కరించినట్లు ప్రధాని నరేంద్ర మోడీ వెల్లడించారు. ఇటీవల జి.7 సదస్సు నేపథ్యంలో కెనడా వెళ్లానని, అక్కడికి చేరుకున్న తర్వాత ట్రంప్ ఫోన్ చేసి అమెరికా రావాలని కోరారని, అయితే తనకు మహాప్రభు పూరీ జగన్నాథుడి కన్నా ఏదీ ముఖ్యం కాదని ఆయనకు సున్నితంగా చెప్పినట్లు తెలిపారు. జగన్నాథుడి కన్నా తనకు ఏదీ ఎక్కువ కాదని అన్నారు. శుక్రవారంనాడు ఒడిషాలో ఒక్కరోజు పర్యటనకు వచ్చిన సందర్భంగా ప్రధాని మోడీ ఇక్కడ జరిగిన సభలో మాట్లాడారు. ఏవైనా అదనపు కార్యక్రమాలు ఉంటే వాటిని పక్కకు పెట్టి అమెరికా రావాలని, విందు సందర్భంగా పలు విషయాలు చర్చించుకుందామని ట్రంప్ కోరినట్లు మోడీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. తనకు ఒడిషాలో మహాప్రభు భూములు అప్పగించే కార్యక్రమం ఉన్నందున అమెరికాకు వెళ్లకుండా ఇక్కడికి వచ్చానని వివరించారు. ఇక్కడి ప్రజల ప్రేమ ఆదరణ, మహాప్రభు పట్ల భక్తిభావన తనను ఇటువైపు నడిపించాయని తెలిపారు. ఒడిషాలో తొలిసారిగా ఏర్పడ్డ బిజెపి ప్రభుత్వ ఏడాది పాలన నేపథ్యంలో ఏర్పాటు అయిన కార్యక్రమంలో మోడీ ప్రసంగించారు. ఒడిశాలో

## మీ ప్రసంగాలు మీకే ఇబ్బంది

పాట్నా : ప్రధాని మోడీ ప్రజలకు అన్నీ అబద్దాలు చెబుతూ వారిని మోసగిస్తున్నారని బీహార్ మాజీ ఉపముఖ్యమంత్రి తేజస్వియాదవ్ ఫైర్ అయ్యారు. ఆయన చేసిన ప్రసంగాల్ని.. ఒక్కసారి వింటే మోడీనే ఎంతో ఇబ్బందికి గురవుతారు. ఎందుకంటే బీహార్‌లో రెండు వందల ర్యాలీల్లో పాల్గొని ఆయన చేసిన ప్రసంగాల్లో చెప్పిన మాటలన్ని పచ్చి అబద్దాలే అని తేజస్వియాదవ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నేడు ప్రధాని బీహార్‌లో శరన్‌ను సందర్శించనున్నారు. మౌలిక సదుపాయాలు, సామాజిక, ఆర్థిక అభివృద్ధి ప్రోత్సాహక ప్రాజెక్టుల్లో భాగంగా.. ఈరోజు మోడీ బీహార్‌లో సివాన్‌లోని పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా బీహార్‌లో పర్యటించనున్న ప్రధాని మోడీనుద్దేశించి తేజస్వియాదవ్ తీవ్రంగా ఆరోపించారు. పదకొండు సంవత్సరాల మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో 20 సంవత్సరాల ఎన్డీఏ పాలన బీహార్‌లో ఉన్నప్పటికీ నిటి అయోగ్, భారత ప్రభుత్వ నివేదికల్లో పేదరికం, నిరుద్యోగం, తలసరి ఆదాయం, పెట్టుబడి, అక్షరాస్యత రేటు,
పారిశ్రామికీకరణపరంగా బీహార్ ఎందుకు వెనకబడిందో వివరించగలరా అని తేజస్వియాదవ్ మోడీని ప్రశ్నించారు. 20 ఏండ్ల ఎన్డీఏ పాలనలో 6,500 మంది అమాయక ప్రజలు ఎందుకు చనిపోయారు? దాన్ని వివరిస్తారా? అని మోడీని అడిగారు. రాష్ట్రం ఇలా అన్నింటిలో వెనకబడినప్పటికీ 'జాతీయ దామాద్ అయోగ్' సభ్యులనే మీరు సత్కరిస్తారా? ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ గురించి మీరు ఒకసారి మాట్లాడిన విధంగానే బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ స్పృహలేని స్థితి గురించి మాట్లాడతారా? లేక మిత్రులు నామినేట్ చేసిన వారిని జేపీ అల్లుళ్లుగా గౌరవిస్తారా? అని ఆయన మోడీని ప్రశ్నించారు. బీహార్‌లో 20 ఏండ్ల ఎన్డీఏ పాలనలో 20కి పైగా స్కామ్‌లు, 20 లక్షల కోట్లు దోచుకున్నారని తేజస్వి ఆరోపించారు.

# చక్కని ఆరోగ్యం

## గ్రీన్ టీ మ్యాజిక్.. శరీరంలో కలిగే మార్పులు



ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. అలాంటి వారికి ఓ శుభవార్త. ప్రతిరోజూ గ్రీన్ టీ తాగడం వల్ల కేవలం రెండు వారాలలోనే శరీరంలో సానుకూల మార్పులు వస్తాయని ఓ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ తన ఇన్‌స్టాగ్రామ్ వీడియోలో వెల్లడించారు. ఈ వీడియో వైరల్ కావడంతో మరోసారి గ్రీన్ టీ హెల్త్ బెనిఫిట్స్ గురించి అంతా మాట్లాడుతున్నారు. ప్రాసెసింగ్ చేయని కామెల్లియా సినెన్సిస్ ఆకులు, మొగ్గల నుంచి గ్రీన్ టీని తయారు చేస్తారు. క్రీస్తుపూర్వం 1వ సహస్రాబ్ది చివరిలో చైనాలో ఈ పానీయం ప్రాచుర్యం పొందింది. అప్పటి నుంచి దీనికి ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని చెబుతారు. పారదర్శక కడుపు ఉన్న ఒక పౌరాణిక వ్యక్తి షెన్ నాంగ్, మానవ శరీరంపై టీ సానుకూల ప్రభావాలను మొదటిసారిగా గమనించినట్లు పురాతన చైనీస్ గ్రంథాలు పేర్కొంటాయి.

ఆయుష్షును పెంచుతుంది.. జీర్ణక్రియ, కాలేయం, ప్యాంక్రియాస్, పోషకాహార నిపుణుడు డా. జోసెఫ్ సల్హాబ్, 'ది స్టమక్ డాక్' గా 1.4 మిలియన్ల మంది ఫాలోవర్లకు సుపరిచితులు. ఆయన తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పోస్ట్ చేసిన వీడియోలో ప్రతిరోజూ గ్రీన్ టీ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. "క్రమం తప్పకుండా గ్రీన్ టీ తాగే వారికి గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది, రక్తపోటు తగ్గుతుంది, కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉంటుంది. జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది, డిమెన్షియా ప్రమాదం తగ్గుతుంది. అంతేకాక, ఇది మీ ఆయుష్షును కూడా పెంచుతుంది" అని డా. సల్హాబ్ పేర్కొన్నారు. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి గ్రీన్ టీ..గ్రీన్ టీ జీర్ణ వ్యవస్థపై సానుకూల సూక్ష్మజీవి ప్రభావాన్ని చూపుతుంది. 2012లో జరిగిన ఒక అధ్యయనం ప్రకారం, 10–14 రోజులలోపు ఇది బిఫిడోబాక్టీరియా ఇతర ప్రయోజనకరమైన గట్ బ్యాక్టీరియాను పెంచుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను, మంటను తగ్గిస్తుంది. కాలేయ ఆరోగ్యానికి గ్రీన్ టీ.. గ్రీన్ టీ "మీ కాలేయాన్ని రక్షించడంలో, ఫ్యాటీ లివర్ పురోగతిని కూడా నెమ్మదింపజేయడంలో సహాయపడుతుంది" అని డా. సల్హాబ్ వీడియోలో తెలిపారు. 2013లో ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ మాలిక్యులర్ మెడిసిన్‌లో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం, అధిక సాంద్రత కలిగిన కాటెచిన్స్ ఉన్న గ్రీన్ టీ నాన్–ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ ఉన్న రోగులలో కాలేయ కొవ్వును, మంటను మెరుగుపరుస్తుంది.

గుండె ఆరోగ్యానికి గ్రీన్ టీ.. "క్రమం తప్పకుండా గ్రీన్ టీ తాగే వారికి గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది" అని డా. సల్హాబ్ వివరించారు. పెద్ద జనాభా అధ్యయనాలు క్రమం తప్పకుండా గ్రీన్ టీ తాగేవారిలో అన్ని కారణాల మరణాలు, కార్డియోవాస్కులర్ మరణాలు తక్కువగా ఉన్నాయని సూచిస్తున్నాయి. గ్రీన్ టీ వినియోగం శరీరంలోని వివిధ రకాల పనితీరులను మెరుగుపరుస్తుంది. ఇది మెటబాలిక్ పరిస్థితులతో ఉన్న రోగులలో రక్తపోటు, ఇన్ఫ్లమేటరీ బయోమార్కర్లు, ఆక్సిడేటివ్ ఒత్తిడిని తగ్గిస్తుంది. గ్రీన్ టీలో ఉండే ఎల్–థియానైన్ అభిజ్ఞా క్షీణత, డిమెన్షియా ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

## ఆహారాలు డైట్‌లో యాడ్ చెయ్యండి.. గుండె ఆరోగ్యం పదిలం..



ఇప్పుడున్న కాలంలో గుండెకు సంబంధించిన వ్యాధులతో చాలా మంది బాధపడుతున్నారు. జీవనశైలి, తీసుకునే ఆహారం, టెన్షన్, ఉద్యోగంలో ఒత్తిడి తదితర కారణాల వల్ల మనిషికి గుండెకు సంబంధించిన వ్యాధులు చుట్టుముడుతున్నాయి. ఆరోగ్యకరమైన ఆహారం, శరీరానికి అనువైన వ్యాయామం, దురవాట్లకు దూరంగా ఉండటం గుండె ఆరోగ్యానికి రాచబాట వేస్తాయి. మధుమేహం, అధిక రక్తపోటు , మూత్రపిండ వ్యాధులు, దంత, తదితర వ్యాధులు గుండెజబ్బులకు దారితీస్తాయి. దేశంలో గుండె సమస్యలతో ఎంతో మంది బాధపడుతున్నారు. గుండె సంబంధిత వ్యాధుల కారణంగా ఎంతో మంది మరణిస్తున్నారు. వేళకు ఆహారం తీసుకోకపోవడం, వ్యక్తిగత, వృత్తిపరమైన ఒత్తిళ్లు, తగినంత వ్యాయమం లేకపోవడం వంటివి గుండె పనితీరును మందగింపజేస్తున్నాయి. రక్తనాళాల్లో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగిపోవడం కూడా గుండె పనితీరును ప్రభావితం చేస్తోందని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. చేపలు తింటే ఉపయోగాలెన్నో: సాధారణంగా చేపలు ఎక్కువగా తినేవారిలో హృదయ సంబంధిత వ్యాధులు తక్కువేనంటున్నారు వైద్య నిపుణులు. చేపల్లో ఉండే ఒమేగా3 కొవ్వు ఆమ్లాలు గుండె పనితీరును మెరుగు పరుస్తాయి. ఆకు కూరలు: ఆకు కూరలు గుండెకు ఎంతో మంచిది. క్యాన్సర్ వంటి రోగాలను సైతం దరిచేరనివ్వవు. పాలకూర, కొత్తమీద, ర్యాడిష్ మొదలైన వాటిలో కొవ్వు శాతం తక్కువ ఉండటంతో పాటు ఫోలిక్ యాసిడ్, మెగ్నీషియం, కాల్షియం, పోటాషియం ఎక్కువగా లభిస్తాయి. ఇవి గుండె పనితీరును మెరుగు పర్చడంలో ఎంతో సహాయపడతాయి. రోజూ ఆహారంలో భాగంగా ఇవి తీసుకునేవారికి మిగిలిన వారితో పోలిస్తే హార్ట్ ఎటాక్ వచ్చే అవకాశాలు 11 శాతం తక్కువగా ఉంటాయి. ఓట్స్: ప్రతిరోజు ఉదయం బ్రేక్‌ఫాస్టులో ఓట్స్ తినడం గుండెకు ఎంతో మేలు చేస్తాయి. వీటిలో లభించే బీటా గ్లూకాన్ శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది. అందుకే ప్రతిరోజు ఓట్స్ తీసుకోవాలి. గోధుమలు, బార్లీ, పప్పు ధాన్యాలు, బీన్స్ మొదలైనవి ఆహారంలో తీసుకోవడం మంచిది. వీటిలో ఉండే విటమిన్స్, ఐరన్, ఫైబర్ యాంటీ ఆక్సిడెంట్లు రక్తపోటును అదుపులో ఉంచుతాయి. దీని ద్వారా గుండె పనితీరు మెరుగుపడుతుంది. ఇవే కాకుండా టోమాటోలు, యాపిల్స్, సోయా వంటివి రోజువారీగా తీసుకున్నట్లయితే గుండెను పూర్తిగా ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

## ఉదయాన్నే జీలకర్ర నీరు తాగితే..



జీలకర్ర వాడకం ఆరోగ్య ప్రయోజనాలలో కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ప్రముఖ డైటీషియన్ ఆయుషి యాదవ్ మాట్లాడుతూ.. రోజూ జీలకర్ర నీటిని తాగితే అద్భుతమైన ప్రయోజనాలు లభిస్తాయని చెప్పారు. జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడానికి, దాని నీటిని తాగడం చాలా ముఖ్యం. జీలకర్ర ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇది అందరి ఇళ్లలో ప్రతి వంటగదిలో అందుబాటులో ఉంటుంది. జీలకర్ర అనేది ప్రతి వంటల్లో ఉపయోగిస్తుంటారు. దీని వల్ల ఆహారం రుచిగా ఉండడమే కాకుండా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. జీలకర్ర వాడకం ఆరోగ్య ప్రయోజనాలలో కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ప్రముఖ డైటీషియన్ ఆయుషి యాదవ్ మాట్లాడుతూ.. రోజూ జీలకర్ర నీటిని తాగితే అద్భుతమైన ప్రయోజనాలు లభిస్తాయని చెప్పారు. జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడానికి, దాని నీటిని తాగడం చాలా ముఖ్యం. జీలకర్ర నీటిని ఖాళీ కడుపుతో తాగితే శరీరంలోని అనేక వ్యాధులు నయమవుతాయి. బలహీనమైన శరీరాన్ని బలోపేతం చేయడంలో ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. దీన్ని రోజూ తాగడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. ఇందులో అనేక రకాల పోషకాలు ఉంటాయి. ఇవి శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. జీలకర్రలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇది మీ వ్యాధిని నయం చేయడంలో మీకు చాలా సహాయపడుతుంది. మీరు ప్రతిరోజూ ఉదయం తప్పనిసరిగా జీలకర్ర నీటిని తాగాలి. ఇది శరీరంలో వాపులను తగ్గించడానికి కూడా పనిచేస్తుంది. ఇది మాత్రమే కాదు, వివిధ వ్యాధుల నుండి మిమ్మల్ని దూరంగా ఉంచడంలో ఇది చాలా సహాయపడుతుంది. అలాగే శరీరంలోని మురికిని తొలగిస్తుంది. చాలా మందికి శ్వాస సంబంధిత సమస్యలు చాలా ఉన్నాయి. మీరు ఖాళీ కడుపుతో ప్రతిరోజూ జీలకర్ర నీటిని తాగితే, మీరు శ్వాస ఆరోగ్యానికి సంబంధించిన అనేక సమస్యల నుండి బయటపడవచ్చు. శ్వాసకోశంలో ఉపశమనం కలిగించవచ్చు. మీరు దాని నీటిని చాలా వేడిగా తాగాల్సిన అవసరం లేదు. మీరు దానిని గోరువెచ్చగా మాత్రమే తాగాలి. జీలకర్ర నీటిలో యాంటీఆక్సిడెంట్ పదార్థాలు ఉన్నాయి. ఇది మీ శరీరాన్ని నిర్విషీకరణ చేయడంలో మీకు సహాయపడుతుంది. ప్రతిరోజూ ఉదయం నిద్రలేచిన తర్వాత ఈ నీటిని తాగాలి.

## వర్షకాలంలో తినకూడని ఆహారపదార్థాలు..!



వర్షకాలం వచ్చేసింది. ఒక్కసారిగా వాతావరణం మారిపోవడం, శరీరంలో ఉష్ణోగ్రతలు పడిపోవడంతో చాలా మంది అనేక వ్యాధుల బారిన పడుతుంటారు. అందుకే ఈ సీజన్‌లో ఆరోగ్యం విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తుంటారు వైద్యనిపుణులు. అయితే వర్షాకాలంలో అస్సలే ఐదు ఆహారపదార్థాలు తినకూడదంట. వర్షకాంలో స్ట్రీట్ ఫుడ్ అస్సలే తినకూడదంట. బండ్లపై దొరికే సమోసాలు, బజ్జీలు వంటివి, అలాగే పానీపూరి అస్సలు తినకూడదు అని చెబుతున్నారు ఆరోగ్యనిపుణులు. అపరిశుభ్రత కారణంగా బయట ఫుడ్ తినడం వలన కడుపులో ఇన్ఫెక్షన్స్, వచ్చి కడుపునొప్పి, విరేచనాలు వంటి సమస్యలు వస్తాయంట. అందుకే స్ట్రీట్ ఫుడ్‌కు ఎంత దూరం ఉంటే అంత మంచిదంటున్నారు నిపుణులు. సిట్రస్ ఫ్రూట్స్ ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో విటమిన్ డి,సి వంటివి ఎక్కువగా ఉంటాయి. అయితే వీటిని వర్షకాలంలో ఎక్కువగా తినకూడదంట. ముఖ్యంగా కట్ చేసి అమ్మేటువంటి సిట్రస్ ఫ్రూట్స్ వర్షకాలంలో ఎక్కువగా కలుషితం అవుతాయంట. దీని వలన అనేక సమస్యలు వస్తుంటాయి. అందుకే వీలైనంత వరకు వీటికి దూరంగా ఉండాలంట. కొంత మందికి పెరుగు, మజ్జిగ అంటే చాలా ఇష్టం ఉంటుంది. వారు సీజన్‌తో పని లేకుండా పెరుగు, మజ్జిగా ఎక్కువ తింటుంటారు. అయితే వర్షకాలంలో పెరుగు లేదా మజ్జిగా ఎక్కువగా అస్సలే తీసుకోకూడదంట. ఎక్కవ మోతాదులో తీసుకోవడం వలన కడుపులో అజీర్ణం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు వస్తాయని చెబుతున్నారు వైద్య నిపుణులు. అందుకే వర్షకాలంలో పెరుగు, మజ్జిగా మితంగా తీసుకోవాలంట. వర్షకాలంలో కార్బోనేటెడ్ డ్రింక్స్‌కు ఎంత దూరం ఉంటే అంత మంచిదంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఎందుకంటే ఎక్కువ చల్లగా ఉండే కార్బోనేటెడ్ డ్రిక్స్ వర్షకాలంలో ఎక్కువగా తాగడం వలన అనేక సమస్యలు వస్తాయంట. ముఖ్యంగా జీర్ణసంబంధ వ్యాధులతో సతమతం అవ్వాల్సి ఉంటుందంట. అందుకే వర్షాకాలంలో కార్బోనేటెడ్ డ్రింక్స్ తాగకూడదంట. వర్షాకాలంలో చాలా మంది టీ, కాఫీస్ ఎక్కువగా తాగుతుంటారు. కానీ శరీరానికి వెచ్చదనం ఇస్తుందని వీటిని ఎక్కువగా తాగడం వలన ఇది కడుపులో గ్యాస్ వంటి సమస్యలకు కారణం అవుతుందని అంటున్నారు ఆరోగ్య నిపుణులు.

## కాలేయనికి కొండంత అండ..



శరీరానికి శక్తి కేంద్రంగా జీవక్రియ ప్రక్రియల నుంచి రోగనిరోధక వ్యవస్థ మద్దతు, పోషక నిల్వ, వ్యర్థాల తొలగింపు వరకు, కాలేయం ఒక బహుళ విధుల అద్భుతం. అందువలన కాలేయ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం తప్పనిసరి అవుతుంది. వెల్లుల్లి – శక్తివంతమైన డీటాక్సిఫైయర్: ఘాటైన రుచికి ప్రసిద్ధి చెందిన వెల్లుల్లి, కాలేయ ఆరోగ్యానికి శక్తివంతమైన మిత్రుడు.

అల్లిసిన్, సెలీనియం, ఇతర ప్రయోజనకరమైన సమ్మేళనాలతో నిండిన వెల్లుల్లి, కాలేయాన్ని నిర్విషీకరణ చేయడంలో, పిత్త ఉత్పత్తిని ప్రేరేపించడంలో సహాయపడుతుంది. సలాడ్‌లకు పచ్చిగా జోడించినా లేదా వివిధ వంటలలో ఉడికించినా, మీ భోజనంలో వెల్లుల్లిని చేర్చుకోవడం వల్ల కాలేయ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి గణనీయంగా దోహదపడుతుంది.బీట్ రూట్ – వైబ్రెంట్ లివర్ సపోర్ట్: తీవ్రమైన రంగుతో కూడిన బీట్ రూట్ కాలేయ పనితీరును ఆప్టిమైజ్ చేయడంలో కీలక పాత్ర పోషించే బీటాలైన్లు, ఫైటోన్యూట్రియెంట్లతో సమృద్ధిగా ఉంటాయి. వాటి సహజ తీపిని పెంచడానికి కాల్చినా లేదా రిఫ్రెషింగ్ పానీయం కోసం రసం చేసినా, దుంపలు కాలేయ ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి మీ ఆహారంలో రుచికరమైన అదనంగా ఉంటాయి. గ్రీన్ టీ – యాంటీఆక్సిడెంట్ ఎలిక్సిర్: గ్రీన్ టీ కాటెచిన్లు, యాంటీఆక్సిడెంట్లకు ప్రసిద్ధి చెందింది. ఇది శక్తివంతమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ ప్రభావాన్ని కలిగి ఉంటుంది. ఈ లక్షణాలు కాలేయ కొవ్వును తగ్గించడంలో, కాలేయ నష్టంతో సంబంధం ఉన్న ఎంజైమ్‌లను తగ్గించడంలో సహాయపడతాయి. దాని కాలేయ–రక్షణ ప్రయోజనాలను ఉపయోగించుకోవడానికి రోజువారీ గ్రీన్ టీ అలవాటును పెంపొందించుకోండి. క్రూసిఫెరస్ కూరగాయలు – డిటాక్స్ డైనమో: బ్రోకలీ, బ్రస్సెల్స్ మొలకలు, క్యాబేజీ, కాలీఫ్లవర్, కాలే క్రూసిఫెరస్ కూరగాయల కుటుంబానికి చెందినవి. ఇవి గ్లూకోసినోలేట్‌లను కలిగి ఉన్నాయి. ఈ సమ్మేళనాలు కాలేయం సహజ నిర్విషీకరణ ఎంజైమ్‌లకు మద్దతు ఇస్తాయి. పచ్చిగా, కాల్చిన లేదా వేయించిన వాటిని తిన్నా, క్రూసిఫెరస్ కూరగాయలను కలుపుకోవడం వల్ల మీ కాలేయం యొక్క శ్రేయస్సు పెరుగుతుంది.


అవకాడోలు – ఆరోగ్యకరమైన కొవ్వులు మరియు గ్లూటాథియోన్: ఆరోగ్యకరమైన కొవ్వులు, గ్లూటాథియోన్ సమృద్ధిగా ఉండే అవకాడోలు, కాలేయానికి ఫ్రీ రాడికల్ నష్టం జరగకుండా రక్షణ కవచంగా పనిచేస్తాయి. శాండ్‌విచ్‌లపై ముక్కలుగా కోసినా లేదా గ్వాకామోల్ డిప్‌గా మార్చినా, అవకాడోలు మీ కాలేయాన్ని జాగ్రత్తగా చూసుకోవడానికి రుచికరమైన పోషకమైన మార్గాన్ని అందిస్తాయి.

# సినిమా



## ‘కరుప్పు’ అంటూ వస్తున్న సూర్య.. టైటిల్ ఫస్ట్ లుక్ రిలీజ్

తమిళంతో పాటు తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన నటులలో కథానాయకుడు సూర్య ఒకరు. ఆయన నటించిన ప్రతి సినిమా ఇక్కడ కూడా విడుదలవుతుంది. అంతేకాదు, వైవిధ్యానికి పెద్ద పీట వేస్తూ ఆసక్తికర చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వస్తారు. ఇప్పటికే తెలుగు దర్శకుడు వెంకి అట్లూరితో సినిమా చేస్తున్న సూర్య తమిళ కమెడియన్ ఆర్జే బాలాజీ దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్నాడు. సూర్య 45గా రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి తాజాగా ఫస్ట్‌లుక్‌తో పాటు టైటిల్‌ను ప్రకటించింది చిత్రయూనిట్. ఈ సినిమాకు కరుప్పు (నలుపు) అనే టైటిల్ పెట్టినట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై రూపొందుతున్న ఈ మూవీకి సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తున్నాడు.



## ‘పెద్ది’లో రామ్ బుజ్జిగా దివ్యేందు..


గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హైలీ యాంటిసిపేటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ ‘పెద్ది’. నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిలిం మేకర్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో విజనరీ వెంకట సతీష్ కిలారు తన ప్రతిష్టాత్మక బ్యానర్ వృద్ధి సినిమాస్ బ్యానర్ పై భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో ‘మీర్జాపూర్’ వెబ్‌సిరీస్ ఫేమ్, బాలీవుడ్ స్టార్ యాక్టర్ దివ్యేందు శర్మ కీలక పాత్ర చేస్తున్నారు. గురువారం మేకర్స్ ఆయనకి బర్త్ డే విషెస్ చెబుతూ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ చిత్రంలో రామ్ బుజ్జి అనే ఆసక్తికరమైన క్యారెక్టర్‌లో ఆయన కనిపించబోతున్నారు. క్రికెట్ బంతిని ఎగరేస్తూ ఇంటెన్స్ లుక్‌లో కనిపించిన దివ్యేందు పోస్టర్ అదిరిపోయింది. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో నిర్మించిన మాసీవ్ సెట్లో హై-ఆక్టేన్, హై బడ్జెట్‌తో ఓ భారీ ట్రైన్ యాక్షన్ ఎపిసోడ్ షూట్ చేస్తున్నారు. ఈ మైండ్- బ్లోయింగ్ యాక్షన్ సీక్వెన్స్ సినిమాలో మేజర్ హైలైట్‌గా వుండబోతోంది. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శివరాజ్ కుమార్, జగపతి బాబు ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రం 2026 మార్చి 27న రామ్ చరణ్ పుట్టినరోజున ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.






## ఓటీటీకి పూరి జగన్నాథ్ తమ్ముడి సినిమా..

దర్శకుడు పూరి జగన్నాథ్ సోదరుడు శ్రీరామ్ శంకర్ హీరోగా నటించిన చిత్రం ఒక పథకం ప్రకారం. ఈ ఏడాదిలో ఫిబ్రవరిలో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమా అంతగా ఆకట్టుకోలేకపోయింది. ఈ సినిమాకు మలయాళ డైరెక్టర్ వినోద్ కుమార్ విజయన్ దర్శకత్వం వహించారు. క్రైమ్ థ్రిల్లర్ జోనర్లో వచ్చిన ఈ సినిమాలో శృతి సోది, ఆషిమా నర్వాల్, సముద్రఖని కీలక పాత్రలు పోషించారు. తాజాగా ఈ సినిమా ఓటీటీకి వచ్చేసింది. రిలీజైన ఐదు నెలల తర్వాత ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ రోజు నుంచే సన్ నెక్ట్స్‌లో అందుబాటులోకి వచ్చింది. ఈ సినిమా క్లైమాక్స్ యాక్షన్ సీన్ కోసం 25 డాగ్స్‌తో ఫైట్ సీన్ తెరకెక్కించారు. కాగా.. హీరో సాయిరాం శంకర్ 143, బంపర్ ఆఫర్ లాంటి సినిమాలతో టాలీవుడ్‌లో గుర్తింపు తెచ్చుకున్నారు. చాలా గ్యాప్ ఇచ్చిన ఈ ఏడాది ఒక పథకం ప్రకారం అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. ఈ కథ మొత్తం 2014 విశాఖపట్నంలో జరుగుతూ ఉంటుంది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ సిద్ధార్థ నీలకంఠ (సాయిరాం శంకర్) భార్య సీత (ఆషిమా నర్వాల్) షాపింగ్ కి వెళ్లగా అక్కడ భార్య మిస్ అవుతుంది. ఆమె ఏమైందో తెలియక ఇబ్బంది పడుతున్న సిద్ధార్థ డ్రగ్స్‌కు బానిస అవుతాడు. అయితే సిద్ధార్థతో కలిసి డ్రగ్స్ తీసుకునే దివ్య(భాను శ్రీ) అనూహ్యంగా దారుణమైన స్థితిలో హత్యకు గురవుతుంది. ఈ కేసు విచారణలో ఏసిపి రఘురాం(సముద్రఖని), సిద్ధార్థ ఈ మర్డర్ చేశాడని భావించి అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెడితే డ్రగ్స్ కేసు కారణంగా సస్పెండ్ కావడంతో ఆ స్థానంలో ప్రాసిక్యూటర్‌గా రావాలని ప్రయత్నించే చినబాబు (కళాభవన్ మణి) కూడా సిద్ధార్థని ఇరికించే ప్రయత్నం చేస్తాడు. అయితే తాను స్వతహాగా లాయర్ కావడంతో తాను హత్య చేయలేదని నిరూపించుకునే ప్రయత్నం చేస్తాడు సిద్ధార్థ్. తర్వాత ఇదే క్రమంలో అనేక హత్యలు జరుగుతున్నాయని తెలుసుకుని అసలు ఈ హత్యలకు కారణం ఎవరు అని తెలుసుకునే ప్రయత్నం చేస్తాడు.



## బికినీలో రమ్య పసుపులేటి అందాల జాతర..



### సిటీలో ‘అనంత పద్మనాభ స్వామి’ సెట్..

## పాట కోసమే పది కోట్లు!

‘పెదకాపు’ చిత్రం ఫేమ్ విరాట్ కర్ణ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం ‘నాగబంధం’. ‘ది సీక్రెట్ ట్రెజర్’ అన్నది ట్యాగ్‌లైన్. నిర్మాత అభిషేక్ నామా ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు. నభా నటేశ్, ఐశ్వర్యా మీనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. లక్ష్మీ ఐరా, దేవాన్ష్ నామా సమర్పణలో ఎన్ఐకే స్టూడియోస్, అభిషేక్ పిక్చర్స్‌పై కిశోర్ అన్నపురెడ్డి నిర్మిస్తున్నారు. ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది. ఈ సినిమా కోసం ప్రొడక్షన్ డిజైనర్ అశోక్ కుమార్ ప్రత్యేకంగా తీర్చిదిద్దిన కేరళ అనంత పద్మనాభ స్వామి టెంపుల్ సెట్‌లో పాట చిత్రీకరణ జరుగుతోంది. “ఈ పాటలో విరాట్ కర్ణతో పాటు 5000 మంది నృత్య కళాకారులు పాల్గొంటున్నారు. బాలీవుడ్ కొరియోగ్రాఫర్ గణేశ్ ఆచార్య పర్యవేక్షణలో ఈ పాటను చిత్రీకరిస్తున్నాం. ఈ ఒక్క ఎపిసోడ్‌కే రూ. 10 కోట్లు బడ్జెట్ కేటాయించాం. ఈ అద్భుతమైన సీక్వెన్స్ ఎప్పటికీ గుర్తుండిపోయేలా ఉంటుంది” అని చిత్రయూనిట్ పేర్కొంది. జగపతిబాబు, జయప్రకాశ్, మురళీ శర్మ, బీఎస్ అవినాష్ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: సౌందర్ రాజన్ ఎస్, సంగీతం: అభే.

# ఆటవిక పాలన నుంచి అభివృద్ధికి బాటలు వేశాం




**పాట్నా:** బీహార్‌ను ఆటవిక రాజ్యంలోని నెట్టిన ఘనత కాంగ్రెస్, ఆర్జేడీలదేనని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విమర్శలు గుప్పించారు. ప్రజలే ఆటవిక పాలనకు చరమగీతం పాడారని, ఇప్పుడు ఎన్డీయే హయాంలో బీహార్ బలమైన అభివృద్ధి దిశగా పయనిస్తోందని అన్నారు. బీహార్‌లోని సివాన్‌లో శుక్రవారంనాడు జరిగిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ, రాష్ట్రం దశాబ్దాలుగా పేదరికంలో మగ్గడానికి, కార్మికుల వలసలకు కాంగ్రెస్, ఆర్జేడీలే కారణమని అన్నారు. ఎన్డీయే హయాంలో సాధించిన కీలక విజయాలను ప్రధాని ప్రస్తావిస్తూ, 55,000 కిలోమీటర్ల మేర గ్రామీణ ప్రాంతాలకు రోడ్లు వేశామని, 1.5 కోట్ల ఇళ్లకు విద్యుత్ ఇచ్చామని, 26 కోట్ల మందికి పైపుల ద్వారా తాగునీటిని అందించామని చెప్పారు. బీహార్‌ను ఆటవిక రాజ్యంగా మార్చిన వారు తమ తప్పిదాలను పునరావృతం చేయాలనుకుంటున్నారని, మీ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రధాని హెచ్చరించారు.

**పేదలకు మరిన్ని ఇళ్లు**

పేదలకు మరో మూడు కోట్ల ఇళ్లు నిర్మించి ఇస్తామని ప్రధాని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ప్రజలే తన కుటుంబ సభ్యులనీ, కుటుంబంలోని ఏ ఒక్కరూ కడగండ్లపాలు కాకుండా చూస్తామని, వారి కోసం రేయింబవళ్లూ శ్రమిస్తామని, తమ కల నిజమయ్యేంత వరకూ విశ్రాంతి తీసుకునేది లేదని చెప్పారు. బీహార్ స్వాతంత్ర్య సమరయోధుల గడ్డ అని ప్రశంసించారు. భారతదేశం గ్లోబల్ పవర్‌గా ఎదగడంలో బీహార్ కీలక భూమిక వహిస్తోందని చెప్పారు. భారతదేశం శీఘ్రగతిన పురోగమిస్తుండటంపై ప్రపంచ దేశాలు ఎంతో ఆసక్తిగా చూస్తున్నాయని, త్వరలోనే ప్రపంచంలోని మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలువనుందని వారు బలంగా నమ్ముతున్నారని చెప్పారు. సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్ అని మా ప్రభుత్వం చెబుతుంటే.. ఆర్జేడీ, కాంగ్రెస్‌లు మాత్రం 'పరివార్ కా సాత్' అంటూ వారి కుటుంబ శ్రేయస్సుకే ప్రాధాన్యం ఇస్తున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. దేశంలో పేదరికానికి కాంగ్రెస్ 'లైసెన్స్ రాజ్' కారణమన్నారు. నేతల కుటుంబీకులు ధనవంతులు కాగా.. సామాన్యులు మాత్రం పేదలుగానే మిగిలిపోయారన్నారు. రానున్న రోజుల్లో మూడు కోట్ల ఇళ్లు నిర్మిస్తామన్నారు. ప్రజాసేవ చేయకుంటే తాను ప్రశాంతంగా నిద్రపోలేనని.. రాత్రి-పగలు ప్రజల కోసమే పని చేస్తానని వ్యాఖ్యానించారు.

ఈ సందర్భంగా పలు హౌసింగ్, వాటర్, రైల్, పవర్, మ్యాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లోని పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన-అర్బన్ (పీఎంఏవై-యూ) కింద 6,600 మంది లబ్ధిదారులకు తాళం చెవులు అందజేశారు. పీఎంఏవై-యూ లబ్ధిదారులకు తొలి విడత ఇన్‌స్టాల్‌మెంట్‌గా రూ.536 కోట్లు విడుదల చేశారు. మర్హౌరా ప్లాంట్‌లో తయారైన లోకోమోటివ్‌ను జెండా ఊపి ప్రారంభించారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# యోగీ సర్కార్ లిస్ట్ మామూలుగా లేదే



**లక్నో :** 2017లో బీజేపీ ఉత్తరప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చింది. యోగి ఆదిత్యనాథ్ ముఖ్యమంత్రి అయ్యారు. అప్పటి నుంచి ఉత్తరప్రదేశ్ అంతటా పోలీసు ఎన్‌కౌంటర్లలో గణనీయమైన పెరుగుదల ఉందని ఇటీవలి డేటా వెల్లడిస్తోంది. ఈ ఆపరేషన్లలో అనేక మంది నేరస్థులు హతమయ్యారు. అలాగే వేల సంఖ్యలో పలువురు గాయపడ్డారు. అయితే తాజాగా మొట్ట మొదటిసారి ఉత్తరప్రదేశ్ పోలీసులు గత ఎనిమిది సంవత్సరాలుగా రాష్ట్ర నేర నిరోధక కార్యకలాపాలపై సమగ్ర డేటాను విడుదల చేశారు. యాక్టింగ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి) రాజీవ్ కృష్ణ విడుదల చేసిన డేటా ప్రకారం.. 2017 నుంచి 2024 మధ్య పోలీసు ఎన్‌కౌంటర్లలో మొత్తం 234 మంది కరడుగట్టిన నేరస్థులు హతమయ్యారు. అదనంగా ఈ ఘర్షణల్లో 9,202 మంది నేరస్థులు గాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం నేరాలకు వ్యతిరేకంగా కఠినమైన జీరో-టాలరెన్స్ విధానాన్ని అమలు చేసింది. గత ఎనిమిది సంవత్సరాలలో ఉత్తరప్రదేశ్ అంతటా 14,741 ఎన్‌కౌంటర్ సంఘటనలు జరిగాయి. ఈ ఆపరేషన్లలో 30,293 మంది నేరస్థులు అరెస్టు అయ్యారు. అయితే ఎన్‌కౌంటర్ ఆపరేషన్స్ సమయంలో పోలీసులు కూడా మరణించారు. విధి నిర్వహణలో నేరస్థులతో పోరాడుతున్నప్పుడు 18 మంది పోలీసు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. అలాగే 1,700 మంది పోలీసులు గాయపడ్డారు. డేటా ప్రకారం.. రాష్ట్రవ్యాప్తంగా చూసుకుంటే మీరట్ జోన్‌లో అత్యధికంగా ఎన్‌కౌంటర్‌లు జరిగాయి. మొత్తం 4,183 ఆపరేషన్లలో 7,871 మంది నేరస్థులు అరెస్టు అయ్యారు. 2,839 మంది గాయపడ్డారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో 77 మంది భయంకరమైన నేరస్థులు మరణించారు. అలాగే ఇద్దరు పోలీసులు వీరమరణం పొందగా, 452 మంది గాయపడ్డారు. వారణాసిలో 1,041 ఎన్‌కౌంటర్‌లలో 2,009 మంది నేరస్థులను అరెస్టు చేశారు. 605 మంది గాయపడ్డారు, 26 మంది మరణించారు. 96 మంది పోలీసు అధికారులు గాయపడ్డారు. అలాగే ఆగ్రా జోన్‌లో 2,288 ఎన్‌కౌంటర్ సంఘటనలు జరిగాయి. దీని ఫలితంగా 5,496 మంది నేరస్థులు అరెస్టు అయ్యారు, 715 మంది గాయపడ్డారు. 19 మంది మరణించారు. ఎన్‌కౌంటర్ సమయంలో 56 మంది పోలీసులు కూడా గాయపడ్డారు.

# మేం నీళ్లెందుకు ఇవ్వాలి?
# కెనాల్ ప్లాన్‌ను వ్యతిరేకించిన ఒమర్ అబ్దుల్లా



**శ్రీనగర్:** జమ్మూకశ్మీర్ జలాలను ఉత్తరాది రాష్ట్రాలకు అనుసంధానించే కెనాల్ ప్లాన్‌ను ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా వ్యతిరేకించారు. మొదట తమ జలాలను తాము వాడుకోవాలని, జమ్మూలో కరవు తరహా పరిస్థితి ఉందని, తామెందుకు పంజాబ్‌కు జలాలు పంపాలని ఆయన ప్రశ్నించారు. సింధు జాలాల వ్యవస్థ నుంచి జమ్మూకశ్మీర్ షేర్‌లోని మిగులు జలాలను పొరుగు రాష్ట్రాలైన పంజాబ్, హర్యానా, రాజస్థాన్‌కు మళ్లించేందుకు 113 కిలోమీటర్ల కెనాల్ ప్రాజెక్టుకు ప్లాన్ జరుగుతోంది. దీనిపై ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ, సింధు జలాల ఒప్పందం కింద పంజాబ్ ఇప్పటికే జలాలు పొందుతోందని చెప్పారు. 'మాకు అవసరమైతే వాళ్లు నీళ్లిస్తారా?' అని ప్రశ్నించారు. పఠాన్‌కోటలో షాపుర్‌కండి ఆనకట్ట నిర్మాణానికి సంబంధించి 45 ఏళ్లుగా పంజాబ్, జమ్మూకశ్మీర్ ప్రభుత్వాల మధ్య వివాదం కొనసాగుతోంది. 1979లో రెండు రాష్ట్రాల మధ్య ఒప్పందం జరిగినా కేంద్రం మధ్యవర్తిత్వంలో 2018లోనే ఇది కార్యరూపం దాల్చింది. పాత వివాదాన్ని ఒమర్ అబ్దుల్లా ప్రస్తావిస్తూ, సింధు జలాల ఒప్పందం కింద ఇప్పటికే పంజాబ్‌కు నీళ్లందుతున్నాయని, మాకు అవసరమైనప్పుడు వాళ్లు నీళ్లిస్తారా అని ప్రశ్నించారు. తమను చాలా ఏళ్లుగా కంటతడిపెట్టేలా వాళ్లు (పంజాబ్) చేశారని, ఇప్పుడు ముందుగా మేము జలాలు వాడుకుని, ఇతరుల గురించి ఆలోచిస్తామని చెప్పారు. కాగా, సింధు జలాల ఒప్పందం కింద పాకిస్థాన్‌కు ఉద్దేశించిన జలాలను పంజాబ్, రాజస్థాన్, హర్యానాకు మళ్లించాలని కేంద్రం నిర్ణయించినట్టు పలు మీడియాలో ఇటీవల కథనాలు వచ్చాయి. ఈ నిర్ణయాన్ని యుద్ధప్రాతిపదికన అమలు చేసేందుకు మౌలిక సదుపాయాల అభివృద్ధిపై జలశక్తి మంత్రి ఇప్పటికే దృష్టి సారించారని చెబుతున్నారు. పాకిస్థాన్‌కు వెళ్లే చుక్కనీరు కూడా వృథా కారాదని మంత్రిత్వ శాఖ పట్టుదలగా ఉందని చెబుతున్నారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాక్‌పై కఠిన చర్యల్లో భాగంగా సింధు జలాల ఒప్పందాన్ని భారత్ రద్దు చేసింది.

## 'మరో లిబియా' కావద్దనే..!
# ట్రంప్ వెనకడుగుకు కారణం ఇదేనా?



**ఇంటర్నెట్ డెస్క్:** ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంలో అగ్రరాజ్యం జోక్యం చేసుకోవడంపై చర్చ జరుగుతున్న వేళ.. రెండు వారాల్లోపు అధ్యక్షుడు దీనిపై నిర్ణయం తీసుకుంటారని వైట్‌హౌస్ నుంచి కీలక ప్రకటన వచ్చిన సంగతి తెలిసిందే. అయితే, ఇరాన్‌పై సైనిక చర్య చేపట్టే విషయంలో డొనాల్డ్ ట్రంప్ (%ణశీఅఖశ్రీ్స ్ర్తీబవఎజూ%) ఆచితూచి వ్యవహరిస్తున్నట్లు సమాచారం. ఒకవేళ తాము రంగంలోకి దిగితే పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని.. ఇరాన్ కూడా మరో లిబియా మాదిరిగా మారవచ్చనే ఆందోళన ట్రంప్ వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. ఆఫ్రికా దేశమైన లిబియాలో పాలన మార్పునకు మద్దతిచ్చిన అమెరికా గతంలో సైనిక చర్య చేపట్టింది. దీంతో 2011లో గడాఫీ ప్రభుత్వం అంతమైంది. కానీ, అప్పటి నుంచి లిబియా అంతర్యుద్ధంలో కొట్టుమిట్టాడుతోంది. ఈ క్రమంలో ఒకవేళ ఇరాన్ యుద్ధంలోనూ జోక్యం చేసుకొని సుప్రీం లీడర్ ఖమేనీని తప్పిస్తే పరిస్థితులు తీవ్ర గందరగోళంగా మారుతాయని ట్రంప్ ఆలోచిస్తున్నట్లు అంతర్జాతీయ వార్తా కథనాలు పేర్కొన్నాయి. ఇరాన్ మరో లిబియాగా మారొద్దని అధ్యక్షుడు కోరుకుంటున్నారని, అలా జరిగితే దీర్ఘకాలం అనిశ్చితికి దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు అధ్యక్షుడి సన్నిహిత వర్గాలు చెప్పినట్లు తెలిపాయి. ఇజ్రాయెల్ ఇటీవల దాడులు మొదలుపెట్టకముందే ఇరాన్ పరిస్థితిపై ట్రంప్ చాలా ఆందోళన వ్యక్తం చేశారని సమాచారం. అంతేకాదు.. అఫ్గానిస్థాన్, ఇరాక్‌ల ప్రస్తావన తెచ్చిన ఆయన.. అమెరికా సైనిక చర్యతో ఈ రెండు దేశాలు దీర్ఘకాలంగా అస్థిరత్వాన్ని ఎదుర్కొంటున్నట్లు చెప్పినట్లు తెలిసింది. ఒకవేళ ఇరాన్‌పై దాడులు చేసినా.. అణుకేంద్రాలపై గగనతల దాడులు పరిమిత స్థాయిలోనే ఉండవచ్చని ట్రంప్ సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. ఒకవేళ అమెరికా దాడుల్లో ఇరాన్ ప్రభుత్వం కూలిపోతే ట్రంప్ యంత్రాంగాన్ని నిందించవద్దని వైట్‌హౌస్ వర్గాలు భావిస్తున్నట్లు సమాచారం. ఖమేనీ పాలనను అంతం చేయడం తమ ఉద్దేశం కాదని, కేవలం అణు స్థావరాలే తమ లక్ష్యమని చెప్పినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే స్పందించిన వైట్‌హౌస్.. శాంతి చర్చల కోసం ద్వారాలు తెరిచే ఉన్నాయని, ఇందు కోసం రెండు వారాల గడువు ఇస్తున్నట్లు ప్రకటన చేసింది. నిర్ణయం తీసుకునే ముందు ట్రంప్ అనేక కోణాల్లో ఆలోచిస్తున్నారని, ప్రపంచ నేతల మాటలతోపాటు అమెరికా ప్రజలు, సలహాదారుల సూచనలను ఆయన పరిగణనలోకి తీసుకుంటున్నారని తెలిపింది.

## ఆంగ్లం సిగ్గుచేటు కాదు..
## విద్యార్థుల అభివృద్ధికి ఊతం



**ఇంటర్నెట్ డెస్క్:** విదేశీ భాషలకు సంబంధించి కేంద్రమంత్రి అమిత్ షా ఇటీవల కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంగ్లిషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయని, అలాంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవన్నారు. దీనిపై తాజాగా కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ స్పందించారు. ఆంగ్ల భాష నేర్చుకోవడం సిగ్గుచేటు కాదని.. విద్యార్థుల సాధికారతకు అది చిహ్నమన్నారు. ప్రపంచంతో పోటీ పడే ప్రతి విద్యార్థికి ఆంగ్ల భాష అవసరం ఎంతో ఉందని.. మాతృ భాషతో పాటు ఆంగ్లం తప్పకుండా నేర్పాలని సూచించారు. ఆ భాష విద్యార్థులకు ఆత్మవిశ్వాసాన్ని, ఉపాధిని కల్పిస్తుందని తెలిపారు. భాజపా, ఆర్ఎస్ఎస్‌లకు పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకుని.. సమానత్వాన్ని సాధించడం ఇష్టం లేదని రాహుల్ గాంధీ విమర్శించారు. అందుకే వారిని విద్యకు దూరం చేయాలనుకుంటున్నారని మండిపడ్డారు. ప్రతి ఒక్కరికి మాతృభాష ఎంత ముఖ్యమో.. ఆంగ్ల భాష కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు. భారతదేశంలోని ప్రతి భాషకు ఆత్మ, సంస్కృతి, జ్ఞానం ఉన్నాయని.. వాటిని మనం గౌరవించాలన్నారు. అదే సమయంలో ప్రపంచంతో పోటీ పడడానికి వీలుగా ఆంగ్ల విద్యను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

**అంధ విద్యార్థుల గీతాలాపన.. కంటతడి పెట్టిన రాష్ట్రపతి**

ఇటీవల ఓ కార్యక్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. ఈ దేశంలో ఇంగ్లిషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయని అన్నారు. మన దేశాన్ని, మన సంస్కృతిని, మన మతాన్ని అర్థం చేసుకునేందుకు ఏ పరాయి భాష సరిపోదని పేర్కొన్నారు. విదేశీ భాషలతో సంపూర్ణ భారతీయ భావనను ఊహించుకోలేమన్నారు. అయితే, ఇది ఎంత కష్టమో తనకు తెలుసని, అయినప్పటికీ ఇందులో భారత సమాజం విజయం సాధిస్తుందన్న విశ్వాసం ఉందన్నారు.

## ఎయిర్‌స్పేస్ తెరిచిన ఇరాన్




**న్యూఢిల్లీ:** ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం ఉద్ధృతమవుతున్న నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇండియాకు ప్రత్యేక వెసులుబాటు కల్పిస్తూ ఇరాన్‌లో చిక్కుకుపోయిన భారతీయ విద్యార్థులు తిరిగి స్వదేశానికి వెళ్లేందుకు వీలుగా ఇప్పటికే మూసివేసిన ఎయిర్‌స్పేస్‌ను తెరిచింది. దీంతో ఇరాన్ నగరాల్లో చిక్కుకుపోయిన సుమారు 1,000 మంది భారతీయ విద్యార్థులను 'ఆపరేషన్ సింధు' కింద ప్రత్యేక విమానాల్లో న్యూఢిల్లీకి తీసుకువస్తున్నారు. రాబోయే రెండ్రోజుల్లో వీరంతా ఢిల్లీకి చేరుకుంటారు.

**తొలివిమానం**

కాగా, ఇరాన్‌లో ఉంటున్న భారతీయ విద్యార్థులతో వస్తున్న తొలివిమానం శుక్రవారం రాత్రి 11 గంటలకు న్యూఢిల్లీ చేరే అవకాశం ఉంది. రెండో విమానం శనివారం ఉదయం, మూడో విమానం అదేరోజు సాయంత్రం ఇండియాకు చేరుకుంటాయి. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య క్షిపణి, డ్రోన్ దాడులు కొనసాగుతుండటంతో దాదాపు అన్ని అంతర్జాతీయ విమానాలకు ఎయిర్‌స్పేస్‌ను ఇరాన్ మూసివేసింది. అయితే ఇండియా కోసం ప్రత్యేకమైన క్యారిడార్ ఏర్పాటు చేసి అక్కడి నుంచి తరలించేందుకు ఇరాన్ ప్రభుత్వం అంగీకరించింది. ఇరాన్‌లో 4,000 మందికి పైగా భారతీయులు నివసిస్తుండగా, వీరిలో సగం మంది విద్యార్థులు ఉన్నారు. 'ఆపరేషన్ సింధు' కింద భారత ప్రభుత్వం 110 మంది భారతీయ విద్యార్థులను ఇప్పటికే న్యూఢిల్లీకి తీసుకువచ్చింది. వీరంతా ఇరాన్ నుంచి అర్మేనియా చేరుకోవడంతో అక్కడి నుంచి వారిని ప్రత్యేక విమానంలో ఢిల్లీ తీసుకువచ్చారు.

## ఇజ్రాయెల్‌తో యుద్ధం..
## ఇరాన్‌కు చైనా రహస్య సాయం..?



ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం ఎనిమిదో రోజుకు చేరింది. ఇరు దేశాలు పరస్పరం క్షిపణుల వర్షం కురిపిస్తున్నాయి. శుక్రవారం ఉదయం ఇరాన్‌లోని అణు స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు కొనసాగించింది. ప్రతిగా క్లస్టర్ బాంబులతో కూడిన క్షిపణులను ఇజ్రాయెల్‌పైకి టెహ్రాన్ ఎక్కుపెట్టింది. రెండు దేశాల మధ్య యుద్ధంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. ఇక ఈ యుద్ధంలో ప్రపంచ దేశాలు ఇజ్రాయెల్‌కు మద్దతు పలుకుతున్న విషయం తెలిసిందే. దీంతో ఇరాన్ ఒంటరైంది. ఈ క్రమంలో ఇరాన్‌కు చైనా సాయం చేస్తున్నట్లు తెలిసింది. ఇజ్రాయెల్‌తో యుద్ధంలో ఇరాన్‌కు చైనా రహస్యంగా ఆయుధాలు పంపుతున్నట్లు సమాచారం. ఈ మేరకు అంతర్జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. మూడు మిస్టరీ కార్గో విమానాలను టెహ్రాన్‌కు పంపినట్లు తెలిసింది. ఈనెల 14 నుంచి మూడు బోయింగ్-747 విమానాలు చైనాలోని వివిధ ప్రాంతాల నుంచి టెహ్రాన్ వైపు వెళ్లినట్లు సదరు కథనాలు పేర్కొంటున్నాయి. పలు నివేదికల ప్రకారం.. ఇరాన్‌పై ఇజ్రాయెల్ ఆపరేషన్ రైజింగ్ లయన్ పేరిట గత శుక్రవారం దాడులు ప్రారంభించిన విషయం తెలిసిందే. ఆ మరుసటి రోజే అంటే శనివారం తొలి బోయింగ్ విమానం ఇరాన్‌వైపు వెళ్లింది. ఆ తర్వాత ఆదివారం రెండో విమానం, సోమవారం మూడో బోయింగ్ విమానం చైనా నుంచి బయల్దేరి వెళ్లాయి. ఈ రకమైన బోయింగ్ 747లను భారీ సైనిక పరికరాలను రవాణా చేయడానికి ఉపయోగిస్తారు. ఈ మూడు విమానాలూ కజికిస్థాన్, ఉజ్బెకిస్థాన్, తుర్కెనిస్థాన్ వైపు నుంచి ఇరాన్ సమీపంలోని వెళ్లాయి. ఆ తర్వాత అవి రాడార్ నుంచి కనిపించకుండా పోయాయి. మూడు విమానాల తుది గమ్యస్థానం లక్సెంబర్గ్‌గా ఉన్నప్పటికీ అవి అక్కడికి వెళ్లలేదు. దీంతో అవి ఇరాన్ వైపు వెళ్లి ఉంటాయన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇజ్రాయెల్‌తో యుద్ధంలో ఇరాన్‌కు చైనా రహస్యంగా కార్గో విమానాల్లో సైనిక పరికరాలు సాయంగా పంపుతోందన్న అనుమానాలు బలపడుతున్నాయి.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.